RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:243 హైదరాబాద్, బుధవారం, 2 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..
## మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి

%హైదరాబాద్: కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో సీఎం సమీక్షించారు. ఈ అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి సాయంత్రం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వేసిన వ్యాజ్యాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందినది లేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్నారు.

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ (%ఎజఖ%) వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హెచ్‌సీయూని సందర్శించేందుకు బయల్దేరిన



భాజపా నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. హెచ్‌సీయూ సందర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

హైకోర్టులో వట ఫౌండేషన్ పిల్..

కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలంటూ వట ఫౌండేషన్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. అత్యవసర విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోరారు. దీనిపై బుధవారం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయం..
## రాష్ట్ర ప్రజల విజయం: భట్టి విక్రమార్క

హైదరాబాద్: అబద్ధాల మీదే బతుకుతున్న కొన్ని రాజకీయ పార్టీలు కంచ గచ్చిబౌలి (%ఝఅఎష్ఘ స్ఘఎష్ట్రఅఎశీఙశ్రీఱ%) భూముల వ్యవహారంలో అడ్డగోలుగా వ్యవహరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తెచ్చుకోవాలని.. పదేళ్లు పాలించిన భారాస ఎలాంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఈ మేరకు సచివాలయంలో మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు.

"హెచ్‌సీయూ నుంచి భూములను లాక్కొని రాష్ట్ర ప్రభుత్వం అక్కడ ఏవో వెంచర్లు, ప్లాట్లు వేసి అమ్ముకునేందుకు ప్రయత్నిస్తోందని ప్రచారం చేస్తున్నారు. 13-1-2024 వరకు ఈ 400 ఎకరాలు హెచ్‌సీయూ పరిధిలోనే ఉందని వర్సిటీ భావిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వం ఉన్న సమయంలో ఈ 400 ఎకరాలను వర్సిటీ నుంచి తీసుకొని ఓ ప్రైవేటు సంస్థకు కేటాయించారు. ఆ 400 ఎకరాలకు బదలాయింపుగా వర్సిటీకి ఆనుకొని మరోవైపు ఉన్న 397 ఎకరాలు వర్సిటీకి కేటాయించారు. దానికి సంబంధించి ఆనాడు రెవెన్యూ అధికారులు, వర్సిటీ యాజమాన్యం కలిసి సంతకం చేసిన రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. రాష్ట్ర ప్రజలు, వర్సిటీ విద్యార్థులకు ఈ విషయాలు తెలియాల్సిన అవసరం ఉంది. ఈ రికార్డులకు సంబంధించిన పత్రాలను మీడియాకు అందిస్తాం. ఈ అంశంలో కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజలు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నాయి"

"బదలాయింపులో భూమి దక్కించుకున్న వర్సిటీ బాగుంది. మరి ఓ ఫ్రాడ్ సంస్థకు కేటాయించిన ఆ 400 ఎకరాలు పరిస్థితి ఏంటి? అదంతా ప్రజల ఆస్తి. ప్రజలకే దక్కాలని ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 21-11-2006లో వైఎస్ఆర్ నాయకత్వంలో ప్రైవేటు సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపును రద్దు చేసింది. మాకు ఇప్పటికే గత ప్రభుత్వం రాసి ఇచ్చింది.. ఇప్పుడు మీరు రద్దు చేస్తే ఎలా అని ఆ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. ఇది ప్రజల ఆస్తి.. ప్రజలకే ఉండాలనే నిర్ణయంతో ఆనాటి నుంచి పోరాడుతూ వస్తున్నాం. ఆ తర్వాత రాష్ట్ర విభజన జరిగింది. పదేళ్ల భారాస పాలనలో ఏనాడూ ఆ భూములను వెనక్కి తెచ్చుకోవాలని ప్రయత్నాలు చేయలేదు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.వేల కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికే చెందేలా పోరాటం చేయాలని కేబినెట్‌లో



నిర్ణయం తీసుకున్నాం. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. తెలంగాణ ప్రజల ఆస్తిని తిరిగి తెచ్చుకున్నాం. ఆ తర్వాతే టీజీఐఐసీ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఇది అభినందించాల్సిన విషయం"

"ఈ 400 ఎకరాలను కాపాడి.. అక్కడ కూడా ఉద్యోగ అవకాశాలు లభించేలా ఒక కార్యాచరణ రూపొందించి ముందుకెళున్నాం. హైటెక్ సిటీ, హైటెక్ సిటీ ఫేజ్-2, నాలెడ్జ్ సిటీ వంటి వాటి ద్వారానే ఉపాధి పెరిగింది. అదే విధంగా యువతకు భారీ ఉపాధి అవకాశాలు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. అప్పట్లో ఈ భూములను గాలికొదిలేశారు.. ఇప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారు. హైదరాబాద్ అభివృద్ధి జరగాలి. సంపద సృష్టించాలి. ఉపాధి పెరగాలి. మేం పట్టించుకోకపోతే ప్రభుత్వ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేది. 400 ఎకరాలు సాధించడం ఈ ప్రభుత్వ విజయం.. రాష్ట్ర ప్రజల విజయం" అని భట్టి పేర్కొన్నారు.

విద్యార్థుల ముసుగులో భారాస వ్యక్తుల అరాచకం: మంత్రి పొంగులేటి

హెచ్‌సీయూ భూఅంశంపై రాద్ధాంతం చేస్తోన్నవారికి హైరైజ్ బిల్డింగులకు అనుమతి ఇచ్చేటప్పుడు పర్యావరణం గుర్తుకురాలేదా? అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ భూముల్లోని జంతువులు, పక్షులకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. జంతువులు చనిపోయినట్లు సోషల్‌మీడియాలో చూపుతున్న చిత్రాలు పాతవని స్పష్టం చేశారు. "మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబు హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులే. అక్కడి బండరాళ్లు, చెరువులకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం. విద్యార్థుల ముసుగులో భారాస వ్యక్తులు అరాచకం చేస్తున్నారు" అని మంత్రి మండిపడ్డారు.

## బీజేపీ ఛీఫ్ విషయంలో..
## ఆచి తూచి అడుగులా...

హైదరాబాద్, ఏప్రిల్ 1

వడపోత కంప్లీట్ అయింది. ప్రకటన రావడమే ఆలస్యం అన్నంత ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో తెలంగాణ ...జేపీ చీఫ్ ఎంపిక సైలెంట్‌మోడ్‌లోకి వెళ్లిపోయింది. తెలంగాణ ...జేపీ అధ్యక్ష పదవి.. పొలిటికల్ పిక్చర్‌ను తలపిస్తోంది. ఆల్మోస్ట్ ...్ చీఫ్ సెలెక్షన్ కంప్లీట్ అయిందని.. ఏ క్షణమైనా కాషాయ ...సారధి ఎంపికపై ప్రకటన రావొచ్చని అందరు అనుకున్నారు. ... చివరి నిమిషంలో ట్విస్ట్ ఇచ్చేలా ఉందట బీజేపీ అధిష్టానం. ...ంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక విషయంలో ఆరునెలల పాటు ...లెంట్‌గా ఉండటమే బెటర్ ఆప్షన్‌గా భావిస్తుందట ...కమాండ్. తెలంగాణ బీజేపీ పెద్దల మౌనం వెనుక రీజన్ ...పోలేదు. తెలంగాణ బీజేపీలో పాత నేతలు, కొత్తగా వచ్చిన ...తలు, దూకుడుగా వ్యవహరించే లీడర్స్.. ఇలా రకరకాల ...క్వేషన్స్‌తో గ్రూపులు కట్టుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవి ఫలానా ...లిటీస్ ఉన్నవారికే ఇవ్వాలని ఓ వర్గం చెబుతుంటే.. క్వాలిటీస్ ...ు సీనియారిటీ ఇంపార్టెంట్ అన్నది మరోవర్గం వాదనట. ఇలా ...తలు ఎవరికి వారే తమ ప్రాధాన్యతల్ని కొత్త అధ్యక్ష పదవి మీద ...ద్దే ప్రయత్నం చేయడంతో అసలేం జరుగుతోందో అర్థంకాని ...మాలో పడిపోయిందట బీజేపీ హైకమాండ్. ఇప్పుడున్న ...స్థితుల్లో ఒకరికి బీజేపీ అధ్యక్షుడి బాధ్యతల్ని అప్పగిస్తే.. మిగతా ...గ్గాలు అలకబూనడంతో పాటు అసంతృప్తి జ్వాలలు రగిల్చే ...కాశం ఉందని ఢిల్లీ పెద్దలు అనుమానిస్తున్నారట. నిజానికి ...ంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామకంపై హైకమాండ్ ఆరు నెలలుగా కసరత్తు చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, ధర్మపురి అరవింద్, రామచందర్ రావు లాంటి నేతల పేర్లను పరిశీలించారు. ఎవరికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే బీజేపీకి మైలేజ్ వస్తుందోనని బీజేపీ హైకమాండ్ అభిప్రాయసేకరణ కూడా చేసింది. ఈ క్రమంలో పార్టీలో ఎక్కడా ఏకాభిప్రాయం లేదనే విషయం అధిష్టానికి స్పష్టంగా అర్థమైంది. కొత్తగా వచ్చినవారికి చీఫ్ బాధ్యతలు ఇవ్వకూడదని పాతవర్గం ఇప్పటికే అల్టిమేటం జారిచేసిందని సమాచారం. మరోవైపు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నావారు సైతం హైకమాండ్ ముందు రకరకాల కండీషన్స్ పెట్టారని తెలుస్తోంది. గతంలో బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ పేరును ముందుగా పరిశీలించారట కమలం పెద్దలు. ఐతే తనకు తెలంగాణ పగ్గాలు అప్పగిస్తే కేంద్ర మంత్రిపదవిని తొలగించవద్దని బండి సంజయ్ కండీషన్ పెట్టారని కమలం ఆఫీస్‌లో టాక్ వినిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒకరికి రెండు పదవులు ఇస్తే ఎలా అనే ఆలోచనలో పడిందట బీజేపీ హైకమాండ్.

ఇక మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పేరును సైతం పరిశీలించారు అధిష్టానం పెద్దలు. ఐతే తనను 2028 చివర్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు అధ్యక్షుడిగా కొనసాగించాలని ముందే చెప్పేశారట ఈటల. అందుకే ఈటల విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. ఇదే సమయంలో మరికొందరి పేర్లను తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పరిశీలించినా మెజార్టీవర్గాల నుంచి ఏకాభిప్రాయం రాకపోవడంతో వెనక్కి తగ్గిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా తెలంగాణ బీజేపీ చీఫ్ ఎంపిక హైకమాండ్‌కు కత్తిమీద సాములా మారిందట. కాస్త టైమ్ తీసుకొని రథసారథిని ఎంపిక చేయడమే బెటర్ ఆప్షన్ అనుకుంటుందట బీజేపీ అధిష్టానం. మరికొన్నాళ్లు అధ్యక్షుడి ఎంపికను వాయిదా వేసి, ప్రస్తుతం బీజేపీ చీఫ్‌గా ఉన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డినే కొనసాగిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగనున్నాయి. గ్రేటర్ ఎన్నికలకు ముందు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని నియమించాలనే డెసిషన్‌కు వచ్చినట్లు సమాచారం. ఐతే అప్పటిలోగా తెలంగాణ బీజేపీలో ఉన్న గ్రూపులు, వర్గాలను ఏకతాటిపైకి తీసుకురావాలనేది బీజేపీ పెద్దల ఆలోచనగా తెలుస్తోంది.



## విద్యార్థుల ఆందోళన.. హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. మరోవైపు యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పీఎస్‌లకు తరలించారు.

## హెచ్‌సీయూ భూమి.. ఒక్క అడుగు కూడా ప్రభుత్వం తీసుకోదు: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు.



"వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా వేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తే.. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం"

"గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దు" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల వ్యవహారం..
## వారిపై టీపీసీసీ చీఫ్ ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 1: హెచ్‌సీయూ భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. హెచ్‌సీయూ భూముల వేలంపై వర్సిటీ విద్యార్థులతో పాటు ఇతర పార్టీల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే హెచ్‌సీయూ భూములు తమవే అని ప్రభుత్వం చెబుతోంది. తాజాగా ఈ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్ , కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు.

భారత శక్తి
VOICE OF INDIAN

## ప్రజాస్వామ్యం వద్దు... రాచరికమే ముద్దు

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్‌లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖఠ్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్‌లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రో ల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి.పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

# రాధకు అచ్చిరాని రాజకీయాలు



విజయవాడ, ఏప్రిల్ 1,

వంగవీటి రంగా హత్య తర్వాత ఆ కుటుంబంలో ఎవరికీ రాజకీయాలు పెద్దగా కలసి వచ్చినట్లు కన్పించడం లేదు. ఒకసారి రంగా సతీమణి రత్నకుమారి, మరొకసారి కుమారుడు వంగవీటి రాధా ఎమ్మెల్యేగా గెలవడం తప్పించి తర్వాత గెలుపు పిలుపు వినిపించలేదు. ఎన్ని పార్టీలు మారి ప్రయత్నించినా ఫలితం కనిపించలేదు. తల్లీ కొడుకులకు కేవలం చెరొక సారి మాత్రమే ఎమ్మెల్యే అవకాశం లభించింది. దశాబ్దాల కాలం నుంచి రాజకీయ పదవులకు వంగవీటి కుటుంబం దూరంగానే ఉంటుంది. 2019 ఎన్నికలకు ముందు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వంగవీటి రాధాకు నాడు టిక్కెట్ కూడా దొరకలేదు. 2024 ఎన్నికల్లోనూ ఆయనకు ఎక్కడా టిక్కెట్ కేటాయించలేదు.ఇప్పుడు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీగా పదవి వచ్చేది కూడా కష్టంగా మారింది. కాపు సామాజికవర్గానికి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న వంగవీటి కుటుంబాన్ని అన్ని పార్టీలూ పక్కన పెడుతున్నాయి. ప్రధానంగా టీడీపీ కూడా ఇప్పుడు పక్కన పెట్టడానికి ఎక్కువ మంది కాపులకు మొన్న అవకాశం కల్పించడమే. ఎమ్మెల్సీలుగా ఐదు పోస్టులు ఖాళీఅయినా, అదీ ఎమ్మెల్యే కోటాలో అయినా ఖచ్చితంగా ఇచ్చిన హామీ మేరకు వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి దక్కుతుందని అందరూ ఎక్స్‌పెక్ట్ చేశారు. కానీ జనసేన నుంచి కొణిదల నాగబాబు, బీజేపీ నుంచి సోము వీర్రాజులను ఆ పార్టీ నాయకత్వాలు ఎంపిక చేయడంతో వంగవీటి రాధాకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేని పరిస్థితి టీడీపీ నాయకత్వానికి ఎదురయింది. మిగిలిన సామాజికవర్గాలకు ఇవ్వాల్సి వచ్చిందివంగవీటి రాధా 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరి ఓటమిపాలయ్యారు. ప్రజారాజ్యం నుంచి తర్వాత 2014లో వైసీపీలో చేరారు. అప్పుడూ ఓటమి పాలయ్యారు. పార్టీ కూడా అధికారంలోకి రాలేకపోయింది. 2019 ఎన్నికలకు ముందు ఆయన టీడీపీలో చేరినా ఫలితం కనిపించలేదు. టీడీపీ ఓటమి పాలవ్వగా, ఆయనకు టిక్కెట్ కూడా దక్కలేదు. 2024 ఎన్నికల్లోనూ వివిధ కారణాలతో ఆయన పోటీకి దూరంగా ఉంచింది టీడీపీ అధినాయకత్వం. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయాలని సూచించింది. వంగవీటి రాధా రాష్ట్ర మంతటా పర్యటించారు. అనేక సభల్లో పాల్గొన్నారు. తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, మచిలీపట్నం,గుడివాడ ఇలా అన్ని ప్రాంతాల్లో పర్యటించారు. అధికారంలోకి రాగానే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని టీడీపీ అధినాయకత్వం స్పష్టమైన హామీ ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకూ వంగవీటి రాధాకు పదవి రాకపోవడానికి అనేక కారణాలున్నాయి. వంగవీటి రాధా కంటే ఇప్పుడు కాపు సామాజికవర్గంలో పవన్ కల్యాణ్ పవర్ ఫుల్లుగా ఉన్నారు. ఆయన కాపులందరినీ ఏకతాటిపైకి తేగలిగిన నాయకుడు కావడంతో ఇక రాధాతో పనేంటి? అన్న ధోరణిలో టీడీపీ నాయకత్వం ఉన్నట్లు కనపడుతుంది. మరోవైపు జనసేన ఇచ్చే పదవులు కాపులకే అయినప్పుడు, తాము కూడా అదే సామాజికవర్గానికి ఇచ్చేదానికంటే మరొక క్యాస్ట్ కు ఇచ్చి ఆ ఓట్లను సొంతం చేసుకోవడానికి టీడీపీ నాయకత్వానికి మరొక దారి కనిపించడం లేదు. అందుకే వంగవీటి రాధా కంటే ఇప్పుడు పవన్ కల్యాణ్ ముఖ్యం కావడం, మిత్రపక్షంగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ ఇస్తారని, ఇక తమ నేతకు ఇచ్చే అవకాశం ఉండకపోవచ్చన్న భావన వంగవీటి రంగా అభిమానుల నుంచి వ్యక్తమవుతుంది.

## పవన్ కామెంట్స్ తో కాపులు రగిలిపోతున్నారటగా

ఏలూరు, ఏప్రిల్ 1,

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై కాపు సామాజికవర్గం ఆగ్రహంగా ఉన్నట్లు కనపడుతుంది. తరచూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తననే కాకుండా కాపు సమాజికవర్గాన్ని కించపర్చే విధంగా ఉన్నాయన్న ఆవేదన వారిలో కనపడుతుంది. నిన్న అమరావతిలో జరిగన పీ4 పథకం ప్రారంభం కార్యక్రమంలో కూడా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ట్యాగ్ చేస్తూ కొందరు సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతున్నారు. మన వద్ద సత్తా లేనప్పుడు.. సత్తా, ప్రతిభ, బలం , సమర్థత, తెలివితేటలు ఉండే నాయకుడికి మద్దతివ్వాలని తాను అనుకున్నట్లు ఆయన చంద్రబాబును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఆయనకు మద్దతు ఇస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని చేసిన వ్యాఖ్యలు తమకు ఇబ్బందికరంగా మారాయంటున్నారు... ఆంధ్రప్రదేశ్ లో అధిక శాతం కాపు సామాజికవర్గ ఓటర్లున్నారు. కొన్ని జిల్లాల్లో వారే శాసిస్తారు. కాపులు ముఖ్యమంత్రి కావాలని గత కొంతకాలంగా కోరుకుంటున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కావడం లేదు. టీడీపీ అధికారంలోకి వస్తే కమ్మ, వైసీపీ అధికారంలోకి వస్తే రెడ్డి సామాజికవర్గం తప్ప కాపులుకు అవకాశం ఉండదు. అలాంటి సమయంలో జనసేన పార్టీని తమ సొంత పార్టీగా భావించామని, అధికారం దిశగా అడుగులు వేయాలి తప్పించి, ఒకరి చేయి కింద నీళ్లు తాగడమేంటని కొందరు నేరుగా సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని ఒప్పుకోవడమంటే రాజకీయంగా విఫలమయినట్లేగా? అని మరికొందరు నేరుగానే నిలదీస్తున్నారు 2008లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు కూడా కాపు సామాజివర్గం ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కావడంతో పెద్దగా ప్రజారాజ్యానికి జనం నుంచి ఆమోదం లభించలేదు. చిరంజీవి చరిష్మా కూడా నాడు సరిపోకపోవడంతో కేవలం పద్దెనిమిది సీట్లకే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో తర్వాత ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో చిరంజీవి విలీనం చేయడాన్ని కూడా కొందరు తప్పుపట్టారు. ఇప్పుడు తమ్ముడు కూడా తెలుగుదేశంతో జత కలసి తన పార్టీని తానే కించపర్చుకునే విధంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. సత్తా లేదని చెప్పడం అంటే ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలు, అభిమానులను కించపర్చడమే కదా? అని వారు అంటున్నారు. పవన్ కల్యాణ్ కేవలం చంద్రబాబును పొగడ్తలకే పరిమితమయినట్లు కనిపిస్తుందని, కనీసం హామీలు అమలు చేయాలని నిలదీసే శక్తిని కూడా కోల్పోయిన పవన్ కల్యాణ్ తన బలహీనతను ఇలా బయటపెట్టుకుంటున్నారన్న విమర్శలు నెట్టింట జోరుగా వినిపిస్తున్నాయి. మిత్రపక్షంగా ఒకసారి ప్రశంసలు కురిపించడం వేరు. కానీ వీలు చిక్కినప్పుడల్లా పొగడ్తలతో ముంచెత్తడమంటే పార్టీ క్యాడర్ ను నిరాశలోకి నెట్టడమేనని, అలాగే వెన్నుదన్నుగా నిలిచిన కాపు సామాజికవర్గాన్ని కూడా కించపర్చినట్లేనన్న అభిప్రాయం సోషల్ మీడియాలో వ్యక్తమవుతుంది. సత్తా లేకపోతే.. ఎందుకు పార్టీ పెట్టాలి? ఎందుకు పోటీ చేయాలి? అని కొందరు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద పవన్ సద్దుద్దేశ్యంతో చేసిన వ్యాఖ్యలు కూడా బయటకు వెళ్లేసరికి అవి వేరే రూట్ కు వెళుతున్నట్లు కనిపిస్తుంది.

## జూబ్లీహిల్స్ లో బీజేపీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్

హైదరాబాద్ హెస్సీయూ భూముల పరిశీలనకు వెళ్లేందుకు ప్రయత్నించిన బీజేపీ లెజిస్లేచర్ పార్టీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లేందుకు బయలుదేరుతుండగా, పోలీసులు ఆయన వాహనాన్ని అడ్డుకుని ఆపారు. నోటీసు లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని మహేశ్వర్ రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం ..

### కాకినాడ పోర్టు నుంచి నౌకకు జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి

కాకినాడ

తెలంగాణ రాష్ట్రం బియ్యం ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్లోకి తీసుకెళ్లే దిశగా ముందడుగు వేసింది. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఎగుమతి చేసేందుకు ఒప్పందం కుదరగా.. ఇందులో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం ఎగుమతి చేసే ట్రంగ్ ఎన్ నౌక కు తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాకినాడ పోర్టు నుంచి నౌకను జెండా ఊపి పంపించారు. తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం నౌక ద్వారా ఫిలిప్పీన్స్‌కు చేరనుంది.

తెలంగాణకు చెందిన బియ్యాన్ని కాకినాడకు తరలించి, అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు రవాణా చేస్తున్నారు. తాజాగా ట్రంగ్ ఎన్ నౌక ద్వారా 12,500 టన్నుల ఎంటీయూ-1010 రకం బియ్యాన్ని ఎగుమతి చేశారు.మొత్తం 8 లక్షల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు ఫిలిప్పీన్స్‌తో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఎంటీయూ-1010 దొడ్డ రకం బియ్యం కాగా, ఈ బియ్యం కావాలని ఫిలిప్పీన్స్ గత ఏడాది కోరింది. ఏమన్నా రోజుల ఇతర ఆఫ్రికా దేశాలతో చర్చలు జరుగుతున్నాయని తెలంగాణలో విస్తారంగా పడుతున్న ధాన్యాన్ని ఇతర దేశాలకు మార్కెట్ చేయటం జరుగుతుందని చేస్తున్నారు మంత్రి ప్రకటించారు.

## ఏపీలో కొత్త బైపాస్ ఆరు లైన్లు రూట్‌లోనే

నెల్లూరు, ఏప్రిల్ 1,

ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో హైవేలు, ఫ్లై ఓవర్లు, బైపాస్‌లను పూర్తి చేసే పనిలో ఉంది. ఈ మేరకు అమరావతిని కనెక్ట్ చేసే కీలకమైనవిజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముందుగా అనుకున్న ప్రకారం జూన్ చివరి నాటికి రోడ్డు పనులు పూర్తి చేసి వాహనాల రాకపోకలకు అనుమతించనున్నారు. కాజా నుంచి వెంకటపాలెం, గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు బైపాస్ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల దగ్గర అండర్‌పాస్‌లు నిర్మిస్తారు. రాజధాని అమరావతిలో ప్రాంతంలో పనులు వేగంగా జరుగుతుండటంతో.. విజయవాడ బైపాస్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం నిర్ణయించారు. ఈ బైపాస్‌తో రాజధాని ప్రాంతానికి హైవే అందుబాటులోకి వస్తుంది. నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్‌ను సులువుగా తరలించవచ్చు అంటున్నారు.విజయవాడ బైపాస్ (చెన్నై-కోల్‌కతా హైవే బైపాస్) కాజా నుంచి గొల్లపూడి మీదుగా చిన్నఅవుటపల్లి వరకు ఉంది. కాజా-గొల్లపూడి ప్యాకేజీ 17.88 కి.మీ పొడవు ఉండగా.. ఇది రాజధాని అమరావతి ప్రాంతంలోని 9 గ్రిడ్ రోడ్ల మీదుగా వెళ్తుంది. ఈ మేరకు ఇ-3, ఇ-8, ఇ-10, ఇ-13, ఇ-15 గ్రిడ్ రోడ్లు క్రాస్ అయ్యే దగ్గర ఔఊంఎ అండర్‌పాస్‌లను నిర్మించింది. వీటి వల్ల ఆయా గ్రిడ్ రోడ్లలో రాకపోకలు సాగించే వారికి ఇబ్బంది ఉండదు అంటున్నారు. కానీ ఇ-9, ఇ-11, ఇ-12, ఇ-14 గ్రిడ్ రోడ్ల దగ్గర మాత్రం అండర్‌పాస్‌లు లేకుండానే బైపాస్ నిర్మాణం పూర్తి చేశారు. అంటే బైపాస్ క్రాస్ అయ్యే దగ్గర ఆ నాలుగు గ్రిడ్ రోడ్లు మూసుకుపోతాయి అంటున్నారు. ఈ రోడ్లపై వెళ్లాలంటే ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.. గతంలో దీని గురించి పట్టించుకోక పోయినా.. కూటమి ప్రభుత్వం చొరవతో ఔఊంఎ అధికారులు పనులు పూర్తి చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి వచ్చింది. వెంటనే ఆయన ఆ నాలుగు చోట్ల అండర్‌పాస్‌లు ఉండాలని నిర్ణయించారు. దీంతో ఆ నాలుగు చోట్ల బైపాస్‌ను కట్ చేసి.. ఈ మేరకు అండర్‌పాస్‌ల నిర్మాణానికి అంచనాలు రూపొందించే పనిలో ఇంజినీర్లు ఉన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ రహదారుల మంత్రి గడ్కరీతో మాట్లాడారు. రాజధాని పనులు వేగంగా జరుగుతున్నందున ముందు బైపాస్ నిర్మాణం పూర్తి చేయాలని.. ఆ తర్వాత నాలుగు గ్రిడ్ రోడ్ల వద్ద అండర్‌పాస్‌లు నిర్మించాలని నిర్ణయించారు. అదే విజయవాడ బైపాస్ ఆపేసి నాలుగు చోట్ల అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలంటే ఏకంగా 15 నెలల సమయం పడుతుంది. ఈ అంశాలను పరిశీలించి ముందు బైపాస్‌ను పూర్తి చేయాలని నిర్ణయించారు.పనులు వేగవంతం చేయాలని.. జూన్ ఆఖరు నాటికి బైపాస్ అందుబాటులోకి తీసుకోస్తామని ఔఊంఎ అధికారులు తెలిపారు.

## నరేగా క్రిందకు వ్యవసాయం...

రంగారెడ్డి, ఏప్రిల్ 1,

సాంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. ఈ పథకం కింద మునగ, కొబ్బరితో పాటు మామిడి, జామ, సీతాఫలం, నిమ్మ, దాని మ్మ, బత్తాయి, సపోటా, డ్రాగన్ ఫ్రూట్ లాంటి పండ్ల తోటలకు ప్రోత్సాహం అందిస్తోంది. ఇందుకోసం 50 నుంచి 60 శాతం సబ్సిడీ కూడా వర్తింపజేస్తోంది.చేవెళ్ల మండలంలో ఈ అవకాశాన్ని వినియోగించుకున్న పలువురు రైతులు.. గత ఆర్థిక సంవత్సరంలో 14 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంటలు సాగు చేశారు. ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ...రైతుల అవసరం మేరకు ఎకరాను 2 నుంచి 6 యూనిట్లుగా విభజించి సబ్సిడీ అందిస్తోంది. రైతులు పామెన, గుండాల, లక్ష్మిగూ డలో 7 యూనిట్లు, మల్లారెడ్డిగూడలో 1, పల్గుట్టలో 6, అల్లవాడలో 2, గొల్లపల్లిలో 2, కౌకుంట్లలో 3 .. మొత్తం 24 యూనిట్లుగా డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేశారు.

ఎకరాకు రూ.10 లక్షలు ఖర్చు

డ్రాగన్ ఫ్రూట్ సాగులో భాగంగా ఎకరాకు 18 వేల నుంచి 20 వేల మొక్కలు నాటుతారు. మొక్కలు, సిమెంట్ ఫోల్స్, రింగులు, ఎరువులకు కలిపి రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతోంది. అయితే ప్రభుత్వం 5, 10, 20 గుంటలకు కూడా సబ్సిడీ అందిస్తుండడంతో రైతులు ముందుకు వస్తున్నారు. ఈ పంటకు నీటి అవసరం తక్కువ (బిందు సేద్యం వాడుతారు) కావ దం, మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉండటం వారికి కలిసి వస్తోంది.మార్కెట్లో కిలో రూ. 150 నుంచి రూ. 200 వరకు పలుకుతున్న ఈ పంట.. ఒకసారి (పంట వేసిన రెండేళ్లకు) దిగుబడి మొదలయ్యాక 15 నుంచి 20 ఏండ్ల వరకు కొనసాగుతుంది. అంతేకాదు పెస్టిసైడ్స్ వాడకం కూడా పెద్దగా ఉండదు.. 2 నెలలకు ఒకసారి, పంట చేతికొచ్చే సమయంలో మరోసారి మాత్రమే పిచికారీ చేస్తారు. సిమెంట్ ఫోల్స్ పై సాగు కావడంతో కలుపు సమస్య కూడా పెద్దగా ఉండదు.చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన సామ మల్లారెడ్డి డ్రాగన్ ఫ్రూట్ సాగులో ఆదర్శంగా నిలుస్తున్నాడు. రెండేళ్ల కింద సొంతంగా పెట్టుబడి పెట్టి ఎకరాలో డ్రాగన్ ఫ్రూట్ వేశాడు. ఎకరాకు రూ.10 లక్షల పెట్టుబడి పెట్టగా... దిగుబడి వచ్చిన తొలి యేడాదే 18 టన్నుల దిగుబడి రాగా.. రూ. 13 లక్షల అమ్మకాలు చేశాడు. అంటే ఒక్క పంటలోనే పెట్టుబడి వచ్చేసింది.గతేడు ఈజీఎస్ కింద మరో రెండెకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ వేశాడు. ఈ పంటతో పాటు మ్యాంగో స్టీన్, మెకడామియా, అవకాడో లాంటి విదేశీ ఫలాలు కూడా సాగు చేస్తుండడం విశేషం. తాను హైదరాబాద్లోని బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లో ఫలాలు విక్రయిస్తున్నానని, సీజన్ను బట్టి ధర పలుకుతుందని చెబుతున్నాడు. తెలిసిన వ్యాపారులు నేరుగా తన వద్దకేపండ్లను కొంటారని వెల్లడించాడు.

డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రభుత్వం ఈజీఎస్ కింద సబ్సిడీ అందిస్తోంది. గత ఏడాది పలువురు రైతులు సబ్సిడీ వినియోగించుకొని 14 ఎకరాల్లో పంటను సాగు చేశారు. ఈ సారి మరింత మంది ముందుకొస్తే.. తప్పకుండా ప్రోత్సాహం అందిస్తాం. ఈ పథకం కింద అర్హత పొందాలంటే 5 ఎకరాల లోపు భూమి ఉండి.. జాబ్ కార్డు ఉంటే సరిపోతుంది. రైతులను కూడా గ్రామ సభ ద్వారానే ఎంపిక చేస్తాం.

## కాలినడకన ద్వారకకు అనంత్ అంబానీ

జామ్ నగర్

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ కొడుకు అనంత్ గుజరాత్లోని జామ్నగర్ నుంచి ద్వారకకు కాలినడకన వెళ్తున్నారు. ఈ రెండు నగరాల మధ్య దూరం 140 కిలోమీటర్లు. అనంత్ నిత్యం 20 కిలోమీటర్లు నడుస్తున్నట్లు తెలుస్తోంది. తన వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడొద్దనే ఉద్దేశంతో భారీ సెక్యూరిటీ మధ్య రాత్రివేళ నడక సాగిస్తున్నారు. ఏప్రిల్ 10న తన పుట్టినరోజు నాటికి అనంత ద్వారకకు చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

# ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్

గుంటూరు, ఏప్రిల్ 1,

ఉన్నది కూటమి ప్రభుత్వమే. కానీ హవా మొత్తం వైసీపీదే అక్కడ. ఎందుకలా జరుగుతోంది? కారణాలు ఏమై ఉంటాయి? అటు నుంచి ఇటు ఆపరేషన్ ఆకర్ష్ లో ఫుల్ జోష్ కనిపిస్తోంది. కానీ ప్రత్యర్థి పార్టీని కట్టడి చేయడంలో ఎందుకంత ఫెయిల్యూర్.కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదికి కాలానికి దగ్గర పడుతోంది. అనేక ప్రాంతాల్లో వీరు పట్టు సాధిస్తోన్న పరిస్థితులు కూడా ఉన్నాయ్. పల్నాడు జిల్లాలో దాదాపు అన్ని సెగ్మెంట్లలోనూ కూటమి పార్టీ లీడర్లు ఇటు పొలిటికల్ గా అటు ప్రభుత్వ పరంగా పట్టు సాధిస్తున్న పరిస్థితులు. అయితే ఈ జిల్లాలోని ముఖ్యమైన నరసరావు పేట, మాచర్ల ప్రాంతాల్లో మాత్రం అలాంటి సీన్ కనిపించడం లేదని అంటున్నారు.పల్నాడు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో.. టీడీపీ లీడర్లు తమదైన స్టైల్లో పార్టీ కేడర్ ని పటిష్టం చేసుకునే యత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష నేతలను సైతం ఇటు వైపునకు ఆకర్షితులను చేయడంలో విజయం సాధిస్తున్నారు. అయితే నరసరావుపేటలో మాత్రం కూటమికి అనుకూల వాతావరణం ఏమంత గొప్పగా కనిపించడం లేదంటున్నారు. గత ఎన్నికల టైంలో టీడీపీ ఇక్కడ గెలిచినా.. ప్రస్తుత పరిస్థితులు మాత్రం వైసీపీకే అనుకూలంగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లో వైసీపీకంటే కూటమి పార్టీలే పటిష్టంగా ఉంటే.. ఒక్క నరసరావు పేటలోనే ఇలా ఎందుకు జరుగుతోంది? అన్న చర్చ నడుస్తోందిక్కడ. కూటమి పార్టీల అంతర్గత వర్గాల్లోనూ ఈ చర్చ జోరుగానే సాగుతోందట.నరసరావుపేట విషయంలో టీడీపీ అధిష్టానం ఇప్పటికే పలుమార్లు స్థానిక నేతలను పిలిపించి మాట్లాడిందట. అంతే కాదు పార్టీ పటిష్టత వ్యవహారంలో గట్టి చర్యలు చేపట్టాలనే కోరారట. అయితే నానాటికీ కూటమి పార్టీల్లో ఐక్యత తగ్గుముఖం పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో పార్టీలో తమ భవితవ్యం ఏంటో అర్థం కావడం లేదని వాపోతున్నారట స్థానిక తెలుగు తమ్ముళ్లు. ఇందుకు కారణం ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అరవింద్ బాబు తీరేనంటున్నారు. ఈయన ఇతర నేతలను కలుపుకుపోవడంలో పూర్తిగా వెనకడుగు వేస్తున్నారనీ వాపోతున్నారు కార్యకర్తలు. తానేంటో, తన వర్గం నేతలేంటో.. అన్నట్టుగా ఈయన ధోరణి కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక టీడీపీ లీడర్లు.పైకేమో మనమంతా ఒక్కటేనంటారట. అదే లోలోన మాత్రం.. సామాజిక వర్గాల వారీగా భారీ ఎత్తున విబేధాలు నడుస్తున్నాయట. దీంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం సాగుతోందని చెబుతున్నారు. దీంతో ఏదైనా కార్యక్రమం జరిగితే.. కూటమినేతలు కలసికట్టుగా హాజరైన దాఖాలేలేవు. దీన్నిబట్టీ ఇక్కడ వీరి మధ్య ఎంత ఐక్యత ఉందో ఊహించుకోవచ్చంటున్నారు కార్యకర్తలు.నరసరావుపేట ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పడానికి ఇటీవలి ఎంపీపీ ఎన్నికలే.. ఒక ఉదాహరణగా చెబుతున్నారు విశ్లేషకులు. పార్టీ సంగతి అటుంచి తన వర్గాన్ని కాపాడుకోవడంలో మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయవంతం అవుతున్నారనీ అంటున్నారు. వైసీపీ నిర్వహించిన ఫీజు పోరులో గోపిరెడ్డి స్థానిక విద్యార్థులను మొబిలైజ్ చేయడంలో గొప్పగానే సక్సెస్ సాధించారన్న మాట వినిపిస్తోంది.క్యాంపు రాజకీయాలే కావచ్చు, మరేదైనా కార్యక్రమాలు కావచ్చు.. నిజయోజవర్గంలోని ఇతర వైసీపీ నేతలను ఆకర్షించడంలో కూటమి లీడర్లు సక్సెస్ అవుతున్నారు. కానీ, నరసరావుపేట– ఎంపీపీ ఎలెక్షన్ల వ్యవహారం చూస్తే అక్కడెలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చంటున్నారు. ఎమ్మెల్యే ఎంత చొరవ చూపినా ఆయనకు సహకరించడానికి ఇక్కడ కూటమి లీడర్లు.. సిద్ధంగా లేనట్టు సమాచారం. పార్టీ ఒకటే కానీ, వర్గాలు మాత్రం రెండు మూడుగా ఉన్నట్టు తెలుస్తోంది. దానికి తోడు కూటమిలో వివిధ పక్షాలు ఒకే వేదికపై రావడానికి ఇష్టత చూపక పోవడంతో.. వైసీపీ తన హవా కంటిన్యూ చేస్తోందట.ఇక మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ఫలితాల వరకూ పటిష్టంగానే కనిపించారు. కానీ, రిజల్ట్ తర్వాత ఆయన పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదని సమాచారం. ఇందుకుగల కారణాలేంటని ఎవరికి వారు విశ్లేషించుకుంటున్నారట.రాజకీయంగా, ప్రభుత్వ పరంగా ఇతర ప్రాంతాల్లో కూటమి పటిష్టత ఎలాగున్నా మాచర్లలో మాత్రం తీవ్ర నిరాశాజనకంగా ఉన్నట్టు తెలుస్తోంది. సొంత పార్టీ కార్యకర్తలే తీవ్ర నిరాశా నిస్పృహలు కనబరుస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ తీసుకురావడంలో.. మార్చర్ల నియోజకవర్గం మంచిగానే సక్సెస్ సాధించింది. కానీ, స్థానిక రాజకీయ స్థితిగతుల్లో పట్టు సాధించడంలో మాత్రం ఇంకా వెనకంజలోనే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎలా కంట్రోల్ చేస్తారు? ప్రత్యర్థి వర్గానికి చెందిన నేతలను ఎలా కట్టడి చేస్తారు? అన్నదిక్కడ ప్రశ్నార్థకంగానే ఉందట. అసలే కూటమి అంటే ఏక పార్టీ కాక పోవడం. టీడీపీలోనూ రకరకాల వర్గాలుగా తయారు కావడంతో.. సమస్య జటిలంగానే ఉన్నట్టు అంచనా వేస్తున్నారు.ఏదండీ ఆ పల్నాటి పౌరుషం? అంటూ కూటమి పార్టీల కార్యకర్తలు.. తమ పై స్థాయి నాయకులను నిలదీస్తున్నారట. వైసీపీకంత సీన్ ఇవ్వకుండా ముందుకెళ్లాలంటే వీరిలో వీరికి మొదట ఐకమత్యం అలవడాలనీ కామెంట్ చేస్తున్నారట. అలా జరిగితేనే ఇక్కడ కూటమి భవిష్యత్ బలపడుతుందని అంచనా వేస్తున్నారు. మరి చూడాలి.. ఈ ప్రాంత కూటమి నేతల్లో ఎలాంటి మార్పు వస్తుందో.. చూడాలంటున్నారు కూటమి పార్టీల కార్యకర్తలు.

# పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం లారీని ఢీకొన్న- కారు

అవనిగడ్డ

పులిగడ్డ వద్ద జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొంది. గుంటూరు జిల్లా తెనాలినుంచి మోపిదేవి సుబ్రహ్మణ్యేరస్వామి దర్శనానికి వస్తుండగా దుర్ఘటన జరిగింది. కారులో ప్రయాణిస్తున్న తెనాలికి చెందిన ముగ్గురు వ్యక్తులు గిడుగు రవి మోహన్ బాబు, అతని భార్య అరుణ, మనవడు షణ్ముఖ సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి వెళుతూన్నప్పుడు ఘటన జరిగింది. తీవ్ర గాయాల పాలైన పల్లవి, సాత్విక, సందీప్ లను మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం ప్రభుత్వాసు పత్రిక తరలించారు. చికిత్స పొందుతూ సాత్విక మృతి చెందింది. చనిపోయిన వారిలో మూడు నెలల పసి బాలుడు వున్నాడు.

నాలి నుంచి మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడికి వెళు తుండగా ఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# బీజేపీ ఎమ్మెల్యేలు అరెస్ట్

హైదరాబాద్

హైదరూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ భూములను పరిశీలించేందుకు వెళ్లనివ్వకుండా బీజేపీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ ఎమ్మెల్యేలకు మధ్య తోపులాట జరిగింది. హెచ్సీయూ బయల్దేరిన ఎమ్మెల్యేలను, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, తదితరులను అరెస్ట్ చేశారు.

# భూవివాదంలో ఘర్షణ.. ఒకరు మృతి

కడప

బ్రహ్మంగారిమఠం మండలం మద్దిరెడ్డి పల్లె గ్రామంలో భూ సమస్య తో గొడవ చెలరేగింది. దాయాదుల మధ్య రేకెత్తిన భూ వివాదం ఒకరి మృతికి దారి తీసింది. కత్తులు, గొడ్డల్ల తో దాడి చేయడం తో పెసల నారాయణ రెడ్డి మృతి చెందాడు. ఇరువర్గాల వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని 108 వాహనంలో ప్రొద్దుటూరుప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘర్షణలో ఐదు ద్విచక్ర వాహనాలు దగ్ధం అయ్యాయి. బ్రహ్మంగారిమఠం సబ్ ఇన్స్పెక్టర్ జై చంద్రశేఖర్ , సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు.

# ఇరువర్గాల ఘర్షణ ముగ్గురికి తీవ్ర గాయాలు

కడపకమలాపురం రైల్వే గేటు వద్ద గల అక్సా నగర్ లో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. అందులో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. వారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు సోహెల్ (15).రియాజ్ (20).శావాజ్(27). షోహెల్ పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్ 108 లో తరలించారు.కత్తితో పొడిచిన నిందితుడు సల్మాన్ పరారీలో వున్నాడు. అక్సా నగర్ వీధిలో యువకులు ద్విచక్ర వాహనాలలో స్పీడుగా వెళ్తున్నారని సల్మాన్ ను మందలించినందుకు బాకులు, కత్తులతో దాడి చేసాడు. పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విచారిస్తున్నారు.

# మంటల్లో కారు దగ్ధం.. ప్రయాణికులు క్షేమం

రాజమండ్రి

నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా వద్ద సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి రత్నం ప్రయాణించే కారులో షార్ట్ షార్కుట్ కారణం గా మంటలు చెలరేగాయి. వాహనాన్ని పక్కకు ఆపి ప్రయాణికులు ప్రాణాలు కాపాడుకున్నారు. కర్నూల్ నుంచి రాజమండ్రి కి డ్యూటీ నిమిత్తం వస్తుండగా ఘటన జరిగింది. టోల్ సిబ్బంది మంటలు అదుపు చేసినా ఫలితం దక్కలేదు. కారు మంటల్లో పూర్తి గా దగ్ధం అయింది.

# స్కూలు హెల్త్ సూపర్ వైజర్ దారుణ హత్య

మహబూబాబాద్మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని భజన తండా శివారు లో టి. పార్థసారథి (42) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలి తో నరికి చంసారు. మృతుడు దంతాలపల్లి మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్ లో హెల్త్ సూపర్ వైజర్ పనిచేస్తున్నాడు. భద్రాచలం నుంచి దంతాలపల్లి లోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలకు డ్యూటీకి వెళు తుండగా ఘటన చోటు చేసుకుంది. పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్కాడ్ తో విచారణ చేస్తున్నారు.

# తిరుమలలో తెలంగాణ భక్తుల ఆందోళన

తిరుమలతిరుమలలో తెలంగాణ భక్తులు ఆందోళనకు దిగారు. దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేల లెటర్లు తీసుకొని వెళ్తే , తిరుమల లో ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం , మంగళవారం తెలంగాణ ఎమ్మెల్యేల వీఐపీ దర్శనం లెటర్లు అనుమతిస్తామని టిటిడి ప్రకటించిందని తెలంగాణ భక్తులు తెలిపారు.

# విజయనగరం జిల్లాలో పుంజుకుంటోన్న టీడీపీ, జనసేన

విజయనగరం, ఏప్రిల్ 1,

ఉమ్మడి విజయనగరం జిల్లాలో టీడీపీ మరింత పుంజుకుంటోందా? అంటే అవుననే తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలలోపు వైసీపీ పూర్తిగా ఖాళీ కాబోతుందా? అంటే కూడా అవుననే సమాధానం వినిపిస్తోంది.కురుపాం నుంచి ఎస్ కోట నియోజకవర్గం వరకూ ఎక్కడ చూసినా రాజకీయ వలసలు షరా మాములుగా మారిపోయాయి. మరీ ముఖ్యంగా 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డానికి కష్టించి పని చేసిన హార్డ్ కోర్ ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ కూడా ఇప్పుడు సైకిల్ బెల్లు కొట్టడానికి రెడీ అంటే రెడీ అంటున్నారటఒక్కో ఏరియాలో ఫలానా కావాలన్న షరతులు పెట్టకుండానే ఫ్యాన్ వదిలి సైకిలెక్కుతున్నారట. దీనంతటికీ కారణమేంటని చూస్తే.. అందరి నుంచి దాదాపు ఒకటే మాట వినిపిస్తోందట. ఇన్నాళ్ల పాటు రెక్కలు ముక్కలు చేసుకుని పార్టీని అధికారంలోకి తెస్తే.. తమకు మిగిలింది ఏదీ లేదని వీరంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ఆ మాటకొస్తే ఫ్యాను రెక్కలు ముక్కలయ్యాయి.. మీ కంటికి కనిపించడం లేదా అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నారట. ఇన్నాళ్ల పాటు జగన్ని నమ్ముకున్నందుకు తాము నట్టేట మునిగామనీ అంటున్నారట. ఆ పార్టీలాగే తమ జీవితాలు కూడా అలాగే ఛిన్నాభిన్నమై పోయిందనీ వీరంతా గుర్రుగా ఉన్నారట. దీంతో టీడీపీ, జనసేనకు జై కొడుతున్నారటమరీ ముఖ్యంగా పార్వతీపురం, బొబ్బిలి మున్సిపాల్టీల్లో అయితే అవిశ్వాసానికి సైతం సిద్ధమయ్యారంటే ఫ్యాను పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చని అంటున్నారు. బొబ్బిలి మున్సిపాల్టీలో ఇప్పటికే ఒక తిరుగుబాటు మొదలైందట. అవిశ్వాస తీర్మానం పెట్టడమే ఆలస్యమట.స్వయంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఫోన్ చేసి బుజ్జగించినా కుదరదని తెగేసి చెబుతున్నారంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. గతంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలో చేరాలంటే ఆయా ప్రాంతాల్లో పట్టున్న నాయకులతో రాయబారం నడిపించాలి. అదే ఇప్పుడు ఇందుకు రివర్స్ లో ఉందట వ్యవహారం. ఎవరూ ఏమీ అడక్కుండానే.. మేమే వచ్చేస్తున్నాం.. వద్దనకండి ప్లీజ్ అంటూ సైకిల్ బెల్ వారంతట వారే మోగిస్తున్నారట. చోటా మోటా నాయక గణం తమంత తాముగా వెళ్లి.. కూటమి పార్టీల కండువాలు కప్పేసుకుంటున్నారట.ఇక నెల్లిమర్ల నియోజకవర్గంలో అయితే వైసీపీని ఎప్పుడు ఖాళీ చేద్దామా? అన్నట్టుందట ఇక్కడి జనసేన ఎమ్మెల్యే లోకం మాధవి జోరు. వారానికి కనీసం రెండు మూడు గ్రామాల వైసీపీ కార్యకర్తలను తమ గ్లాసు పార్టీలో చేర్పించందే నిద్రపోవడం లేదట ఎమ్మెల్యే మాధవి. భవిష్యత్తులో తమకు పదవులు వచ్చినా రాకపోయినా.. వైసీపీ అనేది ఉండకూడదు. ఎటు నుంచి ఎటు చూసినా జనసేన మాత్రమే కనిపించాలన్నంత కసితో పని చేస్తున్నారట ఈ మహిళా ఎమ్మెల్యే.జిల్లా కేంద్రంలో పరిస్థితి కాస్త భిన్నంగా ఉందంటున్నారు. కోరి వస్తామన్నా చేద్దాం– చూద్దాం అంటూ దాట వేస్తున్నారట ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు. వైసీపీలో అవినీతి మరక అంటని వారిని మాత్రమే తీసుకుంటున్నారట. ఇప్పటికే వైసీపీకి చెందిన కార్పొరేటర్లు వస్తామనీ.. కార్పొరేషన్ను టీడీపీ పరం చేస్తామని బంపరాఫర్లు ప్రకటిస్తున్నా.. కేంద్ర మాజీ



మంత్రి అశోక్ గజపతిరాజు వద్దంటే వద్దంటున్నారట. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎవరికి అధికారం ఇస్తే.. వారే పరిపాలించాలని హితబోధ చేస్తున్నారట. అందులోనూ ఎవరిని పడితే వారిని పార్టీలోకి తీసుకుంటే నష్టం తమకేనని.. వారిస్తున్నారట. దీంతో తండ్రి మాట జవదాటలేక మున్సిపల్ ఎన్నికలు వచ్చే వరకూ వేచి చూసే ధోరణి అవలంభిస్తున్నారటు ఎమ్మెల్యే.ఇక ఎస్ కోట, చీపురుపల్లి, సాలూరు, గజపతినగరం, కురుపాం నియోజకవర్గాలలో చేరికల పరంపర ఒక రేంజిలో కొనసాగుతోందట. రోజుకో నియోజకవర్గంలో భారీ స్థాయిలో చేరికలు కనిపిస్తున్నాయట. గ్రామాలకు గ్రామాలు సైకిల్ కి సై అంటున్నాయట. దీంతో వైసీపీ లీడర్లు బయటకు రావడానికే తటపటాయించాల్సి వస్తోందట. పార్టీ ఖాళీ అవుతుంటే ఇటు చూస్తూ ఊరుకోలేక, అటు అధినేతకు చెప్పుకోలేక అవస్థలు పడుతున్నారట. ఏది ఏమైనా.. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు వచ్చే నాటికి ఈ ప్రాంతాల్లో వైసీపీ దాదాపు ఖాళీ అయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయట.

# భర్త చేతిలో భార్య హతం

నల్లగొండ నల్లగొండ జిల్లాలో దారుణం జరిగింది.మద్యం మత్తులో భార్యను గొడ్డలితో హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.గుర్రంపోడు మండలం తెరాటిగూడెంలో భార్యపై అనుమానంతో జరిగిన ఈ ఘటనలో, ఓ మూడేళ్ల చిన్నారి తల్లిని కోల్పోయాడు.

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం తెరాటిగూడెంలో ఈ దారుణం జరిగింది. మద్యం మత్తులో భర్త కిరణ్ తన భార్య అరుణను గొంతు కోసి హత్య చేశాడు. గుర్రంపోడు గ్రామానికి చెందిన కిరణ్, కొప్పోలు గ్రామానికి చెందిన అరుణ పెళ్లి చేసుకున్నారు.తల్లిదండ్రులు లేకపోవడంతో, బతుకు తెరువు కోసం తెరాటిగూడెంలో ఓ చిన్న కిరాణా దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు.అయితే, కిరణ్ మద్యానికి బానిస కావడంతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. సోమవారం మధ్యాహ్నం మద్యం తాగి ఇంటికి వచ్చిన కిరణ్తో, భార్య అరుణ వాగ్వాదానికి దిగింది. తాగిన మైకంలో ఉన్న కిరణ్, తన భార్య గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతురాలికి 3 ఏళ్ల కుమారుడు ఉన్నాడు.ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు,హత్య అనంతరం పరారైన కిరణ్ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.మద్యం,అనుమానం మరొక కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. చిన్నారి తల్లిని కోల్పోయాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టి,పరారి లో ఉన్న నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామన్నారు.

# రంజాన్ పండగ రోజున బోనకల్ ఆళ్లపాడులో విషాదం

ఊరచెరువులో ప్రమాధవశాత్తు పడిపోయిన తండ్రి యూసుఫ్ ఖాన్,తండ్రిని కాపాడేందుకు వెళ్ళి కొడుకు కరీముల్లా ఖాన్ నీటమునిగి మృతి

రంజాన్ పండగ వేళ ఖమ్మం జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో తండ్రి, కొడుకు చెరువులో పడిపడి మృతి..మృతులు యూసఫ్ ఖాన్ (67), కరిముల్లా ఖాన్ (40) గా గుర్తించారు.ఇంటి సమీపంలో ఉన్న ఉ రచెరువులో వృద్ధుడు యూసఫ్ ఖాన్ ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. తండ్రిని కాపాడేందుకు కొడుకు కరిముల్లా ఖాన్ వెంటనే నీటిలో దూకాడు. అయితే, ఇద్దరూ నీటిలోనే మృతి చెందారు.విషయం తెలిసిన గ్రామస్తులు చెరువులోకి దిగి ఇద్దరి4 మృతదేహాలను వెలికితీశారు. రంజాన్ పండుగ రోజున ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందటంతో ఆళ్లపాడులో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై బోనకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుని చేపట్టారు

# విద్యుత్ స్తంభానికి ఢీకొన్న కారు

హైదరాబాద్హైదరాబాద్ పాతబస్తి సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరోధిలోని అరుంధతి కాలనీ లో తెల్లవారుఝామున బ్రీజా కారు అదుపుతప్పి కరెంట్ స్థంభంని ఢీ కొట్టింది. అదృష్టవశాత్తూ ఎయిర్ బెలూన్స్ ఓపెన్ అవ్వడం తో ప్రాణనష్టం తప్పింది. సంఘటన సమయంలో ముగ్గురు యువకులు కారులో ప్రయాణిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలాన్నికి చేరుకున్నారు.

# ఓయూలో విద్యార్ది సంఘాల నిరసన

హైదరాబాద్హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని పరిరక్షించాలని ఉస్మానియా యూనివర్సిటీలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం హెచ్ సియు కు చెందిన 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థుల నిరసనతో ఓయూలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నిరసన వ్యక్తం చేస్తున్న వారిని పోలీసులు అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడం చేతగాక, పన్నులు వసూలు చేయడం చేతగాక అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీ భూములను దాక్కుంటుందని మండిపడ్డారు. హెచ్సియు లో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అక్రమంగా లాక్కోడాన్ని బీఆర్ఎస్వి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హెచ్ సి యు కి సంబంధించి వేలం వేసిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 400 ఎకరాల భూమిని తక్షణమే యూనివర్సిటీమి కేటాయించాలని విద్యార్థులు నిరసన తెలియజేస్తే లాఠీ ఛార్జ్ లు అరెస్టులు చేసి జైల్లో పెట్టారన్నారు. జైల్లలో పెట్టిన వాళ్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..

# స్వగ్రామానికి మావోయిస్టు రేణుక మృతదేహం

జనగామ

మరో మావోయిస్టు నాయకురాలు నేలకొరిగింది. గుమ్మడవెల్లి రేణుక, అలియాస్ చైతు, అలియాస్ సరస్వతి అలియాస్ భాను నిన్న చత్తీస్ గడ్ లో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందింది. బీజాపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో రిజర్వ్ గాడ్స్ (టీఆర్ జీ) గీదం, బీజాపూర్ లోని బైరంగూడ పోలీస్ స్టేషన్ సరిహద్దు గ్రామాలైన నెల్లడ, అకేలి, బెల్మర్ ప్రాంతాల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్ లో గుమ్మడవెల్లి రేణుక అలియాస్ చైతు ఆలియాస్ సరస్వతి ఆలియాస్ భాను మృతి చెందినట్లుగా, ఆమెది తెలంగాణ రాష్ట్రంలోని జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంగా బస్తార్ ఐజి సుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. రేణుక మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు, దివంగత శాఖమూరి అప్పారావు భార్య. రేణుక పై తెలంగాణలో రూ 20 లక్షలు, చత్తీస్ గడ్ లో రూ 25 లక్షల రివార్డు ఉంది. 29 ఏండ్లుగా ఉద్యమంలో పనిచేసిన రేణుక తెలంగాణలో జరిగిన పలు కీలక ఆపరేషన్ లోను పాల్గొన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై అలిపిరి వద్ద జరిగిన బాంబు పేలుళ్ల ఘటనలో రేణుక ఉంది. రేణుక మరణ వార్త విన్న గ్రామవాసులు కంటతడి పెట్టి, ఆమెతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఆమె మృతదేహాన్ని స్వగ్రామం కడవెండికి తీసుకురావడానికి సోదరులు, బంధువులు చత్తీస్గఢ్ కి వెళ్లారు. బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి. దీంతో దేవరుప్పుల పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు.

## మేడ్చల్ మునిసిపల్ పరిధిలో సన్న బియ్యం పథకం ప్రారంభం

### రేవంత్ చిత్రపటానికి పాలభిషేకం

మేడ్చల్

మేడ్చల్ మునిసిపల్ పరిధి గ్రంథాలయం సమీపంలో రేషన్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.

అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతు పాలాభిషేకం చేశారు.

దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం పొందడం తో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ

ఉప్పల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని,ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళపై గ్యాంగ్ రేప్ యత్నం పోలీసుల అదుపులో ఒక నిందితుడు

రంగారెడ్డి

మిర్చేట్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో ఉండే మహిళ కు మందమల్లమ్మ చౌరస్తా నుండి లిఫ్ట్ ఇస్తామని చెప్పి మహిళను పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదాని కంపెనీ సమీపంలో నిర్మాణ ప్రదేశంలో ఒక వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. తరువాత మరో ఐదు మంది సభ్యులు ఎత్తుకొని వచ్చి అత్యాచార యత్నానికి ప్రయత్నించారు. వీరంతా హైదరాబాద్ పాతబస్తీ చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు కారుతో పాటు నిందితుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి సంఘటన జరిగింది.

## సన్నబియ్యం పంపిణీ చేసిన మంత్రి పొన్నం

సిద్దిపేట

హుస్నాబాద్ మండలం పోతారం ఎస్, హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ లోని రేషన్ దుకాణాల వద్ద రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. పొన్నం మాట్లాడుతూ దేశంలోనే రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా. గ్యాస్ సబ్సిడీపై మహిళల ప్రశ్నకు సమాధానంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో ఆలస్యం జరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా 17 వేల 263 రేషన్ దుకాణాల ద్వారా 2 లక్షల 91 వేల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు.

సన్న బియ్యం పంపిణీ అనేది ఎవరూ ఊహించనిది... పన్నులు వేయకుండానే ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమం అమలు చేస్తున్నదని అన్నారు.

## గుజరాత్ లో ఘోర ప్రమాదం

గాంధీనగర్, ఏప్రిల్ 1

గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బాణసంచా తయారీ కేంద్రంలో ఒక్కసారిగా భారీ పేలుడు జరిగింది. ఈ ప్రమాదంలో బాణసంచా పేలడంతో ఆ తయారీ కేంద్రం స్లాబ్ కూలిపోయింది. దీంతో దాని కింద పనిచేస్తున్న కార్మికులు కొందరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకొందరు భవనం కూలిన శిథిలాల కింద చిక్కుకున్నారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరగ్గా.. సమాచారం అందుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసులు, స్థానిక అధికారుల బృందాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడినవారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారుగుజరాత్‌లోని బనస్కాంతా జిల్లాలోని దీసా ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో ఈ ప్రమాదం సంభవించినట్లు ఆ జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ వెల్లడించారు.

# అనంతలో వైసీపీకి కదిరి, మడకశిరలో పట్టు

అనంతపురం, ఏప్రిల్ 1

కదిరి, మడకశిరలోనూ బలమైన నేతలు కావాలి– కేడర్‌ఉ మ్మడి అనంతపురం జిల్లాలో కదిరి, మడకశిర నియోజకవర్గాల్లో వైసీపీకి ఎంతో పట్టున్న ప్రాంతాలు. ఎక్కడైనా కూడా.. ఈ రెండు చోట్ల మాత్రం గెలిచి పరువు నిలుపుకునేది వైసీపీ. ఒక సెగ్మెంట్ లో మైనార్టీల ప్రాబల్యం ఎక్కువగా ఉంటే. మరొకటి ఎస్సీ రిజర్వు స్థానం. ఈ రెండు చోట్ల కూడా వైసీపీకి ఎంతో పట్టుండటంతో.. 2014లో గెలుపు ఈజీ అయ్యింది. 2024 వచ్చేసరికల్లా సీన్ రివర్స్ అయ్యింది.ముక్కూ మొహం.. తెలియని వారికి టికెట్లు ఇవ్వడంతో వారు ఓటమి పాలయ్యారు. తర్వాత కొన్నాళ్ల పాటు అంతా సైలెంట్ గా ఉన్నారు. ఓడిన తర్వాత ఎవరైనా ఇలాగే ఉ ంటారే అనుకున్నారు. కానీ ఎన్నికలు ముగిసి 11 నెలలు కావస్తున్నా.. ఇంత వరకూ ఎలాంటి ఉలుకూ పలుకు లేకుండా టైం పాస్ చేస్తున్నారట.వైసీపీ ఎంతో బలంగా ఉండే ప్రాంతమైన కదిరిలో కేవలం ఎన్నికల ముందొచ్చిన మక్బూల్.. ఓడిన తర్వాత ఆయన పార్టీ, కార్యకర్తలు, జనం అన్న మాటే మరచారట. తానేంటో తన వ్యాపారాలేంటో అన్నట్టుగా మారిపోయారట. దీంతో కార్యకర్తలు ఇదెక్కడి గొడవో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట.కదిరి వైసీపీ అభ్యర్థి మక్బూల్.. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కనీసం ఒక్క మాటంటే ఒక్క మాట అనరు. మీడియా ముందుకు అసలే రారు. ఇక సోషల్ మీడియాలో పొలిటికల్ పోస్టులు చూస్తే జీరో జీరో. ఇదెక్కడి ఘోరం? ఇలా చేస్తే ఇంత పట్టున్న ప్రాంతంలో పార్టీ నామరూపాల్లేకుండా పోదా? అంటూ వీరు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట.ఇలాంటి వారికసలు టికెట్లు ఇచ్చి మాత్రం ప్రయోజనమేంటి? ఈ బ్యాడ్ టైంలోనేగా కార్యకర్తల బాగోగులు చూడాల్సింది? ఇప్పుడేగా మాకు అండగా నిలవాల్సింది? అంటూ నిలదీస్తున్నారట. ఇకనైనా అధిష్టానం.. అభ్యర్థుల ఎంపిక విషయంలో కాస్త కళ్లు తెరిచి చూడాలన్న సూచనలు చేస్తున్నారట. పనిచేసేవాళ్లను గుర్తించి బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారట. ఈ దిశగా అధిష్టానానికి సంకేతాలను పంపుతున్నారటఇక మరో నియోజకవర్గం మడకశిర. ఇది ఎస్సీ రిజర్వుడు. ఇక్కడ వైసీపీ పెద్ద గొప్పగా కష్టపడకుండానే గత రెండు ఎన్నికల్లో గెలుస్తూ వచ్చింది. అందులోనూ ఇక్కడి టీడీపీకి సరైన అభ్యర్థి లేక పోవడంతో నల్లేరు మీద నడకే అయ్యింది. అయితే 2024లో నాటి అభ్యర్థి తిప్పేస్వామిని కాదని.. ఉపాధి హామీ కూలీ.. ఈరా లక్కప్ప కు టికెట్ కేటాయించింది. లక్కప్ప అప్పటి వరకూ నియోజకవర్గంలో ఒక సాధారణ ఓటరు. ఆర్థికంగా బలమైన వ్యక్తి కాక పోవడంతో.. తూతూమంత్రంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటికీ ఆయన పరిస్థితిలో ఏమంత మార్పులేదు. దీంతో జరగాల్సిన నష్టం జరిగిపోయిందంటున్నారు.ఒక పక్క మడకశిర కి ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. బలమైన రాజు ముందు లక్కప్ప తేలిపోతున్నారట. దీంతో ఇక్కడ కూడా బలమైన ఇంచార్జ్ అవసరముందని అంచనా వేస్తున్నారు. ఎంఎస్ రాజును ఢీకొట్టి నిలబడే నాయకుడుకావాలంటూ ఫ్యాను పార్టీ కేడర్ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారట.ఇటీవల బలహీనంగా ఉన్న శింగనమలలో బలమైన నేత సాకే శైలజానాథ్ ని పార్టీలో తీసుకున్నట్లు.. కదిరి, మడకశిరలోనూ సరిగ్గా ఇలాంటి నేతలకే అవకాశమివ్వాలని కోరుతున్నారట. మరి చూడాలి.. కార్యకర్తల మాట విని అధినేత జగన్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అన్న మాట వినవస్తోంది. కాటమరాయుడా కదిరీ నరసింహుడా అంతా నువ్వే చూస్కోవాలి. నీదే భారం తండ్రీ! అంటూ ఈ ప్రాంతానికే ప్రసిద్ధి చెందిన నరసింహస్వామిని మొక్కుతున్నారట.

# మళ్లీ వైసీపీలోనే పోసాని యాక్టివ్...?

కడప, ఏప్రిల్ 1,




పోసాని కృష్ణ మురళి ఇటీవల బెయిల్ పై విడుదలయ్యారు. అయితే విడుదలయ్యాన్న మాటే కానీ వారంలో రెండు రోజులపాటు ఆయన సిఐడి కార్యాలయంలో సంతకం పెట్టాలి. విచారణకు సహకరించాలని కూడా కోర్టు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇటువంటి తరుణంలో పోసాని కృష్ణ మురళి పై ఇప్పట్లో కేసులు ముగిసినట్లు కనిపించడం లేదు. అయితే రిమాండ్ నుంచి బయటకు వచ్చిన పోసాని కృష్ణమురళి చాలా నీరసంగా కనిపించారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను చూసి కన్నీటి పర్యంతం అయ్యారు. అయితే తాజాగా ఆయన ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి యాక్టివ్ అయ్యేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం రాజకీయ మద్దతు లేనిదే తన కేసుల విషయంలో ఇబ్బందికర పరిస్థితులు తప్పవని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ కావడమే ఉత్తమం అన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పోసాని కృష్ణ మురళి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో స్పందించేవారు. ఒకానొక దశలో ఆయన సాక్షిలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక కార్యక్రమానికి హోస్ట్ గా కూడా సిద్ధపడ్డారు. అందుకు సంబంధించి ప్రమోషన్ వర్క్ కూడా జరిగింది. అయితే ఇంతలో ఏమైందో ఏమో కానీ.. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రకటించారు పోసాని. ఇకపై రాజకీయాలు మాట్లాడనని కూడా తేల్చి చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం నుంచి ఎదురయ్యే కేసులకు భయపడి పోసాని అలా చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం ఆయనపై వెనక్కి తగ్గలేదు. వరుసగా కేసులు నమోదు చేసి ఉక్కిరిబిక్కిరి చేసింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు దారుడుగా ఉండేవారు పోసాని కృష్ణ మురళి. 2014 పార్టీ ఆవిర్భావం నుంచి జగన్ నాయకత్వాన్ని సమర్థించారు. అంతకుముందు ప్రజారాజ్యం పార్టీలో పని చేశారు పోసాని కృష్ణ మురళి. ఆ పార్టీ తరపున పోటీ చేశారు కూడా. అయితే పిఆర్పి కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత రాజకీయాలనుంచి తప్పుకున్నారు. మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ వాయిస్ను బలంగా వినిపించారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పోసాని కృష్ణమురళికి ఏపీ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్గా అవకాశమిచ్చారు జగన్. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది సినీ నటులు మద్దతు తెలిపిన.. పోసాని స్థాయిలో ఎవరికి కీలక పదవులు లభించలేదు.అయితే వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు పోసాని కృష్ణ మురళి. ఎవరైనా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తే తిప్పికొట్టేవారు. ఈ క్రమంలోనే చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లోనే ఇవి వివాదానికి దారి తీసాయి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో పోసానిపై ఎటువంటి చర్యలు లేకుండా పోయాయి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోసాని చుట్టు కేసులు నడిచాయి. దాదాపు 26 రోజుల పాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే తాను దేనికి భయపడ్డారో.. అది జరిగిపోయింది. కేసులు కూడా ఎదురయ్యాయి. కనీసం ఈ కేసుల నుంచి బయటపడేందుకైనా రాజకీయ మద్దతు అవసరం. అందుకే ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రీ ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# మెట్రో... అడుగులు

విజయవాడ, ఏప్రిల్ 1

విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు అధికారులు సిద్ధమవుతున్నారు. మరో వారం రోజుల్లో విజయవాడ మెట్రో ప్రాజెక్టు భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు తొలిదశలో కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ నిర్మాణం చేపట్టనున్నారు.



కారిడార్ 1ఏ కింద గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకూ మెట్రో నిర్మించనున్నారు. కారిడార్ 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టు మొదటి దశలో 38.40 కి.మీ మేర మెట్రో నిర్మాణం జరగనుంది. ఇందుకోసం రూ.11,009 కోట్లు ఖర్చవుతాయని ప్రాథమికంగా అంచనా వేశారు. భూసేకరణకు గానూ రూ.1,152 కోట్లు ఖర్చవుతాయని అంచనా. అయితే భూసేకరణకు అయ్యే మొత్తాన్ని ఏపీ ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది.విజయవాడ మెట్రో ప్రాజెక్టులో భాగంగా చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ నిర్మాణానికి సుమారుగా 82.66 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లా పరిధిలో 11.71 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే ఈ 82 ఎకరాల భూసేకరణకు త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయాలని యోచిస్తున్నారు. అయితే మెట్రో లైన్ కోసం సేకరించే ఈ 82.66 ఎకరాల భూమిలో.. రైల్వే వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన స్థలం 1.03 ఎకరాల వరకు ఉంది. అలాగే ఏపీ ప్రభుత్వానికి 4.86 ఎకరాల భూమి ఉంది. మిగతా 76.77 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తులది.. వీరి నుంచి భూమిని సేకరించాల్సి ఉందిమరోవైపు విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి రామవరప్పాడు చౌరస్తా నుంచి గన్నవరం వరకు జాతీయ రహదారి మీదుగా మెట్రో లైన్ రానుంది. అయితే ఈ రూట్లో ఫ్లైఓవర్ కూడా నిర్మిస్తున్నందున.. ఒక ఫ్లైఓవర్‌పైన మరో ఫ్లైఓవర్.. దానిపైన మెట్రో ఇలా డబుల్ లైన్‌లో రానున్నాయి. ఈ నేపథ్యంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, మెట్రో కలిసి ఒకేసారి ప్లాన్ రూపొందించనున్నాయి. మరోవైపు విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులను ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్‌స్ట్రక్షన్ మోడల్‌లో చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టు డిజైన్ల తయారీకి గుజరాత్, చెన్నై మెట్రో ప్రాజెక్టుల్లో అనుభవం ఉన్న రిటైర్డ్ ఆఫీసర్ల సేవలు వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## గ్రామాల్లో పర్సంటేజీల పంచాయితీలు

మహబూబ్ నగర్, ఏప్రిల్ 1,

పంచాయతీలలో పక్కగా రోడ్ల తో పాటు ఇతర నిర్మాణాలను పక్కాగా కాంట్రాక్టర్లతో చేపించేందుకు ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయ డం జరిగింది. కాగా అధికార యంత్రాంగం ఆ శాఖ ఎందుకు ఉందో అనే విషయాన్ని మర్చిపోయినట్లు కనిపిస్తుంది.ప్రతి పనికి ఓ పర్సెంటేజీ అధికారి హోదాన్ని బట్టి అంతర్గంగానే పర్సంటేజీ వర్గం కొనసాగు తుందని ఆరోపణలు బలంగా ఉన్నాయి. పనులు చేయించడంలో పర్సంటేజీలు తీసుకుంటున్నట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్లు చేస్తున్న పనులను చూస్తే పర్సంటేజ్ లో ఉన్నందుకే ఈ పనులు ఇలా నాసిరకంగా ఉన్నాయని ఆలోచన మనకు తప్పదు.నిబంధనలో 100% పాటించకపోయిన పరవాలేదేమో కనీస నిబంధనలు పాటించిన వేసిన సిసి రోడ్లతోపాటు నిర్మించిన బిల్డింగులు కూడా నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. నామమాత్రంగా పర్యవేక్షణ చేయడం ద్వారా నిర్మాణంలో నాణ్య త లోపిస్తుంది. అధికారులు పర్యవేక్షణ తగ్గింది.. పనులు చేయకంటే ముందే ఆ పనులకు ఉపయోగిస్తున్న సిమెంటు, కంకర, ఇసుకలతో ట్యూబ్ టెస్ట్ చేయవలసి ఉం టుంది.దాదాపు 15 రోజులపాటు ఈ టెస్ట్ కి సంబంధించి పూర్తిస్థాయిలో పరిశీలన చేసిన తర్వాత 80 క్వాలిటీ ఉన్నట్లు తేలాలి. అప్పుడే నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకు ఉపయోగించి నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరం ఉ ంటుంది. కాగా అవేవీ ఇక్కడ పట్టవు. అధికారులకు ఈ టెస్టులు చేయడమే మర్చిపోయారు..కేవలం నమామాత్రంగా పర్యవేక్షణ చేస్తూ పనులు చేశారా ? బిల్లులు మంజూరు చేసామా ? మళ్లీ కొత్త పని వచ్చిందా మరో కాంట్రాక్టుకు ఇచ్చామా ? అది పూర్తయిందా ? ఈ విధానంతోనే యేండ్ల తరబడి సిసి రోడ్లతో పాటు వివిధ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్నాయి.

అసలు నిబంధనలు ఎందుకు ఉన్నట్టు...?

ఒక్క క్షణం ఆలోచించండి... ప్రతినెల ఒక సామాన్యుడు నల్ల బిల్లు కట్టకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికార యంత్రాం గం కోట్లాది రూపాయలు దుర్వోగం అవుతున్న ఎందుకు నిర్లక్ష్య ధోరణి కనిపిస్తుందో ఆలోచించండి. తప్పు ఎక్కడ జరుగుతుంది ? ఎందుకు జరుగుతుంది..?ఇలా నాణ్యత లేని సిసి రోడ్లు వేసి బిల్లులు మంజూరు చేసి తీరా అది గ్రేస్ పీరియడ్ కాకముందే వేసిన సిసి రోడ్డు పోయినప్పటికీ కూడా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఉన్నత అధికారులు, సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తేనే ప్రభు త్వం లక్షలను .. ప్రజలు పెట్టుకున్న నమ్మకాలను నిజం చేసే అవకాశాలు మెండుగా ఉ ంటాయి.

– ఎవరు బాధ్యులు...?

పర్యవేక్షణ చేయవలసిన పంచాయతీరాజ్ శాఖ సిసి రోడ్లతో పాటు ఇతర నిర్మాణ పనులలో అంతంత మాత్రమే పర్యవేక్షణ చేస్తుంది. క్వాలిటీ కంట్రోల్ అనుమతులు కూడా కొన్ని విభాగాలలో ప్రైవేట్ వారికి సైతం ఇవ్వడం జరిగింది. ఎవరి లెక్క వారు తీసుకొని ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తే నష్టపోయేది జనమే.. జనం చెల్లించిన పన్ను రూపకంగా వచ్చిన డబ్బులు.. ఇలా ప్రతి అంశంలోనూ ప్రజలకు నాణ్యతగా అందవలసిన పనులు అందడం లేదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.నియోజకవర్గంలో ఇటీవల సిసి రోడ్లు వివిధ పనులు వేగవంతంగా జరిగాయి. సంబంధిత అధికారులతో కాంట్రాక్టర్లు పర్సంటేజ్ లకు సంబం ధించి అంతర్గేంగా గొడవకు దారి తీసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇకనైనా ఉన్నత అధికార యంత్రమైన కనీసం నెలలో ఒక్కసారైనా గ్రేస్ పీరియడ్ పూర్తి చేసుకున్న సిసరులను పరిశీలించి బాధ్యతలపై చర్యలు తీసుకుంటే వేస్తున్న రోడ్లు నాణ్యతగా వేసే అవకాశం ఎంతైనా ఉందని ప్రజలు చెబుతున్నారు. శాఖ పరిధిలో సిసి రోడ్లు, వివిధ బిల్డింగ్ నిర్మాణం చేపట్టినప్పటికీ ఎక్కడ కూడా కాంట్రాక్టర్ నుంచి పర్సం టేజీలు తీసుకునే పరిస్థితి లేదు. ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నాం. నా పరిధిలో ఒక ఫైల్ కూడా పెండింగ్ పెట్టను. అలా పెడితే పర్సంటేజ్ కోసమే ఆపినట్లు తెలుస్తుంది.నా కింది స్థాయి అధికారులు ఎవరైనా ఎక్కడైనా ఇబ్బందులు పెడితే నా దృష్టికి రావాలి. అలా వస్తే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కాంట్రాక్టర్ నుంచి పర్సంటేజ్ తీసుకొని పనులు నాణ్యత లేకుండా చేయవలసిన అవసరం లేదు. ప్రతి పనిలోనూ నాణ్యతను పాటిస్తున్నాం.

నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ, మహబూబ్ నగర్ జిల్లా

## విశాఖలో తాజ్ వరుణ్ గ్రూప్....

విశాఖపట్టణం, ఏప్రిల్ 1,

ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా విశాఖపట్టంనగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు ఏపీ మంత్రి నారా లోకేష్ . విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరుణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించనున్న అత్యాధునిక హోటల్, ఆఫీస్ టవర్ కు తన తల్లి, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరితో కలిసి నారా లోకేష్ భూమిపూజ చేశారు. వైజాగ్ ఎప్పుడూ మా మనసుకు దగ్గరగా ఉంటుందన్నారు. హోటల్ కు సంబంధించిన బ్రోచర్లను సైతం మంత్రి లోకేష్ విడుదల చేశారు. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ దేశం మొత్తానికి ఐకానిక్‌గా నిలవనున్నాయని ఆకాంక్షించారు. నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. ఏపీలో బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడు. దాంతో పాటు బ్రాండ్ వైజాగ్ కూడా తిరిగొచ్చింది. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని నిశ్చయించుకుంది. గత 10 నెలల చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో పరిశ్రమలల్లో విశ్వాసాన్ని పెంపొందించాం. వైకాప కాలంలోనే ఏపీని తిరిగి గాడిలో పెట్టగలిగామని' నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ ఎండీ వరుణ్‌దేవ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, అనిత, విశాఖ ఎంపీ శ్రీభరత్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్స్ పై పోరాటం...

హైదరాబాద్, ఏప్రిల్ 1,

బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేశారని పలువురు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ పై తెలంగాణ పోలీసులు కేసులు నమోదు చేశారు. వీరిలో కొంతమంది విచారణకు హాజరయ్యారు.. మరి కొంతమంది విదేశాలకు వెళ్లిపోయారు. విచారణకు హాజరైన వారి స్టేట్మెంట్లను పోలీసులు రికార్డు చేసుకున్నారు.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ చాలామంది తమ బెట్టింగ్ యాప్స్ కు అనవసరంగా ప్రమోషన్ చేసామని.. అందులో ఉన్న అసలు విషయాలు మాకు తెలియవని పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసిన వారిపై తెలంగాణ పోలీసుల కంటే ముందు సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్, టూరిస్ట్ వ్లాగర్ నా అన్వేషణ అన్వేష్ ఒక యుద్ధమే ప్రకటించాడు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేస్తున్న సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశాడు. ఆ మధ్య తెలంగాణ ప్రాంతానికి చెందిన భయ్యా సన్నీ యాదవ్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన నా అన్వేషణ అన్వేష్.. సినీ కమెడియన్ అలీని కూడా వదలలేదు. అలీపై నా అన్వేషణ అన్వేష్ తీవ్రస్థాయిల విమర్శలు చేశాడు. వందల సినిమాలు చేసిన వ్యక్తి డబ్బుల కోసం కక్కుర్తి పడి ఇలాంటి యాప్స్ కు ప్రమోషన్ చేయడం ఏంటని మండిపడ్డాడు. ఇప్పుడు తాజాగా ఒకప్పటి టీవీ యాంకర్.. తీన్మార్ వార్తలు తో ప్రాచుర్యం పొందిన సావిత్రి అలియాస్ శివ జ్యోతి పై విమర్శలు చేయడం మొదలుపెట్టాడు..సావిత్రి అలియాస్ శివ జ్యోతి ఒకప్పుడు ఓ చానల్లో తీన్మార్ వార్తలకు ప్రజెంటర్ గా వ్యవహరించేది.. ఆ తర్వాత కొంతకాలానికి మరో ప్రముఖ ఛానల్లోకి వెళ్లిపోయింది. అనంతరం ఆమెకు సోషల్ మీడియాలో విపరీతమైన పాపులారిటీ వచ్చింది. బిగ్ బాస్ టీవీ షోలో కూడా పాల్గొంది. రీచ్ పెరగడంతో సోషల్ మీడియాలో కూడా విపరీతమైన హైప్ వచ్చింది. సొంతంగా వీడియోలు చేయడం మొదలుపెట్టింది. భర్త గంగూలితో కలిసి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వీడియోలను వ్లాగ్ రూపంలో తన యూట్యూబ్ ఛానల్ లో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అలియాస్ బిఆర్ఎస్ కు అనుకూలంగా ప్రచారం చేసింది. గులాబీల జెండాలమ్మ అనే పాటకు డ్యాన్స్ చేసి సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. అయితే శివ జ్యోతి ఆ మధ్య కొన్ని బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేసింది. అయితే వాటినే ఇప్పుడు నా అన్వేషణ అన్వేష్ ప్రధానంగా ప్రశ్నిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ కు ప్రమోషన్ చేయడం వల్లే శివ జ్యోతి భారీగా సంపాదించారని.. హైదరాబాదులో ఖరీదైన ప్లాట్ ఉందని.. మహబూబ్ నగర్ జిల్లాలో హైవే పక్కన భూమి కూడా కొనుగోలు చేశారని.. నా అన్వేషణ అన్వేష తన వీడియోలో ఆరోపించాడు.. అయితే నా అన్వేషణ అన్వేష్ చేసిన వ్యాఖ్యలను కొంతమంది సమర్థిస్తుండగా.. మరి కొంతమంది విమర్శిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రభుత్వం నిషేధిస్తే.. సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ ఎందుకు ప్రచారం చేస్తారని ప్రశ్నిస్తున్నారు. ముందుగా ప్రభుత్వాన్ని నిలదీయాలని.. ఆ తర్వాతే సోషల్ మీడియా ఇన్ ఫ్లూ యన్సర్స్ జోలికి రావాలని సూచిస్తున్నారు. " వారేం అన్యాయం చేయలేదు. ఇంకొకరిని మోసం చేయలేదు. తమకు ఉన్న పాపులారిటీ కి తగ్గట్టుగానే మాట్లాడారు. బెట్టింగ్ లో పాల్గొనాలని.. డబ్బు ఇందులో పెట్టాలని చెప్పలేదు కదా అని" నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయం.

కమాన్ పూర్,

కమాన్ పూర్ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయమని మాజీ ఎంపీపీ వాలీబాల్ మాజి ఆటగాడు మల్యాల రామ్ చంద్ర గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. గత రెండు రోజులుగా కొనసాగిన ఇందులో సుమారు పది జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్ లో పాలకుర్తి మండలం లోని భామల నాయక్ తండ జట్టు గెలుపొందగా రన్నరప్ గా కమాన్ పూర్ మండలంలోని పేరాపల్లి జట్టు నిలిచింది. వీరికి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. గెలిచిన జట్టుకు మాజీ ఎంపీపీ పోలేటి మారుతి 5000 రూపాయలను అలాగే రన్నర్ ఆఫ్ జట్టుకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగ్ సత్యం గౌడ్ 3000 రూపాయలను అందజేశారు.

సెమీ ఫైనల్ లో ఓడిపోయిన రెండు జట్లకు 2000 రూపాయల చొప్పున అలాగే ఉత్తమ క్రీడాకారులకు 500 చొప్పున సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రంలో చాలా రోజుల తర్వాత వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని దీని నిర్వహించిన సుభాష్ యూత్ క్లబ్ సభ్యులను కొని ఆడారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడలు నిర్వహించి క్రీడాకారులను వెలిక్కి తీయాలని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలిపిదేయంగా పనిచేయాలని కోరారు. అలాగే ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ ఆటగాడు నల్లవెల్లి శంకర్, అలవేన లక్ష్మీరాజనీ, మచ్చగిరి రాము, వెంగలి తిరుపతి, సుభాష్ యూత్ సభ్యులు అధ్యక్షుడు చీదురాల అజయ్,పంజా సాయిరాం గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, నరేష్, పెండ్యాల అమరేశ్వర్, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలలో లో సన్నబియ్యం పంపిణీ కాంగ్రెస్ వర్గాల ఘర్షణ

సూర్యాపేటమునగాల మండలం, రేపాల లో.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇరువర్గాల ఘర్షణ జరిగింది. పాత కాంగ్రెస్.. కొత్త కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చేలరేగింది. కొబ్బరికాయ కొట్టి సన్నబియ్యం ప్రారంభించే విషయంలో ముందు మేమంటే మేమంటూ ఫోటోలు దిగే క్రమంలో ఘర్షణ జరిగింది.

# ప్రజాస్వామ్యం వద్దు...రాచరికమే ముద్దు

ఖట్మాండూ

ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా ఉండిన నేపాల్లో ఇప్పుడు రాచరిక వ్యవస్థను పునరుద్ధరించాలన్న డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. రాచరికాన్ని పునరుద్ధరించాలని, తమ రాజు జ్ఞానేంద్ర షా తిరిగి రావాలని కోరుతూ నేపాల్ ప్రజలు కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రాజధాని ఖత్మాండూ వీధుల్లో వేలాది మంది రోడ్లపైకి వస్తున్నారు. కొన్నేళ్లుగా దేశంలో కొనసాగుతున్న రాజకీయ అస్థిర పరిస్థితులతో విసిగిపోయామని, తమకు మిగిలివున్న ఆప్షన్ 'రాజు తిరిగి రావడమే..' అని ఆందోళనకారులు నినదిస్తున్నారు. నేపాల్లో దాదాపు రెండున్నర శతాబ్దాల పాటు కొనసాగిన రాచరిక పాలన 2008లో అంతమై.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అనంతరం కాలంలో రాజకీయ అస్థిరత కారణంగా అనేక ప్రభుత్వాలు మారాయి. రాజు జ్ఞానేంద్ర దిగిపోయిన తర్వాత ప్రజలు 17 ఏళ్లలో 13 ప్రభుత్వాలను చూశారు. సంస్కరణలను అమలు చేయడానికి లేదా స్పష్టమైన దార్శనికత చూపేందుకు ఏ ప్రభుత్వం కూడా పదవీ కాలం చివరి వరకు కొనసాగలేదు. అవినీతి కుంభకోణాలు ఎక్కువయ్యాయి.రెండు శతాబ్దాలకు పైగా నేపాల్‌ను షా వంశీకులే పాలించారు. అయితే మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారులతో కుదిరిన ఒ ప్పందం ఫలితంగా 2008లో నేపాల్‌ను హిందూ రాజ్యంనుంచి లౌకిక సమాఖ్య గణతంత్ర రాజ్యంగా మారుస్తూ ప్రత్యేకంగా ఎన్నికైన జాతీయ అసెంబ్లీ 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను రద్దు చేసింది. 1996నుంచి 2006 మధ్య కాలంలో మావోయిస్టుల తిరుగుబాటు కారణంగా 17 వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.రాజ్యాంగ వ్యవస్థ అయితే రద్దయింది కానీ అప్పటినుంచి నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. బలహీన సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు కావడం, కొన్ని నెలల్లోనే కూలిపోవడం పరిపాటిగా మారిపోయింది. 2008నుంచి ఇప్పటివరకు 13 ప్రభుత్వాలు మారాయి. అయినా రాజకీయ స్థిరత్వం ఏర్పడలేదు. మరోవైపు నేతల్లో రాజకీయ అవినీతి పెచ్చుమీరింది. దీంతో దేశ ప్రజలలో ఇప్పటి ప్రభుత్వాలపై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఫిబ్రవరి19న ప్రజాస్వామ్య దినోత్సవం సందర్భంగా చిట్టచివరి రాజు జ్ఞానేంద్ర షా ప్రజలనుంచి మద్దతు కోరడం ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది.దీని తర్వాత దేశంలో ఆందోళనలు హిం సాత్మకంగా మారాయి. తాజాగా శుక్రవారం జరిగిన హింసలో ఒక జర్నలిస్టు సహా ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఆందోళనకారు లు దుకాణాలను దోచుకోవడంతో పాటు పలు వాహనాలకు నిప్పుపెట్టా రు. ఈ హింసాయుత ఘటనలకు జ్ఞానేంద్ర షానే కారణమని ఆరోపిస్తూ ప్రభుత్వం ఆయనను అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని కేపీ ఓలి అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షించారు. ఖాట్మండులో చోటు చేసుకుంటున్న హింసాయు త ఘటనల కారణంగా త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు కూడా.నేపాలీ ప్రజలు తిరిగి రాజరిక వ్యవస్థను కోరుకోవడం వెనుక అనేక కారణాలున్నాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. 2001లో నేపాల్ రాజకుటుంబానికి చెందిన రాజు బీరేంద్ర, రాణి ఐశ్వర్య, ఆ కుటుంబానికి చెందిన మరో ఎనిమిది మంది దారుణంగా మూకుమ్మడి హత్యకు గురి కావడం ఆ దేశ చరిత్రలో పెద్ద మలుపు. యువరాజు దీపేంద్ర తాను కోరుకున్న యువతిని వివాహమాడడానికి కుటుంబం వ్యతిరేకత కాణంగా ఆగ్రహంతో అందరినీ చంపేసి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో జ్ఞానేంద్ర షా నేపాల్‌కు రాజయ్యారు. అయితే నేరుగా ప్రభుత్వంపై కంట్రోల్ సాధించడం కోసం 2005లో పార్లమెంటును రద్దు చేసి ఎమర్జెన్సీ విధించడమే ఆయన అధికారచ్యుతికి దారి తీసింది.రాజరిక పాలనను ముగింపు పలకాలంటూ 2006 ఏప్రిల్‌లో ఏడు పార్టీల నేతృత్వంలో 'జన ఆందోళన' పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చెలరేగాయి. దీంతో ఒత్తిడికి తలొగ్గిన జ్ఞానేంద్ర పార్లమెంటును పునరుద్ధరించారు. 2008లో పుష్పకుమార్ దహల్ ప్రచండ నేతృత్వంలోని మాజీ మావోయిస్టు తిరుగుబాటుదారుల ఆధిక్యత ఉన్న కొత్తగా ఎన్నికైన రాజ్యాంగ అసెంబ్లీ రాచరి క వ్యవస్థ రద్దుకు అనుకూలంగా ఓటు వేయడంతో నేపాల్ ఫెడరల్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ఏర్పడింది. రాజరిక వ్యవస్థలో నేపాల్ ప్రజలు వాస్తవా నికి సుఖ సంతోషాలతోనే ఉండేవారని చెప్పాలి. పాలకులు భారత ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలను కలిగి ఉండేవారు. అయితే మా వోయిస్టులు తిరుగుబాటు చేయడం మొదలైనప్పటినుంచీ దేశం పేదరికంలోకి జారుకుంది. అప్పటివరకు పర్యాటకులకు స్వర్గధామంగా ఉండిన నేపాల్ క్రమంగా ఆర్థిక సంక్షోభంలోకి జారుకుంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలేవీ నెరవేరకపోవడంతో తిరిగి రాజరిక వ్యవస్థ రావాలన్న డిమాండ్ బలపడుతూ వచ్చింది. అదే ప్రస్తుత అశాంతికి దారితీసింది. జ్ఞానేంద్రకు పెరుగుతున్నమద్దతు తిరిగి రాచరిక వ్యవస్థ ఏర్పాటుకు దారి తీస్తుందా అన్న ప్రశ్నకు మాత్రం సరైన సమాధానం లేదు.

# హెచ్ సీఏ వర్సెస్ ఎస్ ఆర్ హెచ్

హైదరాబాద్, ఏప్రిల్ 1

హెచ్ సీఏ వర్సెస్ ఎస్ ఆర్ హెచ్. ఇది క్రికెట్ అభిమానులకు కాస్త కష్టంగా ఉండొచ్చు కానీ.. రియాల్టీలో మాత్రం ఇదే జరుగోతంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ? సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య ఫ్రీపాస్ విషయంలో పెద్ద ఎత్తున వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. అసలు వివాదమేంటో చూస్తే.. హెచ్ సీఏ అధికారులు ఉచిత టికెట్ల కోసం బెదిరింపులు, ఒత్తిడి చేస్తున్నారని, గత రెండేళ్లుగా ఈ సమస్యలు కొనసాగుతున్నాయని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. మార్చిన 27న కూడా గొడవ జరిగినట్లు తెలుస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా హెచ్ సీఏ ఫ్రీపాస్‌ల విషయంలో గొడవ చేసిందని.. మ్యాచ్‌కు ముందు ఒక కార్పొరేట్ బాక్స్‌ను హెచ్ సీఏతాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. ఇలాంటి గొడవలు కంటిన్యూ అయితే.. తమ హోమ్‌గ్రౌండ్‌ను వేరే వేదికకు తరలిస్తామని ఎస్ ఆర్ హెచ్ వార్నింగ్ ఇస్తోంది. ఈమేరకు హెచ్ సీఏ కు మెయిల్ కూడా పంపినట్లు సమాచారం. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి, బీసీసీఐకు కూడా ఫిర్యాదు చేస్తామని ఆ మెయిల్‌లో ఎస్ ఆర్ హెచ్ హెచ్చరించినట్లు వార్తలొచ్చాయి.కానీ హెచ్ సీఏ వెర్షన్ మరోలా ఉంది. అసలు ఫ్రీపాస్‌ల విషయంలో తామెవరినీ బెదిరించలేదని.. ఎస్ ఆర్ హెచ్ నుంచి ఎలాంటి అధికారిక ఈ-మెయిల్ రాలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదంటోంది. అసలు ఈ-మెయిల్ నిజంగా లీక్ అయిందా? లేక ఎస్ ఆర్ హెచ్ దీన్ని బహిర్గతం చేసి హెచ్ సీఏ పై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేసిందా? అన్న ప్రశ్నలూ తలెత్తుతున్నాయి. అయితే ఇవన్నీ ఫేక్ మెయిల్స్ అన్నది హెచ్ సీఏ వాదన. మామూలుగా హెచ్ సీఏ తో ఒప్పందం ప్రకారం స్టేడియం సామర్థ్యంలో 10%.. అంటే సుమారు 3,900 టికెట్లు ఉచితంగా ఇస్తున్నారు. ఇందులో ఈ12ం కార్పొరేట్ బాక్స్‌లో 50 సీట్లు ఉన్నాయి. కానీ ఈ సీజన్‌లో ఆ బాక్స్ సామర్థ్యం 30 సీట్లేనని, అదనంగా 20 సీట్లు మరో బాక్స్‌లో ఇవ్వాలని కోరింది.ఎస్ ఆర్ హెచ్ ఈ అదనపు డిమాండ్‌ను నిరాకరించడంతో, హెచ్ సీఏ మార్చి 27న లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్ రోజున ఈ3 బాక్స్‌ను తాళం వేసిందని, అదనపు టికెట్లు ఇవ్వకపోతే తెరవమని బెదిరించిందని ఎస్ ఆర్ హెచ్ ఆరోపిస్తోంది. గత రెండేళ్లుగా ఇలాంటి సమస్యలు కొనసాగుతున్నాయని, ఇక సహించలేమని ఎస్ ఆర్ హెచ్. హెచ్ సీఏ ట్రెజరీకి మెయిల్ చేసిందన్నవార్తలు వచ్చాయి.నిజంగా ఎస్ ఆర్ హెచ్ ఆరోపణల్లో వాస్తముండి.. హెచ్ సీఏ టార్చర్ పెడుతుంటే.. ఎస్ ఆర్ హెచ్ హోమ్‌గ్రౌండ్‌ను వీడే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు పెద్ద దెబ్బ. ఇది కేవలం క్రికెట్ సమస్యగానే కాదు..హైదరాబాద్ ఇమేజ్‌పైనా ప్రభావం ఉండే అవకాశం ఉంది. ఎఖఆ జట్టును కోల్పోవడం అంటే అటు ప్రభుత్వానికి.. హెచ్ సీఏ సామర్థ్యానికి పెద్ద తలవొంపే. ఎ హబ్‌గా పేరున్న హైదరాబాద్‌కు ఇది బిగ్ బ్లండర్ మెస్టేక్. ఎస్ ఆర్ హెచ్ ఈ విషయాన్ని బీసీసీఐ తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పింది. బోర్డు జోక్యం చేసుకుంటే, హెచ్ సీఏ పై కఠిన చర్యలు తీసుకోవచ్చు. లేకపోతే ఎస్ ఆర్ హెచ్ కి తాత్కాలికంగా విశాఖపట్నం వంటి వేరే వేదికను కేటాయించవచ్చు.అందుకే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్ ఆర్ హెచ్ కు మద్దతుగాహెచ్ సీఏ కు వార్నింగ్ ఇచ్చారు. ఫ్రీ పాసుల విషయంలో సన్ రైజర్స్‌ను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ సీఏ పై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తెలంగాణ సర్కార్ సీరియస్ కావడంతో.. హెచ్ సీఏ ఓ సుదీర్ఘ వివరణ ఇచ్చింది. హెచ్ సీఏ పై గతంలోనూ అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. విద్యుత్ బిల్లుల విషయంలోనూ వివాదాల్లో చిక్కుకుంది. ఇప్పుడు ఫ్రీపాస్ వివాదం. మరి ఈ వివాదం ఎటు తిరిగి ఎటు పోతుందోనన్న ఆందోళన అటు క్రికెట్ అభిమానుల్లో కనిపిస్తోంది. మరి చూడాలి..ఇష్యూ చినిగి చాటవకుండా..నాలుగు గోడలమధ్యే పరిష్కారమవుతుందా.. అన్నది.

# కాంగ్రెస్ పరువు మళ్లీ పాయె

హైదరాబాద్, ఏప్రిల్ 1

కానీ నేటి కాలంలో రాజకీయ నాయకులు ఏమాత్రం తగ్గడం లేదు. పోటాపోటీగా విమర్శలు చేసుకుంటున్నారు. హో రాహోరిగా తిట్టుకుంటున్నారు. మరీ దారుణంగా వ్యక్తిగత విషయాలను కూడా బయట పెట్టుకుంటున్నారు. దీనివల్ల రాజకీయాలు అంటేనే ఏవగింపు కలుగుతున్నది. రాజకీయ నాయకులు అంటేనే చులకన భావం ఏర్పడుతోంది. అయితే సోషల్ మీడియా వినియోగం విపరీతంగా ఉన్న నేటి రోజుల్లో.. బూతులకు కొదవలేదు. అడ్డగోలుగా మాట్లాడే మాటలకు కొదవలేదు. అందువల్లే నాయకులు తగ్గేది లేదు అన్నట్టుగా బూతులు మాట్లాడుకుంటున్నారు. గురివింద తన నలుపు తాను ఎరగదన్నట్టుగా.. ఒకరి బూతులను మరొకరు మీడియా సమావేశంలో పెట్టుకుంటూ.. తాము సుద్దపూసలమని చెప్పుకుంటున్నా.కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకరుల సమావేశం నిర్వహించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు ఎన్నిసార్లు బూతులు తిట్టారో.. ఎన్నిసార్లు విమర్శించారు వివరించే ప్రయత్నం చేశారు వెంకట్. అందులో భాగంగా ట్యాబ్ లో స్టోర్ చేసిన కేటీఆర్ మాటలను వీడియోల రూపంలో చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను కూడా మీడియా ప్రతినిధులకు బల్మూరి వెంకట్ వినిపించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం బల్మూరి వెంకట్ మాట్లాడిన మాటలలో కొన్నిటిని మాత్రమే సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. కేటీఆర్ అన్న మాటలు వినిపించబోయి.. రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటల తాలూకూ వీడియోలను చూపించారని ప్రచారం చేయడం ప్రారంభించింది. నేటి సోషల్ మీడియా రోజుల్లో నిజం కంటే అబద్దానికే ప్రచారం ఎక్కువ. అబద్దానికే రీచ్ ఎక్కువ కాబట్టి అలానే జరుగుతోంది. కానీ ఇక్కడ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం రెస్పాండ్ అయ్యే సమయంలో పే జరగాల్సిన నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసుకోవాలి. ఇలాంటి కౌంటర్లకు రీకౌంటర్ కూడా ఇవ్వాలి. లేకపోతే అబద్ధాలే నిజమైపోతాయి. అసత్యాలే యదార్థాలుగా మారిపోతాయి. తర్వాత గొంతు చించుకొని విలేకరుల సమావేశం నిర్వహించినా పెద్దగా ఉపయోగముండదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. " కేటీఆర్ చేసిన విమర్శలకు సంబంధించిన వీడియోను ముందుగా వెంకట్ మీడియా ప్రతినిధులకు చూపించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వినిపించారు. కానీ ఇక్కడ సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి అనుకూల ట్విట్టర్ ఐడీలలో రేవంత్ మాట్లాడిన మాటలు మాత్రమే ప్రధానంగా చూపించారు. తద్వారా కేటీఆర్ చేసిన విమర్శలకు బదులుగా రేవంత్ రెడ్డి మాట్లాడిన బూతులోనే కాంగ్రెస్ నాయకులు మీడియా ప్రతినిధుల సమక్షంలో చూపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన వ్యవహార శైలి మార్చుకోవాలి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారు.. ఇలాంటి వాటివల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుంది. అందువల్లే రీకౌంటర్ ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని" రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

====================

# రేఖిల చేనులో ఉద్రిక్తత

## వైసిపి కార్యకర్తపై హత్యాయత్నం

తిరుపతిరామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుపల్లి పంచాయతీ, రేకల చేను గ్రామంలో వైసిపి కార్యకర్తపై హత్యాయత్నం జరిగింది. దాంతో ముందస్తు గొడవలు జరగకుండా డి.ఎస్.పి ఆధ్వర్యంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసారు. వైసీపీ కార్యకర్త భూపతి రెడ్డి ఆరుబయట నిద్రిస్తుండగా ఐదుగురు వ్యక్తులు దాడి చేసినట్లు బాధిత కుటుంబం చెబుతోంది. పోలీసులు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. బాధితుడిని 108 వాహనంలో రుయా ఆసుపత్రి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. బాధితుడు ఇంటి వద్ద చేరుకున్న డీఎస్పీ ప్రసాద్ బాబు గ్రామస్తులను విచారించారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు చంద్రగిరి సుబ్బరామిరెడ్డి,తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు , సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసారు.

# తెలంగాణ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం

హైదరాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకంగా మారిన ఉస్మానియా యూనివర్సిటీ పోరాటాలు అందరికీ తెలిసిందే. ఓయూ కేంద్రంగా ఏళ్లతరబడి విద్యార్దులు చేసిన నిరసనలు ,ఆందోళనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనే కదిలించిన ఘటనలు తెలిసిందే. అంతెందుకు తెలంగాణ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటూ అప్పట్లో చేసిన ప్రకటనతో ఓయూ ఒక్కసారిగా భగ్గుమంది. ఆ మంటలు ఏకంగా కేంద్ర నిర్ణయాన్ని పునరాలోలించే పరిస్దితికి తీసుకెళ్లింది. తెలంగాణ ఏర్పాటు చేయక తప్పని పరిస్దితికి తీసుకొచ్చింది ఓయూలోని ఆందోళనలు, నిరసనలు అంతలా చరిత్ర సృష్టించాయి. విద్యార్ది ఉద్యమాలకు పురిటిగడ్డగా నిలిచిన ఓయూలో ఇప్పడు నిరసనలు,ఆందోళనలు చేయొద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు పెట్టడంపై ఇప్పటికే విద్యార్ది సంఘాలు భగ్గుమంటూ, ప్రతీ రోజూ నిరసనలు చేస్తుంటే.. తాజాగా మావోయిస్టు పార్టీ తీవ్రంగా స్పందించింది. ఓయూలో నిర్భంద ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. పాలకుల విధానాల వలన గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈరోజు విడుదల చేసిన లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది.నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించింది మావోయిస్టు పార్టీ. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేదాజ్ఞలు విధించారని ఆరోపించింది. ఓయూలో ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొంది.విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పోరెట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది. నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని, కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ధ్వజమెత్తింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్భంద ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ పిలిపునిచ్చింది.

# జూన్ వరకు భగభగలే...

హైదరాబాద్, ఏప్రిల్ 1,

ఎయిర్ ఫ్రయర్.. 'నూనె'తో పనిలేకుండా ఫ్రై చేసి పెట్టే విద్యుత్ పరికరం. ఆరోగ్యం కోసం ఈ మధ్య చాలా మంది దీన్ని వినియోగిస్తున్నారు. ఇది మనం నిర్ణయించిన ఉష్ణోగ్రతలో వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. ఆ గాలితో లోపలి వస్తువులు వేగిపోతాయి. అంటే మరిగే నూనె అవసరం లేకుండానే కూరగాయలైనా.. మాంసాహారమైనా 'ఫ్రై' అయిపోతుందన్నమాట. ఈ ఉపోద్ఘాతం అంతా ఎందుకంటే.. భారతదేశం ఓ 2-3 నెలల పాటు ఎయిర్ ఫ్రయర్ గా మారిపోనుంది. వినడానికి అతిశయోక్తిలా ఉన్నా.. వాతావరణ శాఖ హెచ్చరికలు అచ్చంగా అలాగే ఉన్నాయి. సాధారణంగా ఏప్రిల్, మే నెలల్లో భారత్‌లోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. తెల్లటి మంచు దుప్పటి కప్పుకునే హిమగిరులు సైతం కరిగి పచ్చని పచ్చిక బయటపడుతుంది. ఇది ప్రతి వేసవిలో సర్వ సాధారణమే. కానీ.. ఈ ఏడాది అలా కాదు అంటున్నారు భారత వాతావరణ శాఖ అధికారులు. ఈ వేసవిలో ముఖ్యంగా ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో సాధారణం కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు. దేశంలోని పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో కొన్ని చోట్ల మాత్రం సాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ ? జూన్ మధ్య కాలంలో హీట్ వేవ్ (వేడి గాలులు) పరిస్థితులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో తలెత్తుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ పరిస్థితి దేశంలోని ఉత్తర, తూర్పు, మధ్య ప్రాంతాలతో పాటు వాయువ్యంలో మైదాన ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. వేసవిలో వడగాలులు సహజమే. అయితే వడగాలులు తలెత్తే పరిస్థితులు రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నదే ఆందోళన కలిగించే అంశం. హీట్ వేవ్ పరిస్థితుల కారణంగా తీవ్రంగా ప్రభావితమయ్యే రాష్ట్రాల్లో రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కూడా ఉన్నాయి. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, చత్తీస్‌గఢ్తో పాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడు ఉన్నాయి. ఏప్రిల్ నెలలో పూర్తి దక్షిణాన ఉన్న కొన్ని ప్రాంతాలు, వాయువ్య దిశలో ఉన్న కొన్ని ప్రాంతాలు మినహా దేశమంతటా సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఎఓఆ హెచ్చరిస్తోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు సైతం సగటు కంటే ఎక్కువగా ఉంటాయని వెల్లడించింది. వేసవిలో ఎయిర్ ఫ్రయర్‌ను తలపించనున్న భారతదేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరగనుంది. గత ఏడాది దేశవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయి మార్కు 250 గిగావాట్లను దాటింది. గత ఏడాది మే 30న ఇది సంభవించింది. అంతకు ముందు ఏడాదితో పోల్చితే ఇది 6.3% అధికం. ఈ లెక్కన ఈ ఏడాది ఇంతకు మించిన విద్యుత్ డిమాండ్ ఏర్పడనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలు అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోక తప్పదని వాతావరణ శాఖ హెచ్చరికలను బట్టి అర్థమవుతోంది. ఓవైపు వాతావరణ శాఖ వేడి గాలులు, గరిష్ట ఉష్ణోగ్రతల గురించి హెచ్చరిస్తుంటే.. మరోవైపు సెంట్రల్ వాటర్ కమిషన్ దేశవ్యాప్తంగా జలాశయాల్లో నీటి నిల్వలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. అసలు సిసలు వేసవి మొదలుకాక ముందే దేశంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు నిండుకునే పరిస్థితికి చేరుకున్నాయి. దేశంలోని 150 ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు వాటి మొత్తం సామర్థ్యంలో 45%కు పడిపోయాయి. మునుపటి ఏడాది కంటే చాలా దిగువకు నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. రుతు పవనాలు ప్రారంభమై దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లలోకి కొత్తగా నీరు వచ్చి చేరే పరిస్థితులు లేవు. హిమాలయ నదుల్లో వేసవిలో మంచు కరగడం ద్వారా నీటి లభ్యత ఏమాత్రం తగ్గకుండా కొనసాగుతుంది. కానీ మధ్య భారతం నుంచి దక్షిణాది వరకు ఉన్న నదులన్నీ వర్షాధారమైనవే. వాటిని ఆధారం చేసుకుని నిర్మించిన జలాశయాల్లో నీటి నిల్వలు పెంచే అవకాశం లేదు. ఒకవేళ దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తయి ఉంటే.. ఈ పరిస్థితిని నివారించేందుకు ఆస్కారం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు దక్షిణాది నగరాల్లో నీటి కొరత సమస్య తప్పేలా లేదు.

## ఎక్స్ ను అమ్మేసిన మస్క్...

న్యూయార్క్, ఏప్రిల్ 1, (న్యూస్ పల్స్)


ఎలాన్ మస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌ను అమ్మేశారు. తను ఇటీవలే స్థాపించిన కృతిమమేధ అంకుర సంస్థ ఎక్స్ ఏఐకి 33 బిలియన్ అమెరికన్ డాలర్ల(రూ. 2.80 లక్షల కోట్లు)కు విక్రయించినట్లు పేర్కొన్నారు. 2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసి.. దానిని ఎక్స్‌గా పేరు మార్చారు. అప్పుడు 44 బిలియన్ అమెరికన్ డాలర్లకు కొనుగోలు చేయగా.. ఇప్పుడు 33 బిలియన్ అమెరికన్ డాలర్లకు అమ్మేశారు. ఎక్స్‌ను కూడా సొంతం చేసుకోవడంతో ఎక్స్‌ఏఐ తాజా విలువ 80 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుందని మస్క్ ప్రకటించారు. ఈ అమ్మకం మొత్తం స్టాక్స్ రూపంలో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎక్స్ విలువ 33 బిలియన్ అమెరికన్ డాలర్లు (45 బిలియన్ అమెరికన్ డాలర్లు+12 బిలియన్ అమెరికన్ డాలర్ల అప్పులు)గా అంచనా వేసినట్లు తెలిపారు. ఎక్స్ ప్లాట్‌ఫాంకు ప్రపంచవ్యాప్తంగా 600 మిలియన్ల యాక్టివ్ యూజర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. 'ఎక్స్ ఏఐ, ఎక్స్‌ల భవిష్యత్ ఒకదానితో ఒకటి ముడిపడి ఉంది. ఈ రోజు మేము అధికారికంగా డేటా, మోడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్, ప్రతిభను అనుసంధానం చేసేందుకు ముందుడుగు వేస్తున్నాం. ఇది ప్రపంచాన్ని ప్రతిబింబించడమే కాకుండా మానవ పురోగతిని మరింత వేగవంతం చేసేలా సమర్థవంతమైన వేదికను నిర్మించేందుకు మాకు వీలు కల్పిస్తుంది' అని మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

రెండేండ్ల కింద స్థాపించిన కృతిమమేధ అంకురసంస్థ ఎక్స్ ఏఐ శరవేగంగా దూసుకుపోతోందని మస్క్ అభిప్రాయపడ్డారు. 'కొద్ది కాలంలోనే ప్రపంచంలో ఎంతో సామర్థ్యం ఉన్న కంపెనీల జాబితాలోకి ఎక్స్ ఏఐ చేరింది. ఈ రెండింటి కలయిక వల్ల యూజర్లు మరింత మెరుగైన అనుభవం పొందనున్నారు.' అని వివరించారు. ఎక్స్‌ఏఐ 2025 ఫిబ్రవరిలో ఏఐ చాట్‌బాట్ గ్రోక్ 3ని విడుదల చేసింది. చాట్‌జీపీటీ, డీప్ సీక్ వంటి రకరకాల ఏఐ టూల్స్‌కు ఇది పోటీనిస్తుందని అంతా భావిస్తున్నారు.

## మొదటి భారతీయ రోదశి యాత్రికుడు, రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి ప్రయాణించింది ఈరోజే

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశానికి చెందిన "భారత అంతరిక్ష పరిశోధన సంస్థ" (ఇస్రో), రష్యాకు చెందిన "సోవియట్ స్పేస్ ప్రోగ్రామ్" (ఇంటర్ కాస్మోస్) సమన్వయ కార్యక్రమమైన ఈ యాత్ర సాల్యూట్-7 రోదసీ స్టేషను లో 8 రోజులపాటు కొనసాగింది. ఈ యాత్రలో 35




యేళ్ళ రాకేష్ శర్మతో పాటు రష్యాకు చెందిన ఇరువురు వ్యోమగాములూ ప్రయాణించారు. వీరియాత్ర "సోయుజ్ టి-11" లో ఏప్రిల్ 2 వతేదీ 1984 న ప్రారంభమయింది. ప్రయాణసమయంలో రాకేష్ శర్మ హిమాలయాలలో జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకై ఛాయాచిత్రాలను తీశాడు. ఈ ప్రయాణ సమయాన అప్పటి భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ రాకేష్ శర్మను భారతదేశం ఎలా కనిపిస్తుందని అడిగిన ప్రశ్నకు రాకేష్ శర్మ సారే జహాఁ సే అచ్ఛా హిందూస్తాఁ హమారా అని సమాధానం చెప్పి దేశభక్తిని చాటిచెప్పాడు.

## బహుజన తొలి విప్లవ వీరుడు ...

## తెలంగాణా శివాజీ మన సర్వాయి పాపన్న

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

బహుజన తొలి విప్లవ వీరుడు,తెలంగాణా శివాజీ మన సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా జనగాం దగ్గర కైలాస్ పూర్ గ్రామంలో గౌడ కులంలో 1650 లో జన్మించారు, తండ్రి చిన్న తనం లోనే చనిపోయారు, సర్వమ్మ అతడి తల్లి, పాపడు అని అతన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు, అతను శివున్ని ఆరాధించేవాడు, తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు, కాని అతని మనసులో మాత్రం తెలంగాణా లో అంతకంతకు



పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని ఉండేది, అందుకోసం అతను గెరిల్ల సైన్యాన్ని తాయారు చేసాడు, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసే వాడు,1675 లో సర్వాయి పేట లో తన రాజ్యాన్ని స్థాపించాడు, తన సొంత ఊరు కైలాస్ పూర్ రాజధాని. ఇతను శివాజీకి సమకాలికుడు, శివాజీ ముస్లింల పాలనా అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలనా అంతానికి పోరాడాడు, 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగాజేబ్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు, పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు, 1678 వరకు తాటికొండ, వేములకొండాలను తన ఆధీనం లోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు, 1700 - 1705 మధ్య కలం లో షా పుర లో మరొక దుర్గం నిర్మించాడు, అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీం నగర్ జిల్లా లోని హుసనాబాద్, హుజురా బాద్ విస్తరించింది, భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. పాపన్నఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్ట నష్టలన్నీ తెలుసు, అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు, ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్ లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు, పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు, అతని రాజ్యం లో సామజిక న్యాయం పాటించేవాడు, తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు, అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురా బాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు, అది నేటికి రూపం మారిన అలానే ఉంది. పాపన్న గెరిల్ల సైన్యం తో మొగల్ సైన్యం పై దాడి చేస్తున్నాడని ఔరంగజేబ్ కు తెలిసింది, అతడు రుస్తుం దిల్ ఖాన్ కు భాద్యతలు అప్పగించాడు, రుస్తుం దిల్ ఖాన్ యుద్దానికి ఖాసిం ఖాన్ ను పంపించాడు, శఃపుర వద్ద ఇరు సైన్యాలు తలపడ్డాయి, నెలలపాటు యుద్ధం జరిగింది, చివరికి రుస్తుం దిల్ ఖాన్ రంగం లోకి దిగాడు, సుమారు 3 నెలలపాటు యుద్ధం జరిగింది, పాపన్న తన ప్రాణ స్నేహితున్ని కోల్పోయాడు, దాంతో ఆయన యుద్దాన్ని విరమించుకున్నాడు, అతను అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు, మొగల్ సైన్యాలు అతని కోసం వెతకడం ప్రారంభించాయి, అయితే పాపన్న తన సొంత ఊరు జనగామ కు వెళ్లి అక్కడ గౌడ కులం వారు ఎక్కువగా ఉండే చోట జీవితం గడిపాడు, ఔరంగజేబ్ మరణించిన తర్వాత దక్కన్ పాలకుడు కంబక్ష్ ఖాన్ బలహీన పాలనను చుసిన పాపన్న 1 ఏప్రిల్ 1708 లో వరంగల్ కోటపై దాడి చేసాడు, అయితే ఈ దాడిలో పాపన్న పట్టుబడ్డాడు.

2 ఏప్రిల్ 1708 లో గోల్కొండకు తీసుకెళ్ళి పాపన్న తల తీసి కోట ముఖ ద్వారానికి వెల్లడ దీసారు. తెలంగాణా పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర సమైక్య పాలన లో అజ్ఞాతంలోకి వెళ్ళింది, మన పోరాట యోధులను మనమే గుర్తించాల్సిన అవసరం, ఆ భాద్యత మనపైనే ఉంది.

## విద్యార్థులపైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నాం

చొప్పదండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీ ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు భక్తు విజయ్ కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భక్తు విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని తెలిపారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుంది, అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారని తెలిపారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇదని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదని తెలిపారు. ఈమధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరపున పార్టీ తరపున అడుగుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన రాజకీయం చేస్తున్నదని తెలిపారు. వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగిందని తెలిపారు. భారత దేశంలోని ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తెగబడుతున్నదని తెలిపారు.

## లక్ష్మీపార్వతికి హైకోర్టులో ఎదురుదెబ్బ

విజయవాడ, ఏప్రిల్ 1,

వైఎస్సార్‌సీపీ నేత లక్ష్మీపార్వతికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బసవతారకం ట్రస్టుకు మేనేజింగ్ ట్రస్టీగా తనను నియమించాలని కోరుతూ 2009లో దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. 1995 నవంబర్ 18న ఎన్టీ రామారావు రాసిన సప్లిమెంటరీ విల్లుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దిగువ కోర్టు చట్ట ప్రకారం వ్యవహరించలేదని కోర్టు తెలిపింది. సప్లిమెంటరీ విల్లును నిరూపించే క్రమంలో సిటీ సివిల్ కోర్టు సరైన పద్ధతిలో వెళ్లలేదని హైకోర్టు స్పష్టం చేసింది. విల్లుపై సంతకం చేసిన సాక్షి జె. వెంకటసుబ్బయ్య వారసుడు జె.వి. ప్రసాద్‌రావును సాక్షిగా దిగువ కోర్టు గుర్తించింది. 2018లో దిగువ కోర్టు ఈ ఆదేశాలు జారీ చేయగా.. తాజాగా దీనిని హైకోర్టు కొట్టివేసింది. వెంకటసుబ్బయ్య, వై. తిరుపతిరావుకు సమన్లు ఇవ్వకుండా వారి వారసులను సాక్షులుగా స్వీకరించడం చెల్లదని హైకోర్టు తెలిపింది. వారు చనిపోయినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. విల్లుపై సాక్షి సంతకం చేసిన వెంకట సుబ్బయ్య మరణించినట్లు నోటి మాట ద్వారా తెలుసుకుని ఆయన కుమారుడు జె.వి. ప్రసాద్‌రావును సాక్షిగా గుర్తించడం సరికాదని తెలంగాణ హైకోర్టు అభిప్రాయపడింది1995లో రామారావు రాసినట్లు చెబుతున్న సప్లిమెంటరీ విల్లు ప్రకారం బసవతారకం ట్రస్టుకు తనను మేనేజింగ్ ట్రస్టీగా నియమించాలని లక్ష్మీపార్వతి 2009లో సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

# సన్నబియ్యంపై క్రెడిట్ వార్...

హైదరాబాద్, ఏప్రిల్ 1

తెలంగాణలో పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంపై రాజకీయ వివాదం రేగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా హుజూర్‌నగర్‌లో ప్రారంభించారు. 'పేదలు కూడా శ్రీమంతుల్లా సన్న బియ్యం తినాలనే ఆలోచనతో ఈ పథకం తెచ్చామని' ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రేషన్ షాపుల విధానం, బియ్యం సరఫరా పథకాలు మొదలయ్యాయని, గతంలో సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి) రూ. 90 పైసలకే కిలో బియ్యం ఇచ్చారని రేవంత్ గుర్తు చేశారు. ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందని, భవిష్యత్‌లో ఎవరు అధికారంలోకి వచ్చినా దీన్ని కొనసాగించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేవంత్.. శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతోనే ఈ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. ఎన్టీఆర్ కంటే ముందు కాంగ్రెస్ సీఎం కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి పేదలకు రూపాయి 90 పైసలకే కిలో బియ్యం ఇచ్చే పథకాన్ని ప్రారంభించారన్నారు సీఎం రేవంత్. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ ఈ పథకాన్ని కొనసాగించారని తెలిపారు. తాము తీసుకొచ్చిన సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల కోసమే ఆలోచిస్తుందని.. అందుకే వారి ఆకలి తీర్చేందుకు ఈ పథకం తెచ్చామని సీఎం రేవంత్ తెలిపారు. సోనియాగాంధీ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారని కామెంట్ చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సన్నబియ్యం పథకంలోని మెజార్టీ ఖర్చు భరిస్తోంది కేంద్రమే అన్నారు కేంద్రమంత్రి బండి సంజయ్. ఒక్కో కిలోకు రూ. 40లు కేంద్రం చెల్లిస్తోందన్నారు. సన్న బియ్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై కిలోకు పడే భారం 10 మాత్రమేనన్నారు. రేషన్ షాపుల్లో కనీసం మోదీ ఫోటో కూడా పెట్టడం లేదన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు కేంద్రం ఎంత ఖర్చు చేస్తోంది.. రాష్ట్రం ఎంత ఇస్తోందనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పేదలకు బియ్యం పంపిణీ సహా ఇప్పుడు సన్న బియ్యం పంపిణీ వరకు అన్ని పథకాలు కాంగ్రెస్ హయాంలోనే మొదలయ్యాయని కాంగ్రెస్ చెబుతుంటే.. ఈ పథకం అమలు కోసం కేంద్రమే ఎక్కువ ఖర్చు చేస్తోందని బీజేపీ అప్పుడే కౌంటర్ ఇవ్వడం స్టార్ట్ చేసింది. దీంతో రాబోయే రోజుల్లో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మరింతగా మాటల యుద్ధం కొనసాగే అవకాశం ఉందనే చర్చ మొదలైంది. సోనియా గాంధీఆహార భద్రతా చట్టం కోసం చేసిన కృషిని కూడా ఆయన కొనియాడారు. అయితే, ఈ పథకం క్రెడిట్‌ను కాంగ్రెస్ తీసుకోవాలని చూస్తుండగా, బీజేపీ దీనికి కౌంటర్ ఇచ్చింది. కేంద్రమంత్రి బండి సంజయ్ 'సన్న బియ్యం పథకంలో ఎక్కువ ఖర్చు కేంద్రమే భరిస్తోంది. కిలోకు రూ. 40 కేంద్రం ఇస్తుండగా, రాష్ట్ర భారం కేవలం రూ. 10 మాత్రమే' అని పేర్కొన్నారు. రేషన్ షాపుల్లో ప్రధాని మోదీఫోటో కూడా పెట్టడం లేదని, పేదల కోసం కేంద్రం చేస్తున్న ఖర్చును ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఈ వాదనతో బీజేపీ పథకంలో తమ వాటా ఎక్కువగా ఉందని నొక్కి చెబుతోంది. కాంగ్రెస్ మాత్రం, బియ్యం పంపిణీ నుంచి



సన్న బియ్యం వరకు అన్ని పథకాలు తమ హయాంలోనే మొదలయ్యాయని, పేదల ఆకలి తీర్చడం తమ లక్ష్యమని చెబుతోంది. దీంతో ఈ అంశంపై రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. రోజుల్లో ఈ వివాదం మరింత రాజకీయ రంగు పులుముకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. మంగళవారం నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. వానాకాలంలో కొనుగోలు చేసిన సన్న వడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన ప్రభుత్వం, అందులో సగం బియ్యాన్ని జిల్లా గోదాములకు తరలించింది. ఏప్రిల్ కోటా కోసం ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు సరఫరా ఇప్పటికే మొదలైంది.

# వాచ్ మెన్ భారతి సేవలు అభినందనీయం



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఏప్రిల్ 01: సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం (ఎ) లో వాచ్ మాన్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన చిన్నపొంగు భారతి సేవల అభినందనీయం అని వక్తలు కొనియాడారు. మంగళవారం సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం (ఎ) ఖమ్మం నందు వసతి గృహ సంక్షేమ అధికారిణి నెల్లూరి విజయ అధ్యక్షతన జరిగిన చిన్నపొంగు భారతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిప్యూటీ డైరెక్టర్ కస్తాలసత్యనారాయణ, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ....... 39సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ శాఖ లో వివిధ వసతి గృహాలలో విధులు నిర్వహించి ఎక్కడ కూడా చిన్న రిమార్క్ లేకుండా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..... భారతి కుటుంబ భాద్యతలతో పాటు వసతి గృహ విద్యార్థుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. టీఎన్జీవోస్ జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్, టీఎన్జీవోస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ లలిత కుమారి,జాయింట్ సెక్రటరీ రాధిక రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు కోడి లింగయ్య, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుబిక్కు,కార్యదర్శి వెంకట రమణ,వెంకన్న, మధిర ఏ ఎస్ డబ్ల్యూ ఓ కొత్త వేంకటేశ్వర రావు, వసతి గృహ సంక్షేమ అధికారులు,స్టాలిన్, మల్లారెడ్డి, వరలక్ష్మి, కోమలి, సిబ్బంది రాధ, ఈశ్వరమ్మ, కళావతి, పద్మ, శారద అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మంటే రేషన్ బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత:

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):

రేషన్ పంపిణీ విషయంలో వాస్తవాలను దాచిపెట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ,కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే , రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు కలిపి , తామే సన్న బియ్యం అందిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, నేతలకు సిగ్గుండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్మంటే రేషన్ బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే బియ్యం రూ.10000 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో సరఫరా చేస్తున్నవేనన్నారు. రైతుల నుండి సేకరించే బియ్యానికి, సంచులకి, సంచులను కుట్టే తాడుకి, రవాణా కి, కూలీలకీ కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీ తో సహా కేంద్రమే భరిస్తుందన్నారు.అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్టు సోకులు పడుతు, ఏదో ఉద్ధరించినట్టు , సాధించినట్టు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. కరోనాకాలం నుండి నేటి వరకు ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందించి



అండగా నిలుస్తుందన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించేది కేంద్రం అయితే, రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా విమర్శించారు.

# దేవాలయ నిర్మాణానికి విరాళం అందించిన విఎన్ఆర్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):

సమాజ శ్రేయస్సు కోరేవారికి సమాజంలో అత్యుత్తమ స్థానం లభిస్తుందని సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తినిస్తుందని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీ లక్ష్మీ ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు నిర్మించడం వలన సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వారు చెప్పారు.

విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని చరిత్ర గల దేవాలయాల పునర్నిర్మాణం కోసం కూడా చేయూతనందించిందని తెలుపుతూ ఈ సేవా భావం ప్రక్రియ కొనసాగింపులో భాగంగా నేడు లక్ష్మీపూర్ లో శ్రీ లక్ష్మీ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న



శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ. 1,01,116/- విరాళం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులను సూచిస్తూ సకాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర శరత్ బాబు, కోశాధికారి సిహెచ్. జితేందర్రావు, ప్రసాద్, కిరణ్ రవీందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుస్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం ఐపీఎస్





కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి): నగర కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా, సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.

నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.

రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి సింథటిక్ ట్రాక్ లను ఏర్పాటు చేయండి

## మాజీ మేయర్ సునీల్ రావు, ఏస్ యు వీసీతో కలిసి కేంద్ర మంత్రిని కలిసి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):

ఖేలో ఇండియా పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక, ఉపాధి, క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కోరారు. మంగళవారం ఢిల్లీలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, శాతవాహన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లతో కలిసి బండి సంజయ్ కేంద్ర మంత్రి మాండవీయను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలోని అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన కరీంనగర్ విద్య, క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది.



అందులో భాగంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలతోపాటు ఇతర విద్యాసంస్థలున్నాయి. ముఖ్యంగా క్రీడల్లో కరీంనగర్ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అర్జున అవార్డు గ్రహీత మడాసు శ్రీనివాసరావు కరీంనగర్కు చెందినవారే. ఖేలో ఇండియా లేదా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాల ద్వారా కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలినీ కోరారు. ఈ సందర్భంగా సునీల్ రావుతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని క్రీడా సదుపాయాలను వివరించారు. 1986లో 22.20 ఎకరాల భూమి బహుళ ప్రయోజన ఈ క్రీడా స్టేడియం కోసం కేటాయించారు. 1998-2000 మధ్య ఎంపీ లాడ్స్, సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఇతర ప్రైవేట్ సంస్థల సహకారంతో లెవెలింగ్, గ్యాలరీలు, 8-లేన్ 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అయితే రోజురోజుకూ అథ్లెట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మట్టి ట్రాక్ కారణంగా అనేక మంది గాయాల బారిన పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టేడియం అభివృద్ధిలో భాగంగా 8-లేన్ సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ వల్ల మట్టి ట్రాక్ స్థానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండి. అట్లాగే అథ్లెట్లు రాత్రి వేళల్లో కూడా సాధన చేసేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు పోటీలు జరుగుతున్నప్పుడు ప్రస్తుత ఓపెన్ గ్యాలరీ(10)ల్లో క్రీడాకారులు, ప్రేక్షకులకు రక్షణ లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నందున గ్యాలరీలపై తగిన (కెనోపీ) ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరారు. తద్వారా కరీంనగర్ అథ్లెట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసి దేశానికి గౌరవం తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# భూముల అమ్మకాన్ని ఆపాలి,ప్రభుత్వ అక్రమ అరెస్టులు సరైంది కాదు: సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):

హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద, పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హెచ్ సి యు గేటు ముందు మంగళవారం నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలన్నారు. కరీంనగర్ జిల్లాలో సిపిఎం పార్టీ నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులనుఉదయమే నాయకుల ఇళ్లల్లోకి వెళ్లి అక్రమ అరెస్టులు చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. అక్రమ అరెస్టులు, లాఠీలు, తూటాలు ఉద్యమాలను ఆపలేవని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్మడం తగదన్నారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు.విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు




క్యాంపస్లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయుబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఫ్లై ఓవర్ నిర్మించాలి

కళ్యాణ్‌నగర్, ఏప్రిల్ 1

ప్రజల ప్రాణాలు పోతున్నా హెచ్‌కేఆర్ రోడ్డు సంస్థ పట్టించుకోవడం లేదని సీపీఐ నగర కార్యదర్శి కే కనకరాజు మండిపడ్డారు. ప్రమాదాలకు నిలయంగా మారి నిత్యం వాహనాలు బోల్తాపడుతున్నా మూలమలుపును సీపీఐ బృందం సోమవారం పరిశీ లించింది. జీఎం కాలనీ రాజీవ్ రహదారిపై యాష్ ట్యాంకర్ బోల్తా పడిందని, ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. ఇప్పటికే 50 వాహ నాల వరకు బోల్తా పడినా హెచ్‌కేఆర్ సంస్థ, ప్రజాప్ర తినిధులు పట్టించుకోవడం లేదన్నారు. గంగానగర్ నుంచి రామగుండం బీ పవర్‌హౌస్ వరకు ఫ్లై ఓవర్ నిర్మించి ప్రమాదాలను అరికట్టాలన్నారు. లేకపోతే టోల్‌గేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బ్రిడ్జిల నిర్మాణం కాకముందే నిబంధ నలకు విరుద్ధంగా టోల్ ట్యాక్స్‌ను ఎలా వసూలు చేస్తా రని ఆయన ప్రశ్నించారు. జీఎం కాలనీ వద్ద ఉన్న మూలమలుపును విస్తరించి ప్రమాదాలను నివారిం చాలని డిమాండ్ చేశారు. మోహన్, గౌతం గోవర్ధన్, మల్లయ్య, ఓదమ్మ, రమేష్ కుమార్ ఉన్నారు.

రాజీవ్ రహదారిపై గోదా వరిఖని జీఎం కార్నర్ వద్ద తరు వాత బూడిద ట్యాంకర్(కేఏ32సీ7417) బోల్తా పడింది. మంచిర్యాల జిల్లా జైపూర్ విద్యుత్ కేంద్రం నుంచి లిక్విడ్ బూడిద లోడ్‌తో వెళుతున్న లారీ జీఎం ఆఫీస్ కార్నర్ వద్ద అదుపు తప్పి సర్వీస్ రోడ్డుపై పడింది. ఆ సమయంలో సర్వీస్ రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.



# పల్లెల్లో గుడుంబా మత్తు

ములుగు రూరల్, పల్లెల్లో గుడుంబా మత్తు పెరిగింది. అధికారుల నిఘా కొరవడటంతో.. నాటుసారా తయారీ, విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. మారుమూల ప్రాంతాల్లో తయారు చేసి డిమాండ్ ఉన్న చోటుకు చేర్చి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ ధరకే లభించే గుడుంబాను తాగి పలువురు అనారోగ్యం పాలవుతున్నారు.

పంట చేనులు.. వాగుల్లో తయారీ..

మన్యంలోని నీటి సౌకర్యం ఉన్న ప్రదేశాలను ఎంచుకుంటున్నారు. పంట చేనులు, వాగులు, అటవీ ప్రాంతాలు తయారీకి ఆవాసాలుగా మారుతున్నాయి. ముడిపదార్థాలు అందుబాటులో ఉండటంతో.. ఎవరి కంట పడకుండా ఈ దందాకు ఒడిగడుతున్నారు. బెల్లం, కుళ్లిపోయిన పండ్లు, జొన్న, చక్కెర, యూరియా, పటికను కలిపిన పానకాన్ని ప్లాస్టిక్ డ్రమ్ముల్లో 10 నుంచి 15 రోజుల పాటు మరుగబెడతారు. మరిగిన బెల్లం పానకాన్ని కుండలు, స్టీల్ బిందెలు, ఇనుప డ్రమ్‌ల్లో పోసి కట్టెల పొయ్యిపై ఉడికించి సారాను తయారు చేస్తున్నారు.

## ఇష్టారాజ్యంగా అమ్మకాలు..

ప్యాకెట్లలో పోసి అమ్మకాలు చేపడుతున్నారు. ఒక పొట్లంలో 180 ఎంఎల్ గుడుంబా నింపి గ్రామాలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రానికి రవాణా చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, బిహార్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వలస కూలీలకు విక్రయిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండటంతో దీనికి బానిసలవుతున్నారు.

2024 సంవత్సరంలో జిల్లా పరిధిలో 649 కేసులు నమోదు కాగా, 487 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4,403 లీటర్ల నాటుసారా, 1,735 కేజీల బెల్లం, 88 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 263 మందిని బైండోవర్ చేశారు.

గుడుంబా తయారీలో ఉపయోగించే పటిక, యూరియాతో అనారోగ్యానికి గురవుతున్నారు. పటిక ప్రభావం మొదటగా పేగులు, నరాల మీద ప్రభావం చూపుతోంది. తరచుగా తాగడం వల్ల చివరికి ఆర్థికంగా చితికిపోవడమే కాకుండా ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామీణ యువత సైతం మత్తు కోసం గుడుంబా మహమ్మారిబారిన పడుతున్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపడుతూ.. కేసులు నమోదు చేస్తున్నా.. దీనిని నియంత్రించలేకపోతున్నారు.

నాటుసారా తయారీ, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టాం. సమాచారం అందగానే దాడులు చేస్తున్నాం. మళ్లీ దీనివైపు మళ్లకుండా బైండోవర్ చేస్తున్నాం. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నాం.

# అభివృద్ధికి దూరంగా ఆవాస గ్రామం

మోటకొండూరు, ఏప్రిల్ 1

మండలంలోని చాడ మదిర గ్రామం గడ్డగొల్లబావి అభివృద్ధికి దూరంగా ఉంది. గ్రామంలో అనేక సమస్యలు తిష్ట వేశాయి. ఆ గ్రామంలో 50 కుటుంబాలు, 300మంది జనాభా ఉంది. గ్రామానికి రోడ్డు, రవాణ, మంచి నీరు వంటి కనీస వసతులు లేకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీల్లో అండర్ డ్రైనేజీ నిర్మించకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు ప్రవహిస్తోంది. దీంతో ఈగలు, దోమలు ఇళ్లలోకి వస్తుండడంతో అనారోగ్యానికి గురవుతున్నారు. ఉదయం పాల సరఫరా నుంచి..



ఏ చిన్న పనికైనా మోటకొండూరుకు వెళ్లాల్సిందే. విద్యార్థులు పాఠశాలకు వేళ్లాలంటే చాడ గ్రామానికి నాలుగు కిలోమీటర్లు, మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్లు నడవాల్సిందే. గ్రామంలో కనీసం వాటర్ ఫిల్టర్ కూడా లేదు. మంచి నీరు, రేషన సరుకులు, పిఛన్ల కోసం పక్క గ్రామం చాడకు వెళ్లాలంటే వృద్ధులు, దివ్యాంగులు నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రానికి రావాలంటే నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. గ్రామానికి ఆటో, బస్సు సౌకర్యం లేకపోవడంతో పిల్లలు, గర్భిణులు, వృద్ధుల పరిస్థితి వర్ణణాతీతంగా ఉంది. రాత్రి వేళల్లో, అత్యవసర సమయల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని ద్విచక్ర వాహనాలపై నాలుగు కిలోమీటర్లు పరుగులు పెట్టాల్సిందే. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు వచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని వాగ్ధానాలు ఇచ్చి వారి పబ్బం గడుపుకుని మళ్లీ తిరిగి గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడడంలేదంటున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా గ్రా మంపై చిన్న చూపు చుస్తున్నారని వాపోతున్నారు. రోడ్డు, రవాణ, విద్యుత, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మౌలిక వసతుల కోసం..

గ్రామంలో వీధిలైట్లు, అండర్ డ్రైనేజీ, సీసీరోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపిస్తున్నా రు. రోడ్డు, రవాణా సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. పాలకులు, అధికారులు గ్రామ సమస్యలను పరిష్కరించి కనీస వసతులు కల్పించాలని వేడుకుంటున్నారు.

రోడ్డు రవాణా సౌకర్యం కల్పించరూ..

గడ్డగొల్లబావి నుంచి నిత్యావసరాల కోసం మండల కేంద్రానికి రావాలంటే రోడ్డు సరిగా లేకపోవడంతో పాటు గుంతల మయంగా మరడంతో ప్రయా ణం నరకప్రాయంగా మారింది. మోకాళ్ల లోతుగా గుంతలు ఏర్పడడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు, రవాణ సౌకర్యం కల్పించాలి.

మండలంలోని చాడ మధిర గ్రామం గడ్డగొల్ల బావిలో నెలకొన్న సమస్యలు వాస్తవమే. వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి, సమస్యలను పరిష్కరిస్తాం. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా నెలలో ఒక రోజు గడ్డగొల్లబావిలోనే పింఛన ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం.

# వన్యప్రాణుల దాహార్తిని తీర్చేలా..

-నాగార్జునసాగర్): వేసవిలో వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో మొత్తం 14,25 లక్షల హెక్టార్ల భౌగోళిక విస్తీర్ణం ఉండగా అందులో 41 వేల హెక్టార్లలో నల్లమల అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అటవీ ప్రాంతంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టలో నాగార్జునసాగర్ డివిజన్‌లో 27,675 హెక్టార్ల విస్తీర్ణంలో వన్యప్రాణి సంరక్షణ విభాగం ఉంది. ఇం దులో మనుబోతులు, జింకలు, నెమళ్లు, రేసు కుక్కలు, కుందేళ్లు, అడవి పందులు, దుప్పులు వంటి జంతువులు ఉన్నాయి. వీటి దాహార్తిని తీర్చేందుకు వానాకాలం మొదలైనప్పటి నుంచి (జూన్ నెల ప్రారంభం నుంచి) అప్పుడు కురిసే వర్షాలతో అడవిలో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్‌లు, సాసర్ పిట్స్‌ల్లో నీరు ఉం టుంది. ఆ నీటితో జంతువులు తమ దాహార్తిని తీర్చుకుంటాయి. జనవరి చివరి వరకు అడవిలో వన్యప్రాణుల దాహార్తీని తీర్చుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అటవీ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి నెల నుంచి ఎండలు ఎక్కువ కావడంతో సాసర్ పిట్లల్లో, చెక్ డ్యామ్‌ల్లో ఉన్న నీరంత ఆవిరి అవుతోంది. దీంతో వన్యప్రాణులు దాహార్తిని తీర్చేందుకు అధికారులు అటవీలో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

సాగర్ అటవీ రేంజ్‌లో 33 సాసర్ పిట్స్

నాగార్జునసాగర్ అటవీ విభాగంలో సాగర్ అటవీ రేంజ్‌లో వన్యప్రాణులు దాహార్తిని తీర్చేందుకు నాగార్జునపేట తండా వద్ద 5, శివం హెూటల్ వెనుక వైపున 13, సమ్మక్క-సారక్క ఆలయం వద్ద 15 సాసర్ పిట్స్‌లను ఏర్పాటు చేశారు. మొ త్తం 33 సాసర్ పిట్స్‌లతో పాటు సోలార్ బోర్‌వెల్స్ 4 ఉన్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ సాసర్ పిట్స్‌ల్లో ఫిబ్రవరి ప్రారంభం నుంచి మే చివరి వరకు ట్యాకర్లతో నీటిని నింపుతున్నట్లు అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఒక్క ట్యాంకర్‌కు సుమారు వెయ్యి నుంచి రూ. 1500 వరకు ఖర్చు అవుతుందన్నారు.

ట్యాంకర్లతో సాసర్ పిట్స్ నీటిని నింపుతున్నాం

సాగర్ అటవీశాఖ రేంజ్‌లో వేపవిలో వన్యప్రాణులు దాహార్తిని తీర్చేందుకు సాస ర్ పిట్స్‌ల్లో ట్యాంకర్లతో నీటిని నింపుతున్నాం. సాగర్ రేంజ్‌లో వన్యప్రాణుల సంరక్షణ కోసం త్వరలో సీసీ (ట్రాప్) కెమెరాలను ఏర్పాటు చేస్తాం.

# ఎండుతున్న మొక్కలు

మొక్కలునాటే కార్యక్రమం ప్రభుత్వం పదేళ్లుగా చేపట్టినప్పటికీ హరితవనాలు విస్తరించడం లేదు. 2024 జూన, జూలై నుంచి మండలంలో 20 వేల మొక్కలు నాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అందులో గ్రామ పంచాయతీలవారీగా బతికినవిఎన్నో, చనిపోయిన మొక్కలు ఎన్నో అధికారులు చెబుతున్నా వాటిని క్షేత్రస్థాయిలో ఉన్నదానికి పొంతనలేదు. హరితవనాలను పెంచే లక్ష్యం బాగున్నా ఆచర ణలో మాత్రం లక్ష్యానికి భిన్నంగా ఉంది. ప్రతి వాచర్ నాటిన 400 మొక్కలను సంరక్షించవలసి ఉంది. ఇందుకు జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.270 రోజుకు చెల్లిస్తారు. ఒక వాచర్ వంద రోజుల పనిదినాలకు మించి పని చేయరాదనే నిబంధన కూడ ఉంది. నాటిన మొక్కలకు ఆలనా, పాలనలేక ఎండల తీవ్రతకు మొక్కలు నిలువునా ఎండుతున్నాయి. డిండి నుంచి దేవరకొండకు వెళ్తున్న ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రతి ఏడాది మొక్కలు నాటుతున్నప్పటికీ అవి ఆనవాళ్లు లేకుండా పోయాయి. మొక్కలు నాటేందుకు రూ.లక్ష ఖర్చు చేస్తున్నారే కాని వాటిపై పర్యవేక్షణ లేమి పొట్టొచ్చునట్లు కనిపిస్తుంది.

భారంగా మారిన ట్యాంకర్ల నిర్వహణ

నాటిన మొక్కలకు గ్రామపంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీరు పోయాల్సి ఉంటుంది. కానీ పంచాయతీ కార్యదర్శులు మాత్రం నిధులలేమితో వాటర్ ట్యాంకర్ల నిర్వహణ భారంగా మారింది. ఇప్పటికే తాను రూ. 1.40 లక్ష అప్పుచేసి చేతి నుంచి ఖర్చు చేసినట్లు ఓ గ్రామకార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స నుంచి 2024 ఆగస్టులో చిన్న పంచాయతీలకు రూ. 50వేలు, మేజర్‌పంచాయతీ లకు రూ.లక్ష విడుదలయ్యాయి. తరువాత నిధులు విడుదల కాలేదు. టీఎస్ బీపాస్ ద్వారా పారిశుధ్య కార్మికులకు మాత్రం వేతనాలు చెల్లిస్తున్నారే కాని పంచాయతీల నిర్వాహణకు మాత్రం నిధుల కేటా యింపు లేకుండా పోయింది. మూడు నెలలకు ఒక్కసారి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15వ ఫైనాన్స నుంచి పంచాయతీలకు నిధులు రావలసి ఉంటుంది. 2024 మార్చిలో 15వ ఫైనాన్స నుంచి చిన్నపంచాయతీలకు రూ.80వేలు, మీడియా పంచాయతీలకు రూ.1.60 లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.1.70 లక్ష నిధులు విడుదలయ్యాయి. అప్పటి నుంచి పం చాయ తీలకు నిధులులేక మోటార్ల మరమ్మతులు, విద్యుత దీపాలు, ట్రాక్టర్ డిజిల్ కోసం కార్యదర్శులు పడరాని పాట్లు పడుతు న్నారు. కొద్ది వేతనాలతో పనిచేస్తున్న మేము అప్పులు చేసి గ్రామ పంచాయతీలను ఎందుకు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. ప్రతాప్ నగర్‌లో రూ.9 లక్షలు ఖర్చుచేసి ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనం, బృహత ప్రకృతి వనాల్లో మొక్కలు లేకపోవడం గమనార్హం.

వనమహోత్సవంలో నాటిన మొక్కలు నీళ్లులేక ఎండుతున్నాయి. లక్షల రూపాయలు ఖర్చుచేసి నాటిన మొక్కలు సరైన పోషణలేక ఎండు తున్నా యి. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధు లు విడుదల చేయాలి. ట్యాంకర్ల ద్వారా ఈ వేసవి లో మొక్కలకు నీరుపోసి కాపాడాలి. మొక్కలు కాపాడుతాం : వెంకన్న,ఎంపీడీవో, డిండిహరితహారం, వనమహోత్సవంలో నాటిన మొక్కలను ఏవిధంగానైనా కాపాడుతాం. ఇప్పటికే పం చాయతీ కార్యదర్శులకు ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలని సూచనలు చేశాం. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ద్వారా నగదు జమకూరుస్తాం.



# ఉన్నది లేనట్లు.. అంతా పైసల కనికట్టు

జనగామ జనగామ జిల్లా కేంద్రంలోని పలు స్కానింగ్ కేంద్రాలు ప్రజల అమాయకత్వం... అవసరాన్ని ఆసరాగా చేసుకుని అందినకాడికి దోచుకుంటున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడం వారికి కలిసి వస్తోంది. సుశిక్షితులైన గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు లేకుండానే పలు రకాల స్కానింగ్‌లు చేస్తూ ప్రజల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు.

రేడియాలజిస్టు, గైనకాలజిస్టు వైద్యులు దగ్గరుండి తీయాల్సిన స్కానింగ్‌లను కేవలం టెక్నీషియన్లతో తీయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తనిఖీలు చేపట్టే అధికారులకు ఆయా కేంద్రాల నుంచి 'మామూళ్లు' అందుతుండటంతో వారికి ఏం జరిగినా అంతా మామూలుగానే కనిపిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు కేంద్రాల్లో గుట్టుచప్పుడు కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు సైతం చేస్తున్నారు.

వైద్య ఆరోగ్య శాఖ అధికారుల వింత తనిఖీలు..

ఓ ప్రైవేటు స్కానింగ్ కేంద్రంలో కొద్ది రోజుల కిందట స్కానింగ్ తప్పుల తడక అని గుర్తించారు. జన్మించిన శిశువుకు అవయవ లోపం ఉన్నట్లు తేలింది. బాధితుల ఫిర్యాదు మేరకు డీఎంహెచ్‌వో, ఇతర విచారణ కమిటీ సభ్యులుగా ఉన్న వైద్యులు సదరు స్కానింగ్ కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. తప్పుడు రిపోర్టు ఇచ్చిన సంబంధిత రేడియాలజిస్టు వైద్యుడి వాంగ్మూలం తీసుకున్నట్లు ప్రకటించారు. వైద్యుడు ఇచ్చిన వాంగ్మూలంలో 'తాను అంత:కరణ శుద్ధితో స్కానింగ్ తీశానని.. అందులో తన తప్పేమీ లేదని ఆయన తెలిపినట్లు' విచారణ కమిటీ పేర్కొనడం విశేషం. విచారణ కమిటీ, జిల్లా కలెక్టర్ నివేదికల అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో ప్రకటించారు. పూర్తిగా రిపోర్టు తప్పని వైద్యశాస్త్ర పరంగా తేలినా అధికారులు స్కానింగ్ కేంద్రానికి వత్తాసు పలుకుతున్నారని బాధితులు, స్థానికులు ఆరోపించారు. స్కానింగ్ కేంద్రాల భాగస్వాముల్లో పలు ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేసే పేరు మోసిన.. రాజకీయ వలుకుబడి ఉన్న వైద్యులు ఉండటంతో వారిని ఏమీ చేయలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర స్థాయి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల్లో తనిఖీలు ముమ్మరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.




# ఆర్టీసీ కార్గో సేవల్లో అదనపు వసూళ్లు

వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కార్గో కేంద్రాలను ప్రైవేటు ఏజెన్సీకి 12 శాతం కమిషన్‌పై అధికారులు అప్పగించారు. వారు ఆర్టీసీకి రూ.20 లక్షల అడ్వాన్స్‌తో పాటు నెలకు ఒక్క హనుమకొండ బస్టాప్‌లోని కేంద్రానికి రూ.35 వేల వరకు అద్దె చెల్లిస్తున్నారు. కార్గో ప్రైవేటీకరణపై అప్పట్లోనే సంస్థలో వ్యతిరేకత వ్యక్తమైనా అధికారులు ముందుకెళ్లారు. ఆర్టీసీ పర్యవేక్షణ తగ్గడం, ఏజెన్సీ సంస్థదే పెత్తనం కావడంతో ప్రైవేటు సంస్థలతో పోలిస్తే రెండింతలు వసూలు చేస్తున్నారు. మరోవైపు ప్రైవేటు సంస్థలతో పోలిస్తే ఒకట్రెండు రోజులు ఆలస్యంగా డెలివరీ చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో కొన్నాళ్లుగా ఉమ్మడి జిల్లాలో ఆదాయం గతంతో పోలిస్తే తగ్గిందని చెబుతున్నారు.

బుకింగ్ సమయంలో ఉద్యోగి కొరియర్ అని బుక్ చేస్తే తక్కువ.. పార్సిల్ అంటే ఎక్కువ మొత్తం వస్తోందని తెలిసింది. వినియోగదారులు తీసుకొచ్చే ఏదైనా సరే సిబ్బంది పార్సిల్ కిందనే బుక్ చేస్తున్నారు. దీంతో ఎక్కువ ఛార్జీ పడుతోంది. ప్రైవేటుకు అప్పగించాం కాబట్టి వినియోగదారుల కష్టాలు తమవి కావన్నట్లు ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

వినియోగదారుడి నుంచి సిబ్బంది డెలివరీ ఛార్జీ పేరిట రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారు. నిత్యం వేల సంఖ్యలో పార్సిళ్లను డెలివరీ చేస్తుండటంతో అదనంగా వసూలు చేస్తున్న మొత్తం రూ.లక్షల్లో ఉంటుంది.

నిబంధనల ప్రకారం ఒక్కో పార్సిల్ పేరిట హమాలీలకు రూ.10 చెల్లించాలి. నిర్వాహకులు మాత్రం హమాలీలకు రూ.4 మాత్రమే ఇస్తూ రూ.6 కొట్టేస్తున్నారు. ఇదేంటనీ హమాలీలు ప్రశ్నిస్తే రూ.20 లక్షలు అడ్వాన్స్ ఇచ్చి టెండర్‌ను ఖరారు చేసుకున్నామని.. ఈ మాత్రం తీసుకోకుంటే తమకు గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నారు.

ఓ వినియోగదారుడు పక్షం రోజుల కిందట మహబూబాబాద్ నుంచి హనుమకొండకు జిరాక్సు పత్రాలను పార్శిల్ చేశారు. కార్గో సిబ్బంది రూ.180 వసూలు చేశారు. జిరాక్సు పత్రాలకు ఇంత మొత్తం ఎలా తీసుకుంటారని వినియోగదారుడు ప్రశ్నించగా.. పార్సిల్ అని కొట్టగానే రూ.180 అని వస్తుందని.. అంతే తీసుకున్నామని చెప్పి పంపించారు. కార్గో, పార్సిల్ కేంద్రాలు ఇప్పుడు మా నియంత్రణలో లేవు. ప్రైవేటు సంస్థ నిర్వహిస్తోంది. వీటిని హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నారు.

# ఉపాధి కూలీలకు పెరిగిన వేతనం..

జనగామ రూరల్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేస్తున్న కూలీలకు వేతనం పెంచుతూ ప్రకటన విడుదల చేసింది. రోజు వారీ దినసరి కూలీ రూ.300 నుంచి రూ.307 కు పెంచారు. దీనిని 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి తీసుకురానున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. 2005 లో ప్రారంభమైన ఈ పథకం 2006 నాటికి దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అమలులోకి వచ్చింది. ఈ పథకం ద్వారా ఏడాదిలో కూలీలలకు వారి కుటుంబానికి 100 రోజుల పని కల్పించేలా వెసులుబాటు ఉంది.

మే ఆరంభంలో పెరగనున్న కూలీల సంఖ్య..

జిల్లా వ్యాప్తంగా 1.21 లక్షల పై చిలుకు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు. జిల్లాలో సగటున ప్రస్తుతం 22 వేల మంది పనులకు వస్తున్నారు. మరో రెండు వారాల తర్వాత 50 వేల మంది, మే ఆరంభం నాటికి కూలీల సంఖ్య 60 నుంచి 70 వేల వరకు పెరగనున్నట్లు అధికారులు వెల్లడించారు.

ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా భూ అభివృద్ధిలోలో జంగిల్ కటింగ్, భూమి చదును.. జల సంరక్షణలో ఇంకుడు గుంతలు, సేద్యం కుంటలు, గుట్టల చుట్టూ కందకాలు తీయడం, పొలాలకు వెళ్లేందుకు రోడ్డు చదును తదితర పనులు ఊపందుకోనున్నాయి.

# రూ.3800 కోట్లు ఛారిటీకే..

## రతన్ టాటా వీలునామాలో ఎవరికి ఎంతంటే..?

దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా అంటే లక్షల కోట్ల సామ్రాజ్యానికి అధిపతిగానే కాదు.. ఒక మహోన్నత మానవతామూర్తిగా, సమాజ సేవకుడిగా పేరుపొందారు. టాటాల ఘనమైన వారసత్వాన్ని ఖండాంతరాలకు విస్తరించి.. కార్పొరేట్ టైటాన్‌గా నిలిచారు. గతేడాది అక్టోబరు 9న ఆయన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. రతన్ టాటా ) మరణానంతరం ఆయనకున్న దాదాపు రూ.10వేల కోట్ల ఆస్తులు ఎవరికి చెందుతాయనే విషయం చాలా ఆసక్తికరంగా మారింది. అవన్నీ నెలకొల్పిన ఫౌండేషన్‌లకు, సోదరుడు జిమ్మీ టాటాకు, తన సహాయకులు, ఇతరులకు చెందుతాయని అందులో రాసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. తాజాగా దీనికి సంబంధించి మరో కథనం వెలుగులోకి వచ్చింది. రతన్ టాటా తన ఆస్తుల్లో సింహభాగాన్ని ఛారిటీకే కేటాయించారట..! మరి వీలునామాలో ఆయన ఎవరికి ఎంత ఇచ్చారో తెలుసా?



ఛారిటీకి రూ.3800కోట్లు..

రతన్ టాటా ఆస్తుల్లో దాదాపు రూ.3800 కోట్ల సంపదను తాను నెలకొల్పిన రతన్ టాటా ఎండోమెంట్ ఫౌండేషన్, ఎండోమెంట్ ట్రస్ట్‌కు కేటాయించినట్లు తాజాగా ఓ కథనం వెల్లడించింది. ఇందులో టాటా సన్స్‌లో తనకున్న వాటాలు, ఇతర ఆస్తులు ఉన్నాయి. ఈ షేర్లను విక్రయించాల్సి వస్తే టాటా సన్స్‌లోని ప్రస్తుతం ఉన్న వాటాదారులకే అమ్మాలని ఆయన వీలునామాలో పేర్కొన్నట్లు సమాచారం.

కుటుంబం, సన్నిహితులకు మెజార్టీ వాటా..

ఇక, తన సవతి సోదరీమణులు శిరీన్ జజీభోయ్, దియానా జజీభోయ్ పేరు మీద రూ.800 కోట్లు రాశారట. ఇందులో ఫిక్స్‌డ్ డిపాజిట్లు, స్టాక్స్‌తో పాటు ఖరీదైన వాచ్‌లు, పెయింటింగ్స్ వంటి విలువైన వస్తువులున్నాయి.

టాటా గ్రూప్ మాజీ ఉద్యోగి, రతన్‌కు అత్యంత సన్నిహితుడైన మోహిన్ ఎం దత్తాకు కూడా రూ.800 కోట్ల విలువైన ఆస్తులు రాసినట్లు తెలిసింది.

రతన్ టాటాకు చెందిన జుహూలోని బంగ్లాలో షేర్‌తో పాటు కొన్ని వెండి వస్తువులు, బంగారు ఆభరణాలను తన సోదరుడు జిమ్మీ నావల్ టాటాకు కేటాయించారు.

అలీబాగ్‌లోని బంగ్లా, మూడు పిస్టోళ్లను తన ప్రియ మిత్రుడు మెహిల్ మిస్త్రీ పేరు మీద రాసినట్లు సదరు కథనం వెల్లడించింది.

శునకాలనూ మర్చిపోలేదు..

రతన్ టాటాకు మూగజీవాలంటే ఎంత ప్రేమో ప్రపంచానికి తెలియనిది కాదు. వీధి శునకాల సంరక్షణ కోసం ఆసుపత్రులను కూడా నిర్మించారు. అంతేకాదు.. వీలునామాలోని ఈ పెంపుడు జంతువులను మర్చిపోలేదు. వాటి సంరక్షణ కోసం 12 లక్షల ఫండ్‌ను పక్కనబెట్టారు. ప్రతి త్రైమాసికానికి రూ.30వేల చొప్పున వాటికి ఖర్చే చేసేలా ఈ నిధులను ఇచ్చారు.

యువ మిత్రుడికి గిఫ్ట్..

ఇక, రతన్ టాటా జీవిత చరమాంకంలో ఆయనతో అత్యంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తి శంతను నాయుడు (%హ్టాఖ్భుఅబ చీఖఅఎబ%). చివరి దశలో టాటాకు కేర్‌టేకర్‌గా, జనరల్ మేనేజర్‌గా వ్యవహరించారు. అందుకే, ఆ యువమిత్రుడికి ప్రేమతో తనవంతు సాయం చేశారు. గతంలో శంతనుకు ఇచ్చిన విద్యార్థి రుణాన్ని మాఫీ చేశారు. తన పొరుగింట్లో ఉండే జేక్ మాలిటే అనే వ్యక్తికి రూ.23లక్షలు అప్పుగా ఇవ్వగా.. దాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు వీలునామాలో పేర్కొన్నారు.

వీలునామా ప్రకారం.. రతన్ టాటాకు విదేశాల్లో రూ.40 కోట్ల విలువైన ఆస్తులున్నాయి. సీషెల్స్‌లో భూములు, మోర్గాన్ స్టాన్లీ, వెల్స్ ఫార్గో వంటి ఆర్థిక సంస్థల్లో బ్యాంకు ఖాతాలు, అల్కోవా కార్పొరేషన్, హౌమెట్ ఏరోస్పేస్ వంటి కంపెనీల్లో షేర్లు ఉన్నాయి. ఆయన వద్ద ప్రముఖ బ్రాండ్లకు చెందిన 65 ఖరీదైన చేతిగడియారాలు ఉన్నాయి.

ఈ వీలునామాను 2022 ఫిబ్రవరి 23న రాసినట్లు సదరు కథనం వెల్లడించింది. దీన్ని పరిశీలించి ఆస్తుల కేటాయింపులు చేయాలని ఇప్పటికే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ ప్రక్రియంతా పూర్తయ్యే సరికి మరో ఆరు నెలలు పడుతుందని ఆ కథనం పేర్కొంది.

# టారిఫ్ భయాలు..

## సెన్సెక్స్ 1400 పాయింట్లు పతనం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా ప్రతీకార సుంకాల భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా కుదేలయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా. నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పరిమితమైంది.




సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,414.92) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.12 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3160 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

మార్కెట్ల పతనానికి కారణాలు ఇవే..

ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చన అంచనాలతో ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి.

వొడాఫోన్ ఐడియా షేర్లు 20 శాతం జంప్

వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6% వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు ఎన్‌ఎస్‌ఈలో రూ.1.37 శాతం లాభంతో 8.17 వద్ద (20.15 శాతం) ముగిశాయి.

# యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ ప్రియం.. పెరిగిన 900 ఔషధ ధరలు

దేశీయంగా 900 రకాలకు పైగా ఔషధాల ధరలు ( (ఏప్రిల్ 1) నేటి నుంచి పెరిగాయి. ఈ విషయాన్ని నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ పకటించింది. పెరిగిన వాటి జాబితాలో యాంటీ బయాటిక్స్, పెయిన్ కిల్లర్స్, గుండె జబ్బులు, మధుమేహానికి సంబంధించిన మందులు ఉన్నాయి. టోకు ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా తయారీదారులు ఔషధాల ధరలను సవరించొచ్చు. 2023తో పోలిస్తే 2024 క్యాలెండర్ సంవత్సరంలో నమోదైన టోకు ద్రవ్యోల్బణం ఆధారంగా.. ఔషధ ధరలను గరిష్ఠంగా 1.74 శాతం వరకు ధరలు పెరిగినట్లు ఎన్‌పీపీఏ పేర్కొంది.



సవరించిన ధరల ప్రకారం.. యాంటీబయాటిక్ అజిత్రోమైసిన్ 250%వీస్త్ర% ఒక్కో టాబ్లెట్ ధర రూ.11.87, 500%వీస్త్ర% ధర రూ.23.97కు పెరిగింది. అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన యాంటీబయాటిక్ డ్రై సిరప్ ధర ఒక్కో ఎంఎల్ గరిష్ఠ ధరను రూ.2.09గా నిర్ణయించారు. డైక్లోఫెనాక్ (పెయిన్ కిల్లర్) టాబ్లెట్ గరిష్ఠ ధర రూ.2.09, ఇబ్రూఫెన్ 200%వీస్త్ర% ఒక టాబ్లెట్ ధర రూ.0.72, 400%వీస్త్ర% టాబ్లెట్ ధర రూ.1.22గా పేర్కొన్నారు. దీంతో పాటు డయాబెటిస్, గుండె జబ్బులకు సంబంధించిన ధరలను స్వల్పంగా పెంచి వాటి గరిష్ఠ పరిమితులను ఎన్‌పీపీఏ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.




# అదానీ, ఆదిత్య బిర్లా పోటాపోటీ

దిల్లీ: సిమెంట్ వ్యాపారం తర్వాత వైర్లు, కేబుళ్ల తయారీలోనూ గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్, కుమార మంగళం బిర్లాకు చెందిన ఆదిత్య బిర్లా గ్రూప్ పోటీ పడబోతున్నాయి. ఈ రెండు గ్రూప్‌లు వైర్ల తయారీలోకి ప్రవేశించడమే ఇందుకు కారణం. సిమెంటు రంగంలో ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ అల్ట్రాటెక్ అగ్రస్థానంలో ఉండగా.. రెండో స్థానంలో ఉన్న అదానీ గ్రూప్ అంబుజా-ఏసీసీ సిమెంట్ కంపెనీల కొనుగోలుతో ఈ రంగంలో ఒక్కసారిగా ముందుకొచ్చింది. తదుపరి ఇరు గ్రూప్‌లు పలు చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తున్నాయి. ఇదే తరహా పరిస్థితి వైర్లు, కేబుళ్ల తయారీలోనూ ఏర్పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ రంగంలోని పలు కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడింది కూడా.

రూ.80,000 కోట్ల స్థాయిలో

అంతర్జాతీయ బ్రోకరేజీ జెఫ్రీస్ ప్రకారం.. భారత్‌లో వైర్లు, కేబుళ్ల పరిశ్రమ రూ.80,000 కోట్ల స్థాయిలో ఉంది. ఇందులో రూ.56,000 కోట్లు కేబుళ్ల వ్యాపారం కాగా, రూ.24,000 కోట్ల వ్యాపారం వైర్లది. 30% పరిశ్రమ ఇంకా వ్యవస్థీకృతం కాలేదని తెలిపింది. పరిశ్రమ రెండంకెల వృద్ధిని సాధిస్తున్న నేపథ్యంలో.. వైర్లు, కేబుళ్ల తయారీకి ఆకర్షణీయ అవకాశాలున్నాయని, ఈ రంగంలో ఎదగడానికి కొత్త సంస్థలకు అవకాశాలున్నాయని పేర్కొంది. 2019-20 నుంచి 2023-24 మధ్య వైర్లు, కేబుళ్ల పరిశ్రమ 13% వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్)ను సాధించింది. నాణ్యమైన ఉత్పత్తులపై ప్రజల్లో అవగాహన పెరగడంతో, ఇప్పుడు వ్యవస్థీకృత బ్రాండెడ్ విపణిగా వైర్లు, కేబుళ్ల రంగం రూపాంతరం చెందుతోంది. ఈ నేపథ్యంలో, పెద్ద సంస్థల ప్రవేశంతో, వైర్లు, కేబుళ్ల తయారీలో నిమగ్నమైన చిన్న కంపెనీలు డీలా పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఇప్పటికే ప్రభావం

ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రధాన సంస్థ అల్ట్రాటెక్ సిమెంట్, ఫిబ్రవరి 25న వైర్లు, కేబుళ్ల పరిశ్రమలోకి అడుగుపెట్టబోతున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో రూ.1,800 కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్లు తెలిపింది. ఈ ప్రకటన వచ్చిన నెల రోజుల్లోపే అదానీ ఎంటర్‌ప్రైజెస్ తన అనుబంధ సంస్థ కచ్ కాపర్ లిమిటెడ్ (కేసీఎల్), ప్రణీత ఎకోకేబుల్స్‌తో సంయుక్త సంస్థను నెలకొల్పి, లోహ ఉత్పత్తులు, కేబుళ్లు, వైర్ల ఉత్పత్తి చేయబోతున్నట్లు ప్రకటించింది. వీటి రాకతో ఈ రంగంలోని మిగతా కంపెనీల షేర్ల ధరలు తగ్గుముఖం పట్టాయి. అధికారికంగా వైర్లు, కేబుళ్ల విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్చి 19న ఎక్స్ఛేంజీలకు సమాచారం అందించాక, ఈ రంగంలోని కంపెనీల షేర్లు డీలా పడ్డాయి.

వైర్లు, కేబుళ్ల రంగంలో దిగ్గజంగా ఉన్న పాలీక్యాబ్ ఇండియాతో పాటు కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు మార్చి 20న 52 వారాల కనిష్ఠ స్థాయిని నమోదు చేశాయి. హావెల్స్ 5%, ఫినోలెక్స్ కేబుల్స్ 4% చొప్పున తగ్గాయి.

వైర్లు, కేబుళ్ల పరిశ్రమలో సుమారు 400 కంపెనీలు ఉన్నాయి. ఇందులో చిన్న, మధ్య స్థాయి సంస్థలు (ఎస్‌ఎంఈలు), పెద్ద కంపెనీలున్నాయి. వీటి వార్షికాదాయం రూ.50-400 కోట్ల స్థాయిలో ఉంది.

నాణ్యతకు భరోసా


పెద్ద కంపెనీలను దీటుగా ఎదుర్కోవాలంటే, చిన్న-మధ్యస్థాయి కంపెనీలకు ఉన్న ఏకైక మార్గం ఉత్పత్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం. ఆధునిక నివాసాలు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణంతో పాటు స్మార్ట్ ఆవాసాల సంఖ్యా పెరగనున్నందున.. నాణ్యమైన విద్యుత్తు వైర్లు, కేబుళ్ల అవసరాలు తప్పనిసరి.

# జీబ్లీ క్రేజ్ మామూలుగా లేదు..

## చాట్‌జీపీటీకి గంటలో 10 లక్షల యూజర్లు

ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్.. ఇప్పుడు ఏ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్ ఓపెన్ చేసినా ఫీడ్ మొత్తం జీబ్లీ ఫొటోలతో నిండిపోతోంది. ఓపెన్ ఏఐ సంస్థ ఇటీవల చాట్‌జీపీటీలో ఈ జీబ్లీ ( స్టూడియోను ప్రవేశపెట్టినప్పటి నుంచి ఈ సదుపాయాన్ని నెటిజన్లు తెగ వినియోగిస్తున్నారు. ఈ క్రమంలోనే చాట్‌జీపీటీకి యూజర్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోతోంది. కేవలం ఒక గంటలో తమ మాధ్యమానికి మిలియన్ యూజర్లు యాడ్ అయ్యారని ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ వెల్లడించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు.

26 నెలల క్రితం తాను చాట్‌జీపీటి ప్రారంభించినప్పుడు అద్భుతమైన స్పందన వచ్చిందని ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఐదు రోజుల్లోనే ఒక మిలియన్ మంది యూజర్లు చేరినట్లు గుర్తు చేశారు. అయితే, తాజాగా జీబ్లీ ఫిల్టర్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కేవలం ఒక గంట వ్యవధిలోనే 10 లక్షల మంది కొత్త యూజర్లు చాట్‌జీపీటీకి యాడ్ అయినట్లు ఆయన వెల్లడించారు. ఇక, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీకి చెందిన పలు చిత్రాలను సైతం జీబ్లీ ఫీచర్‌తో క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై ఆల్టమన్ రియాక్టయ్యారు. %వీఎ+శీజ×అఎఖు% ఖాతాలో షేర్ చేసిన ఫొటోలను ఆయన రిపోస్ట్ చేసి.. దానికి 'భారత జెండా' ఎమోజీని జత చేశారు. ఈ జీబ్లీ ఇమేజ్ జనరేటర్‌కు యూజర్ల నుంచి వస్తున్న విశేష స్పందనపై ఇటీవల ఆల్టమాన్ స్పందించిన సంగతి తెలిసిందే. 'జీబ్లీ వినియోగం విషయంలో యూజర్లు కాస్త కూల్‌గా ఉంటే బాగుటుంది. ఇది మా సిబ్బందికి నిద్ర లేకుండా చేస్తోంది'



అని ఆయన చమత్కరించారు. అంతేకాదు, ఈ ఫీచర్‌ను అత్యధికంగా వినియోగించడం వల్ల తమ జీపీయూ (%ఖ్రాఖ%) వ్యవస్థపై అధిక భారం పడుతోందని, అందుకే దీనికి లిమిట్ పెడుతున్నామని ఆల్ట్‌మన్ ఇటీవల పేర్కొన్నారు. ఇప్పటికే ఉచిత యూజర్లు రోజుకు మూడు మాత్రమే జీబ్లీ ఫొటోలు జనరేట్ చేసుకునేలా పరిమితి విధించారు.

# ‘అప్పుడు రూ.30 అడిగేవాడు... ఇప్పుడు రూ.30లక్షలు దక్కించుకున్నాడు’



ముంబయి ఇండియన్స్ తరఫున మరో పేస్ సంచలనం క్రికెట్ ప్రపంచానికి పరిచయమయ్యాడు. మొహాలికి చెందిన అశ్వనికుమార్ ఐపీఎల్‌లో అదిరిపోయే అరంగేట్రం చేశాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన తన తొలి మ్యాచ్‌లోనే 3 ఓవర్లు బౌలింగ్ వేసి.. 24 పరుగులు ఇచ్చి, 4 వికెట్లు కూల్చి రికార్డు సృష్టించాడు. కోల్‌కతా నడ్డి విరిచి 116 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఆడిన తొలి మ్యాచ్‌తోనే అదరగొట్టిన అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ యాజమాన్యం ఇటీవలే ఐపీఎల్ వేలంలో రూ.30 లక్షలకు దక్కించుకుంది.

ఈ సందర్భంగా అశ్వని కుమార్ నాన్న హర్కేశ్ కుమార్ మీడియాతో మాట్లాడాడు. ‘నా కుమారుడికి క్రికెటంటే ప్రాణం. ఎప్పటికప్పుడు తన నైపుణ్యం పెంచుకునేందుకు పరితపించేవాడు. ఎండనక, వాననక శ్రమించేవాడు. శిక్షణకు అస్సలు డుమ్మా కొట్టేవాడు కాదు. ట్రైనింగ్ ముగించుకుని ఎప్పుడో రాత్రి పదిగంటలకు ఇంటికి వచ్చి, తిరిగి ఉదయాన్నే అయిదుగంటలకు క్రికెట్ అకాడమీలో ఉండేవాడు. కొన్నిసార్లు సైకిల్ మీద కూడా అంతదూరం వెళ్లేవాడు. మరి కొన్ని సందర్భాల్లో షేర్‌ఆటోలో వెళ్లేందుకు రూ.30 నన్ను అడిగేవాడు. అలాంటి అశ్వని కుమార్‌ను ముంబయి ఇండియన్స్ రూ.30 లక్షలకు వేలంలో దక్కించుకుంది. తాను తీసుకున్న ప్రతిపైసాకూ అతడు న్యాయం చేశాడు. మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి వికెట్లు పడగొట్టి, ముంబయి విజయానికి కృషి చేశాడు’ అని హర్కేశ్ కుమార్ ఆనందం వ్యక్తం చేశాడు.

‘అశ్వని కుమార్‌కు క్రికెట్లో జస్ప్రీత్ బుమ్రా మిచెల్‌స్టార్క్ ఆదర్శం. వాళ్లలాగే బౌలింగ్‌లో రాణించాలని కలలు కనేవాడు. ఐపీఎల్‌లోకి రాక ముందు స్నేహితులు అతడికి బాల్స్ కొనిచ్చి సాయం చేశారు. ఎప్పుడైతే ఐపీఎల్ మెగా వేలంలో రూ.30 లక్షలు దక్కించుకున్నాడో అప్పుడు వెంటనే మాకు చుట్టుపక్కల ఉండే అకాడమీలకు క్రికెట్ కిట్లు, బంతులను విరాళంగా ఇచ్చాడు. తన పేరున్న జెర్సీ వేసుకునేందుకు అశ్వని కలలు కనేవాడు. ఇప్పుడు అతని పేరున్న జెర్సీ వేసుకునేందుకు పిల్లలంతా తప్పకుండా ఆసక్తి చూపుతారు’ అని అశ్వని కుమార్ సోదరుడు శివ్‌రానా అన్నాడు.



# విరాట్, రోహిత్ A+లోనే కొనసాగే అవకాశం

టీమ్‌ఇండియా దిగ్గజాలైన విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టీ20 వరల్డ్‌కప్ 2024 విజయం తర్వాత పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరలో ప్రకటించనున్న బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో వారు నుంచి గ్రేడ్‌కు వస్తారని క్రీడా వర్గాలు ఊహిస్తున్నాయి. టెస్టు, వన్డే, టీ20 ఈ మూడు ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తూ రాణిస్తున్న వారికే బీసీసీఐ నుంచి కాంట్రాక్టు దక్కే అవకాశముంది. కానీ మేటి క్రికెటర్లైన రోహిత్, కోహ్లికి అదే గ్రేడ్ కొనసాగించి బీసీసీఐ గౌరవించనున్నట్లు తెలుస్తోంది!

గతంలో దేశవాళీ క్రికెట్‌లో ఆడని కారణంగా శ్రేయస్ అయ్యర్( బీసీసీఐ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో సెంట్రల్ కాంట్రాక్టు జాబితా నుంచి తన స్థానం కోల్పోయాడు. ఈ సీజన్‌లో ముంబై తరఫున రంజీల్లో శ్రేయస్ సత్తా చాటాడు. అయిదు మ్యాచుల్లో 68.57 యావరేజ్, 90.22 స్ట్రైక్ రేట్‌తో 480 పరుగులు చేశాడు. అలాగే సయ్యద్‌ముస్తాక్ అలీ ట్రోఫీలో తొమ్మిది మ్యాచుల్లో 345 పరుగులు రాబట్టాడు. విజయ్‌హజారే ట్రోఫీలో అయిదు మ్యాచుల్లో 325 రన్స్ చేసి రాణించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ 243 పరుగులతో భారత జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. టీమ్‌ఇండియా టోర్నీ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ నేపథ్యంలో అతడికి కూడా జాబితాలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.

‘రోహిత్, విరాట్ కోహ్లి గ్రేడ్‌లోనే కొనసాగుతారు. వారు 7 ఏడుకోట్ల రూపాయల వార్షిక ప్యాకేజీని పొందుతారు. వారు టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయినా సరే వారి గ్రేడ్ తగ్గదు. వారు టీమ్‌ఇండియా కోసం ఎంతో కృషి చేశారు. ఎన్నో విజయాలందించారు. కాంట్రాక్టులో అదే గ్రేడ్ కొనసాగించి క్రికెట్ బోర్డు వారిని గౌరవించాలనుకుంటోంది. శ్రేయస్ అయ్యర్ కూడా తిరిగి సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రానున్నాడు’ అని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.



# ‘300’ పక్కన పెడితేనే.. సన్‘రైజింగ్’..

వచ్చామా.. కొట్టామా.. వెళ్లామా.. ఇదీ సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహం. అదే గతేడాది ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చింది. ‘300’ మార్క్‌ను తాకే తొలి జట్టుగా ఆవిర్భవించడం ఖాయమనే వ్యాఖ్యలు వినిపించాయి. కానీ, ఈ సీజన్‌లో పరిస్థితి తారుమారైంది. తొలి మ్యాచ్‌లో మినహా మిగతా రెండింట్లో కనీసం ‘200’ కొట్టలేదంటే ఎస్‌ఆర్‌హెచ్ పరిస్థితి ఏంటో అర్థమవుతోంది. అత్యుత్తమం నుంచి అథఃపాతాళానికి పడిపోతోంది. ఇందుకు కారణాలు అనేకం. అందులో కీలకమైనవేంటో చూద్దాం..!

‘ఎలాంటి పరిస్థితుల్లోనైనా దూకుడుగా ఆడటమే మా లక్ష్యం. ప్రత్యర్థిపై ఒత్తిడి తెస్తాం’ అని ప్రతి మ్యాచ్‌కు ముందు ప్యాట్ కమిన్స్ చెబుతుంటాడు. అవును ఇలాంటి ఆటతీరు అంతా బాగున్నప్పుడు ఫర్వాలేదు. కానీ, కష్టాల్లో పడిన సమయంలోనూ మేం మారం అంటే ఫలితం ఎలా ఉంటుందో సన్‌రైజర్స్‌కు ఇప్పటికే అర్థమై ఉంటుంది. జట్టులోని లోటుపాట్లపై దృష్టిపెట్టాల్సిన సమయమిదే. ఇప్పుడు కేవలం మూడు మ్యాచులు మాత్రమే ముగిశాయి. కంగారు పడాల్సిన అవసరం లేదు. అలాగని సమస్యలను వదిలిపెట్టకూడదు. బ్యాటింగ్‌లో కేవలం ఒకరిద్దరిపైనే ఆధారపడటం.. బౌలింగ్‌లో ‘స్టార్లు’ ఇబ్బంది పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. ఇక ఫీల్డింగ్‌లోనూ మెరుపులు తగ్గాయనేది క్రికెట్ విశ్లేషకుల మాట.

గత సీజన్‌తోపాటు ఈసారి ఐపీఎల్ మొదటి మ్యాచ్‌లో ఓపెనర్ల దూకుడు తెలిసిందే. రికార్డుల మీద రికార్డులు కొల్లగొట్టారు. తొలి మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసిందంటే దానికి కారణం అభిషేక్ శర్మ – ట్రావిస్ హెడ్ పార్టనర్‌షిప్. అయితే, గత రెండు మ్యాచుల్లో వీరిద్దరిలో ఒకరు త్వరగా పెవిలియన్‌కు చేరడంతో ఎస్‌ఆర్‌హెచ్‌కు పెద్ద దెబ్బ. పక్కాగా ప్లాన్ చేసి మరీ వీరిని కట్టడి చేసేందుకు ప్రత్యర్థి బౌలర్లు ప్రయత్నించి సఫలమయ్యారు. రాజస్థాన్‌పై సెంచరీతో ఫామ్ అందుకొన్న ఇషాన్ కిషన్ ఆ తర్వాత తేలిపోయాడు. ఇక సెకండ్ డౌన్‌లో వస్తోన్న తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఆటతీరు ఈసారి నిరాశాజనకమే అని చెప్పొచ్చు. తన స్థాయికి తగ్గ ఆటను ఆడటంలేదు. అనికేత్ సత్తా చాటుతున్నా.. అభినవ్ మనోహర్ మాత్రం జట్టు నుంచి తప్పించాల్సిన పరిస్థితిని తెచ్చుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ మిడిలార్డర్‌లో పోరాటం సరిపోవడంలేదు. త్వరగా వికెట్లు పడటంతోపాటు రన్‌రేట్ కొనసాగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. పాట్ కమిన్స్ ఆల్‌రౌండ్ షో ఇంకా బయటకు రాలేదు.

సీనియార్టీ ఏమైంది?

గత సీజన్ వరకు సన్‌రైజర్స్ బౌలింగ్ అంటే ప్రత్యర్థులకు హడల్. ఎంత స్వల్ప లక్ష్యమైనా సరే కాపాడుకొని విజయం సాధించడం ఈ జట్టు ప్రత్యేకత. దానికి కారణం తొలి స్పెల్‌లోనే భువనేశ్వర్ కుమార్ వికెట్లు తీసి బ్రేక్ ఇచ్చేవాడు. ఆ తర్వాత కమిన్స్‌తోపాటు స్పిన్నర్లు ప్రత్యర్థి భరతం పట్టేవారు. కానీ, ఈసారి భారీ స్కోరు చేసినా గెలుస్తామనే నమ్మకం లేదు. భువీని వదిలేసిన ఎస్‌ఆర్‌హెచ్ షమీని తీసుకుంది. కేవలం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే హైదరాబాద్ పిచ్‌పై బౌలర్లను బాధ్యులను చేయడమూ తగదనే పలువురి వాదన. అయితే, బౌలింగ్‌కు అనుకూలంగా ఉండే మైదానాల్లోనూ షమీ, కమిన్స్ ఆరంభంలో ధారాళంగా పరుగులు ఇవ్వడం అభిమానులను ఆందోళకు గురి చేసే అంశం. హర్షల్ పటేల్ పాత బంతితో అడ్డుకట్ట వేస్తున్నాడు. కొత్త బౌలర్ జీషన్ అన్సారి తన తొలి మ్యాచ్‌లోనే 3 వికెట్లు తీసినా పరుగులు ఎక్కువగానే ఇచ్చాడు. అభిషేక్ శర్మ వంటి పార్ట్‌టైమ్ స్పిన్నర్‌తోనే పవర్ ప్లేలో ఓవర్లు వేయిస్తున్నారంటేనే ఎన్‌ఆర్‌హెచ్ బౌలింగ్ యూనిట్ బలహీనతను బయటపెట్టుకున్నట్లైంది.

అదొక్కటే లక్ష్యం కాకూడదు..

సన్‌రైజర్స్‌కు బ్యాటింగ్ ఇవ్వాలంటే.. ప్రత్యర్థులు హడలెత్తే పరిస్థితి నుంచి ఏం ఫర్వాలేదులే అనేదాకా వచ్చింది. కేవలం 300 పరుగులను కొట్టడవే లక్ష్యం కాకుండా.. పిచ్‌ను బట్టి ప్రత్యర్థికి ఎంత టార్గెట్‌ను ఇవ్వాలనేది ఆలోచించాలి. గత రెండు మ్యాచుల్లో 220 పరుగులు చేసి ఉంటే కచ్చితంగా ఎస్‌ఆర్‌హెచ్ గెలిచి ఉండేది. పవర్‌ప్లేలో వికెట్లు పడిన తర్వాత.. ఆచితూచి ఆడి పరిస్థితిని మెరుగుపర్చాల్సిన బ్యాటర్లే అనవసరమైన షాట్లకు పోయి జట్టును మరింత కష్టాల్లో పడేస్తున్నారు. ప్రతిసారీ దూకుడు పనికిరాదని ఇప్పటికే అర్థమై ఉండాలి. మంచి టార్గెట్‌ను ఉంచితే.. బౌలర్లూ స్వేచ్ఛగా బంతులేసి కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తారు. అలాంటి వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌తోపాటు కెప్టెన్‌పైనే ఉంది

# మోకాలి సమస్య వల్లే ధోని అలా



గువాహటి: ధోని బ్యాటింగ్ ఆర్డర్‌లో మరీ దిగువన వస్తుండడంపై విమర్శలు చెలరేగుతున్న నేపథ్యంలో చెన్నై సూపర్‌కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. మోకాలి సమస్య కారణంగా ధోని పూర్తిగా స్థాయిలో పరుగెత్తుతూ పది ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయలేడని చెప్పాడు. మ్యాచ్ పరిస్థితి ఆధారంగా అతడు తన బ్యాటింగ్ స్థానాన్ని నిర్ణయించుకుంటాడని ఫ్లెమింగ్ తెలిపాడు. గత వారం బెంగళూరుతో మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో పోరులో సీఎస్కేకు 25 బంతుల్లో 54 పరుగులు అవసరమైన స్థితిలో అతడు ఏడో స్థానంలో దిగాడు. కానీ 11 బంతుల్లో 16 పరుగులు మాత్రమే చేయగలిగాడు. చెన్నై ఆరు పరుగుల తేడాతో ఓడిపోయింది. “అతడి శరీరం, అతడి మోకాళ్లు ఒకప్పటిలా లేవు. బాగానే కదులుతున్నాడు కానీ.. పది ఓవర్ల పాటు పూర్తి స్థాయిలో పరుగెడుతూ బ్యాటింగ్ చేయలేడు. కాబట్టి తానేం ఇవ్వగలడో అతడే అంచనా వేసుకుంటాడు. ఈ రోజులా మ్యాచ్ సమతూకంలో ఉంటే కాస్త ముందు బ్యాటింగ్‌కు దిగుతాడు. ఇతర సమయాల్లో వేరే ఆటగాళ్లకు అవకాశమిస్తాడు. నేను నిరుడే చెప్పినట్లు.. అతడు మాకు చాలా విలువైన ఆటగాడు. అతడి వికెట్ కీపింగ్, నాయకత్వం మాకు అవసరం” అని ఆదివారం రాజస్థాన్‌తో మ్యాచ్ అనంతరం ఫ్లెమింగ్ అన్నాడు.

# పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్

లండన్: పటౌడీ ట్రోఫీకి రిటైర్మెంట్ ఇవ్వాలని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు యోచిస్తోంది. ఇంగ్లాండ్, భారత్ మధ్య ఇంగ్లాండ్‌లో జరిగే టెస్టు సిరీస్ విజేతకు ఈ ట్రోఫీని ఇస్తుంటారు. జూన్–జులైలో జరిగే సిరీస్ నుంచే ఈసీబీ తన నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ట్రోఫీని రిటైర్ చేయడానికి కచ్చితమైన కారణం తెలియదు. అయితే ఇకపై రెండు దేశాలకు చెందిన వేరే దిగ్గజాల పేరుతో ట్రోఫీ ఇచ్చే అవకాశముంది. ట్రోఫీ రిటైర్మెంట్‌కు సంబంధించిన పటౌడీ కుటుంబానికి సమాచారం అందినట్లు తెలుస్తోంది. భారత మాజీ కెప్టెన్ మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 1961 నుంచి 1975 వరకు 46 టెస్టులు ఆడారు. 2011లో కన్నుమ



# జకోవిచ్‌కు షాక్



%మియామి: అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు జకోవిచ్‌కు షాక్. మియామి ఓపెన్ ఫైనల్లో 19 ఏళ్ల జాకుబ్ మెన్సిక్ 7–6 (4), 7–6 (4)తో అతడిపై సంచలన విజయం సాధించాడు. 6 అడుగుల 4 అంగుళాల మెన్సిక్.. హోరాహోరీ పోరులో రెండు సెట్లనూ టైబ్రేక్‌లో గెలుచుకున్నాడు. అతడు పదునైన సర్వీసులతో అదరగొట్టాడు. 14 ఏస్‌లు కొట్టాడు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన మెన్సిక్.. ప్రపంచ 54వ ర్యాంకు ఆటగాడిగా టోర్నమెంట్లో అడుగుపెట్టాడు. “చిన్నప్పటి నుంచి నువ్వంటే నాకు అభిమానం. నిన్ను (జకోవిచ్) చూసే టెన్నిస్ ఆడడం మొదలుపెట్టా” అని మ్యాచ్ అనంతరం మెన్సిక్ వ్యాఖ్యానించాడు.

# ఆ సమయంలో మమ్ముట్టి మాత్రమే సపోర్ట్ చేశారు: పృథ్వీరాజ్ తల్లి



: మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన చిత్రం 'ఎల్2 : ఎంపురాన్' ( విడుదలైన నాటి నుంచి ఈ సినిమా వివాదాల్లో చిక్కుకోవడంపై పృథ్వీరాజ్ తల్లి మల్లిక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా విషయంలో తన కుమారుడిని బలిపశువును చేయాలని చూస్తున్నారని ఆరోపించిన ఆమె తాజాగా మరోసారి స్పందించారు. తన ఫేస్‌బుక్ పోస్ట్ చూసిన తర్వాత మమ్ముట్టి మాత్రమే తనకు మద్దతుగా నిలిచారని అన్నారు.

"రంజాన్ సందర్భంగా బిజీగా ఉన్నప్పటికీ మమ్ముట్టి నాకు మెసేజ్ చేశారు. బాధపడొద్దని చెప్పారు. ఈ సినిమా విషయంలో జరుగుతోన్న వివాదం నన్ను, నా కుటుంబాన్ని కలచివేస్తోందని ఆయన అర్థం చేసుకున్నారు. అందుకే నా పోస్ట్ చూడగానే ధైర్యం చెబుతూ సందేశం పంపారు. ఈ వివాదంపై ఇండస్ట్రీ నుంచి నాకు మద్దతు ఇచ్చిన ఏకైక వ్యక్తి మమ్ముట్టినే. ఆయన మనస్సాక్షి ఉన్న కళాకారుడు. ఆయన పంపిన మెసేజ్ ఎప్పటికీ మర్చిపోలేను. పృథ్వీరాజ్‌కు కూడా దాన్ని చూపించి ధైర్యం చెప్పాను. ఆ మెసేజ్ చూసి నేను భావోద్వేగానికి గురయ్యా. ఆయన నాకెంతో ఓదార్పునిచ్చారు'' అని ఓ మలయాళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మల్లిక తెలిపారు.

'ఎల్2 : ఎంపురాన్' వివాదంలో తన కుమారుడిని మాత్రమే నిందిస్తున్నారని ఆమె ఇటీవల ఆవేదన వ్యక్తం చేస్తూ ఫేస్‌బుక్‌లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. తన కుమారుడిపై తప్పుడు కథనాలు రాస్తున్నారని అన్నారు. మోహన్‌లాల్‌కు తెలియకుండా ఇందులో కొన్ని సన్నివేశాలు జోడించారంటూ వస్తోన్న వార్తలను మల్లిక ఖండించారు. పృథ్వీరాజ్ ఎప్పుడూ ఎవరినీ మోసం చేయలేదని తెలిపారు. ఇక ఈ వివాదంపై మోహన్‌లాల్ కూడా క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే.

ఒకవైపు వివాదాలు.. మరోవైపు రికార్డులు..

ఒకవైపు వివాదాల్లో చిక్కుకున్నప్పటికీ 'ఎల్2 : ఎంపురాన్' రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ సమయంలో రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన తొలి మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇక, ఓవర్సీస్‌లోనూ కలెక్షన్లలో హవా చూపిస్తోంది. ఇప్పటి వరకు 12 మిలియన్ డాలర్లు వసూళ్లు చేసింది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ ఘనత సాధించిన సినిమాగా నిలిచింది. దీంతో 2025లో ఓవర్సీస్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాల జాబితాలో టాప్ వన్‌లో నిలిచింది.

# గంగూలీ బయోపిక్.. షూటింగ్ అప్‌డేట్ ఇదే



: ప్రముఖ క్రికెటర్, టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ( జీవితం త్వరలో వెండితెరపైకి రానున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరో రాజ్‌కుమార్ రావు ఇందులో గంగూలీగా కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో రానున్న ఈ సినిమాను లవ్ రంజన్ నిర్మించనున్నారు. ఈ బయోపిక్‌ను భిన్నంగా రూపొందించాలని దర్శకనిర్మాతలు భావిస్తున్నారట. ప్రస్తుతం దీని ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. తొలి షెడ్యూల్ రెండు నెలలు ఉంటుందని టాక్. ఇప్పటికే ఈ షెడ్యూల్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తయ్యాయని సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి . సాధారణంగా ఆటగాళ్ల బయోపిక్‌లపై వచ్చిన సినిమాల కంటే ఇది భిన్నంగా ఉండనుందని సమాచారం. ఈ సినిమా ఇతివృత్తం రాజ్‌కుమార్‌కు వివరించగా ఆయన కూడా ఆసక్తి చూపారని తెలుస్తోంది.

ఇందులో గంగూలీ జీవితంతో పాటు క్రికెట్ కెరీర్‌ను చూపించనున్నట్లు సమాచారం. క్రికెట్‌లో రెండు దశాబ్దాలపాటు ఓ వెలుగు వెలిగిన ఆయన.. 2008లో ఆటకు వీడ్కోలు పలికారు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆ తర్వాత మూడేళ్ల పాటు బీసీసీఐ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇక 2021 నుంచే ఈ బయోపిక్ పనులు మొదలయ్యాయి. ఈ క్రికెటర్ పాత్రలో రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి నటుల పేర్లు వినిపించాయి. చివరకు రాజ్‌కుమార్ రావ్‌ను ఖరారు చేశారు. ఇతర నటీనటులు, విడుదల తేదీ వంటి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. క్రికెటర్ల బయోపిక్‌లు వెండితెరకు కొత్తేం కాదు. ఇప్పటివరకు మాజీ కెప్టెన్లు మహేంద్రసింగ్ ధోని, మహ్మద్ అజహరుద్దీన్‌లపై బయోపిక్‌లు వచ్చి ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే.

# కత్తెర తీసుకుని ఆమె నేరుగా మా ఇంట్లోకి వచ్చేసింది: మలైకా అరోరా



తమకు ఇష్టమైన నటులను చూసేందుకు అభిమానులు ప్రదర్శించే అత్యుత్సాహం కొన్ని సార్లు ఆశ్చర్యానికి గురిచేస్తోంది. వారి ప్రవర్తనతో నటీనటులు కూడా ఇబ్బందులు పడుతుంటారు. తన జీవితంలోనూ ఓసారి ఇలాంటి అనుభవమే ఎదురైందని చెప్పారు నటి నటి మలైకా అరోరా ఓ అభిమాని చర్యతో తాను భయాందోళనకు గురయ్యానని పేర్కొన్నారు.

"నేను మేడపైన రెడీ అవుతున్న సమయంలో లివింగ్ రూమ్‌లో ఎవరో ఉన్నట్లు అనిపించింది. చూస్తే ఒక అభిమాని కూర్చొని ఉంది. ఆమె ఎవరో తెలియదు. అనుమతి లేకుండా ఇంట్లోకి ఎలా ప్రవేశించిందో తెలియదు. తన చేతిలో ఉన్న బ్యాగ్‌లో కత్తెర ఉంది. అది చూసి తొలుత భయపడ్డాను. ఆ తర్వాత కాస్త కుదురుకుని.. ప్రశాంతంగా ఆమెతో మాట్లాడాను. నేనంటే ఇష్టమని ఆమె చెప్పింది. ఇలాంటి ఫ్యాన్స్ కూడా ఉంటారా అని భయపడ్డాను" అని చెప్పారు.

రియాలిటీ షోలు స్క్రిప్ట్‌లు కాదు..

ఇక, ఇదే ఇంటర్వ్యూలో మలైకా అరోరా రియాలిటీ షోల గురించి మాట్లాడారు. ఆ కార్యక్రమాలు మొత్తం స్క్రిప్ట్ ప్రకారం జరుగుతాయంటూ వస్తోన్న వార్తలపై స్పందించారు. కంటెస్టెంట్‌లు ప్రదర్శించే డ్యాన్స్ ఆధారంగానే జడ్జిమెంట్ ఇస్తామని పేర్కొన్నారు. "బయట నుంచి చూసే వారికి ఆ కార్యక్రమం మొత్తం స్క్రిప్ట్‌లా అనిపించడంలో తప్పులేదు.. ఎందుకంటే కొన్నిసార్లు డ్రామా ఆ స్థాయిలోనే ఉంటుంది. అక్కడ జరిగేవి ఒక్కోసారి న్యాయనిర్ణేతలకు చికాకు తెప్పిస్తాయి కూడా..! కానీ, ఆ పోటీలన్నీ న్యాయంగానే జరుగుతాయి'' అని వెల్లడించారు.



# అల్లు అర్జున్ - త్రివిక్రమ్ మూవీ.. అధికారిక అప్‌డేట్..

'పుష్ప 2'లో తన మాస్ యాక్షన్‌తో మరోసారి ప్రేక్షకులను అలరించారు అల్లు అర్జున్ ( ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో తర్వాత చేయనున్న సినిమాపై ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌పై తాజాగా నిర్మాత నాగవంశీ ఓ అప్‌డేట్ పంచుకున్నారు.

త్రివిక్రమ్‌దర్శకత్వంలో బన్ని ఓ మూవీ చేయనున్న విషయం తెలిసిందే. ఇది పూర్తిగా మైథలాజికల్ జానర్ అని నాగవంశీ అన్నారు. సోషియో ఫాంటసీ చిత్రం కాదన్నారు. పురాణాల ఆధారంగానే అన్ని సన్నివేశాలు ఉంటాయన్నారు. అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని స్పష్టం చేశారు. ఇక ఈ సినిమాలో బన్ని.. కుమారస్వామిగా కనిపించనున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు నాగవంశీ కూడా మైథలాజికల్ జానర్ అని చెప్పడంతో బన్ని లుక్ ఎలా ఉంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఎక్స్‌లోనూ ఈ హీరో కుమారస్వామిగా ఉన్న జిబ్లీ ఇమేజ్‌లు ట్రెండ్ అవుతున్నాయి.

ఇదే ప్రెస్‌మీట్‌లో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' గురించి కూడా నాగవంశీ మాట్లాడారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రానున్న ఆ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు 'కేజీయఫ్' స్థాయిలో ఉంటాయన్నారు. వాటికే అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ సినిమాలో అన్ని లాజిక్‌లు ఉంటాయని.. సందేహాలన్నింటికీ గౌతమ్ తన వర్క్‌తో సమాధానమిస్తారని చెప్పారు. ఇది కచ్చితంగా హిట్ అవుతుందన్నారు. అలాగే రవితేజ హీరోగా తెరకెక్కుతున్న 'మాస్ జాతర' అనుకున్న సమయానికే రాకపోవచ్చని నాగవంశీ తెలిపారు. జులైలో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.

# అమ్మలకు అంకితమిస్తున్నా : కల్యాణ్‌రామ్

'అతనొక్కడే' సినిమాలా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' కూడా అందరికీ గుర్తుండిపోయే చిత్రమవుతుంది" అన్నారు నందమూరి కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. సయీ మంజ్రేకర్ కథానాయిక. విజయశాంతి, శ్రీకాంత్, సోహైల్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం నరసరావుపేటలో ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "చుక్కల చీర చుట్టేసి.. గజ్జల పట్టీలు కట్టేసి.. చెంగుమని నువ్వట్టా నడిచొస్తుంటే" అంటూ హుషారుగా సాగిన ఈ రొమాంటిక్ మాస్ పాటకు అజనీశ్ లోక్‌నాథ్ స్వరాలు సమకూర్చారు. రఘురామ్ సాహిత్యమందించారు. నకాశ్ అజీజ్, సోనీ సంయుక్తంగా ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు.

# నేను సినిమాలు తీస్తేనే మీ సైట్స్, ఛానళ్లు పనిచేస్తున్నాయి: నిర్మాత నాగవంశీ ఆగ్రహం

'మ్యాడ్ స్క్వేర్'లో కంటెంట్ ఉంది కాబట్టే, హిట్ అయిందని నిర్మాత నాగవంశీ అన్నారు. పెంచిన టికెట్ ధరలను మంగళవారం నుంచి సాధారణ స్థాయికి తీసుకువచ్చామని తెలుపుతూ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రివ్యూలు, వాటిపై అభిప్రాయం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా హిట్ టాక్ తెచ్చుకున్నప్పుడు దాన్ని ఎందుకు ప్రోత్సహించరని ప్రశ్నించారు.

"కంటెంట్ లేకపోయినా సీక్వెల్ కాబట్టి ఆడుతోంద'ని చాలా మంది సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. ఎలా ఉన్నా చూడటానికి 'బాహుబలి2', 'పుష్ప2', 'కేజీఎఫ్2' కాదు కదా! సినిమా ఆశించినంత లేకపోయినా చూడటానికి ఇందులో నటించిన వాళ్లేమీ పెద్ద హీరోలు కాదు. 'కోర్టు' బాగుంది కాబట్టి చూశారు. పక్క సినిమా బాగోలేక దాన్ని చూడలేదు. అలాగే 'మ్యాడ్ స్క్వేర్' బాగుంది కాబట్టి చూస్తున్నారు. వేరే మూవీలు బాగోలేవని దీన్ని చూడటం లేదు. ఇది అందరూ తెలుసుకోవాలి. 'స్వాతిరెడ్డి' పాటపైనా కామెంట్లు చేశారు. కంటెంట్ లేదు. సెకండాఫ్ పండలేదని అంటున్నారు. నేను థియేటర్‌లో చాలాసార్లు సినిమా చూశా. ప్రేక్షకుల నుంచి స్పందన బాగుంది. జనాలకు తెలిసినంత బాగా రివ్యూవర్‌లకు తెలియడం లేదా"



"సినిమా విడుదలై రివ్యూలు వచ్చిన తర్వాత కూడా ప్రెస్‌మీట్ పెట్టాను. అప్పుడు వాటిపై నేనేమీ మాట్లాడలేదు. వాళ్ల పని వాళ్లు చేశారు. కానీ, ఆ రివ్యూల మీద సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. మీరు (మీడియా) మేమూ కలిసి పనిచేయాలి. నేను సినిమాలు తీసి విడుదల చేస్తేనే మీ వెబ్‌సైట్స్ రన్ అవుతున్నాయి. నేను ఇంటర్వ్యూలు ఇస్తేనే మీ యూట్యూబ్ ఛానళ్లు పనిచేస్తున్నాయి. మేము ప్రకటనలు ఇస్తేనే మీ సైట్స్ పనిచేస్తాయి. సినిమాను చంపకండి. సినిమా ఆడుతున్నప్పుడు కూడా 'కంటెంట్ లేని మూవీ ఎందుకు ఆడుతుందో తెలియదు' అంటూ తీర్పులివ్వకండి. సినిమాలు ఆడితేనే మీరూ ఉంటారు. లేకపోతే ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. అది గుర్తుపెట్టుకుని ప్రవర్తించండి" అని నాగవంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01: నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ రేషన్ దుకాణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యం లో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు ఉంటాయని, వీటి ద్వారా రక్తహీనత, జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. రేషన్ బియ్యాన్ని ప్రజలు ఎవరు దళారులకు అమ్మవద్దని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్నబియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ



తహసిల్దార్ రాజు, పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీనీ ప్రారంభించిన కోమటిరెడ్డి, పురుమల్ల



కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాసులు ప్రారంబించారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ రేషన్ షాపులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని వారు విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్,ఆర్ఐ లు కనుకరాజ్,వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి,డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలి : బంజారా జేపసి తిరుపతి నాయక్

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి): కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సి యూ కి 2300 ఎకరాల భూమిని ఇస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ భూములను అమ్మడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.పాలన చేతకాక, పన్నులు రాబట్టక, భూములను అమ్మి జీతాలు ఇవ్వాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, ఇలాంటి చేతగాని ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి "ప్రభుత్వ భూమి ఒక గుంట కూడా అమ్మకుండా చూస్తాం" అని చెప్పి, నేడు యూనివర్సిటీ భూములు ఎలా అమ్ముతున్నాడు.ఉద్యోగాలు భర్తీ చేయడం, పథకాలు ప్రజలకు అందించడం చేతగాక, ఈరోజు భూములను కాపాడాలని నిరసన తెలియజేసిన విద్యార్థులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి రాష్ట్రంలో ఒక నిర్బంధకాండ కొనసాగిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.యూనివర్సిటీలో రోహిత్ వేముల చనిపోతే రెండుసార్లు వచ్చిన రాహుల్ గాంధీ, ఈ రోజు విద్యార్థులపై దాడి జరుగుతుంటే కనీసం స్పందించడం లేదు... ఎందుకో ప్రజాస్వామ్య వాదులారా, పర్యావరణ రక్షకులారా... ఈరోజు యూనివర్సిటీ భూములను కాపాడడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. భూముల వేలం ప్రక్రియను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి.విద్యార్థుల మీద పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.



# ఐక్యతగా సోదర భావంతో కలిసి ఉండాలి: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 01: నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజ కవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలో నియమంగా ఉండి, సోమవారం రంజాన్ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఖానాపూర్ పట్టణంలోని ఈద్గా వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేవెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ముస్లిం సోద రులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కుల మత ప్రాంత బేధాలు లేకుండా కలసి కట్టుగా అన్ని పండుగలను ప్రశాంత వాతావర ణంలోజరుపుకోవాలని, సోదర భావంతో మెలగాలని సూచించారు. మత సామర స్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్ మరియు ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తాం

## కరీంనగర్లో తాగునీటికి డోకా లేదు

## రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం





కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణానేనని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయకపోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.

కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేవు,గంగుల తప్పుదోవ పట్టించుడు మానుకో

## త్రాగునీటికి ధర్నాలు చేసినం... మీకు సోయి లేదు!

కరీంనగర్, ఏప్రిల్ 01(భారత శక్తి):మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్ కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా పట్టించుకోలేని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 తారీఖు వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు. మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్ కు తరలిస్తామని చెప్పారు. జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ ప్రజలకు త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతి



పక్షాలు తట్టుకోలేకపోతున్నాయని, గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జిడి రమేష్, దండి రవీందర్, కీర్తి కుమార్, ఆస్తాపురం రమేష్, జూపాక సుదర్శన్, ఉప్పరి అజయ్, సాయిరాం, మాసుం ఖాన్, బషీర్,ఇమామ్, ఆంజనేయులు,యనమల మంజుల,హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవి బాయి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రిక అవినాష్ కు రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ 2024-25 అవార్డు




భారత శక్తి ప్రతినిధి, నిర్మల్, ఏప్రిల్ 01:నిర్మల్ పట్టణానికి చెందిన దేవి బాయి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ చంద్రిక అవినాష్ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ 2024-25 సంవత్సరానికి గాను అవార్డును అందుకున్నారు. రాష్ట్రస్థాయి నిర్వహించిన అవార్డుల ప్రోత్సాహంలో నిర్మల్ పట్టణానికి చెందిన దేవి బాయి హాస్పిటల్ డాక్టర్ చంద్రిక అవినాష్ గైనకాలజీ మరియు ఇన్ఫర్టిలిటీ విభాగంలో గౌరవ ఎంపీ రఘునందన రావు మహిళా కమిషనర్ చైర్మన్ నీరల శారద చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్న శుభ సందర్భముగా పలువురు అభినందనలు తెలిపారు. గైనకాలజిస్ట్ సేవలందిస్తూ అవార్డును అందుకున్నా. శుభ సందర్భముగా పలువురు అభినందించారు. మరియు నిర్మల్ పట్టణంలోని దేవి బాయి హాస్పిటల్లో సన్మాన సభ నిర్వహించారు అందులో ఆసుపత్రికి సిబ్బందితోపాటు పలువురు వారికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 01:సంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాలలో చౌక ధరల దుకాణాల ద్వారా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలకు సన్నబియ్యం పౌరసరఫరాల శాఖ గోదాముల నుండి సరఫరా జరిగినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జిల్లాలో అన్ని మండలాలలో ఆయా మండలాల చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో 846 రేషన్ దుకాణాల ద్వారా 378728 రేషన్ కార్డులకు. 79987.81 క్వింటాల రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డులో పేర్లు నమోదు అయిన ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన సన్న బియ్యం ఈ పథకాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy